# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా


RNI-APTEL/2012/46499

GST No:-37ACDFM5465G1Z1





సంపుటి : 14 సంచిక : 343 తెలంగాణ ఆంధ్రప్రదేశ్ ఎడిటర్ : మహేష్ యాదవ్ 2-12-2025 పేజీలు : 12 వెల రూ.3/

## పార్లమెంటులో నాటకాలొద్దు

- డ్రామాలకు బయట చాలా అవకాశాలున్నాయ్
- వాటికి పార్లమెంటును వేదిక చేసుకోవద్దు
- అభివృద్ధికి సహకరించండి.. బాధ్యతగా వ్యవహరించండి
- నినాదాలపై కాదు.. విధానాలపై దృష్టి పెట్టండి
- ప్రతిపక్షాలకు ప్రధాని నరేంద్ర మోదీ సూచన
- ఎస్ఐఆర్‌పై రగిలిన పార్లమెంట్.. నేటికి వాయిదా
- ప్రజా సమస్యలను పట్టించుకోని ప్రధాని.. ఆయన ప్రసంగమే పెద్ద డ్రామా: కాంగ్రెస్

**న్యూఢిల్లీ, డిసెంబరు 1**

నాటకాలు వేయడానికి పార్లమెంటు వేదిక కాదని ప్రధాని మోదీ అన్నారు. పార్లమెంటు ఉన్నది ఫలవంతమైన చర్చలతో ప్రజలకు సేవలందించడానికని చెప్పారు. ప్రతిపక్షాలపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. విపక్షాలు చట్టసభలను ఎన్నికలకు సన్నద్ధమయ్యే వేదికగా మార్చుకుంటున్నాయని, ఓటముల తర్వాత ఎదురయ్యే అసహనాన్ని తగ్గించుకునే సాధనంగా వాడుకుంటున్నాయని విమర్శించారు. శీతాకాల సమావేశాల ప్రారంభం సందర్భంగా సోమవారం ఆయన పార్లమెంటు

మిగతా 2లో



## ప్రజా సంక్షేమంలో ఏపీనే నంబర్ వన్...

**అమరావతి**

ప్రజా సంక్షేమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశంలోనే ప్రథమ స్థానంలో ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. గత 18 నెలల్లో కేవలం సామాజిక భద్రతా పింఛన్ల కోసమే రూ.50,000 కోట్లకు పైగా ఖర్చు చేయడమే ఇందుకు నిదర్శనమని ఆయన స్పష్టం చేశారు. సోమవారం ఏలూరు జిల్లాలో నిర్వహించిన 'పేదల సేవ' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేసి, వారితో ముఖాముఖి మాట్లాడారు.కార్యక్రమంలో భాగంగా ఉంగుటూరులో కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న నాగలక్ష్మి అనే మహిళ ఇంటికి సీఎం స్వయంగా వెళ్లారు. ఆమెకు నెలవారీ పింఛన్‌ను అందజేసి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆమె పిల్లలతో

మిగతా 2లో

- మరెవరూ ఇంత ఖర్చు చేయడంలేదు: సీఎం చంద్రబాబు
- ఏలూరు జిల్లాలో 'పేదల సేవ' కార్యక్రమంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు
- ప్రజా సంక్షేమంలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే ప్రథమ స్థానంలో ఉందని వెల్లడి
- గత 18 నెలల్లో పింఛన్ల పంపిణీకే రూ.50,763 కోట్లు ఖర్చు
- కిడ్నీ వ్యాధిగ్రస్తురాలి ఇంటికి వెళ్లి పింఛన్ అందించిన ముఖ్యమంత్రి
- సూపర్ సిక్స్ హామీలను విజయవంతంగా అమలు చేస్తున్నామని స్పష్టీకరణ

## తిరుమల పరకామణి కేసు నేడు హైకోర్టుకు సిఐడి నివేదిక

వివరాలు 2 లో..



## పోర్టులపై జగన్ కీలక వ్యాఖ్యలు

తీరప్రాంతం కేవలం భౌగోళిక సరిహద్దు మాత్రమే కాదన్న జగన్ ఆర్థిక వృద్ధికి ఇంజిన్ లాంటిదని వ్యాఖ్య

సాక్షిలో వచ్చిన డాక్యుమెంటరీని షేర్ చేసిన జగన్

ఏపీలో పోర్టుల అభివృద్ధిపై వైసీపీ అధినేత జగన్ కీలక వ్యాఖ్యలు చేశారు. "మన రాష్ట్రానికి ఉన్న పొడవైన తీరప్రాంతం కేవలం భౌగోళిక సరిహద్దు మాత్రమే కాదు. పోర్టుల ద్వారా జరిగే అభివృద్ధి, దాని ద్వారా జరిగే ఆర్థిక వృద్ధికి ఇంజిన్ లాంటిది" అని ఆయన ట్వీట్ చేశారు. సాక్షి టీవీలో వచ్చిన "పోర్టులతో ఏపీ గతిని... స్థితిని మార్చిన జగనన్న" అనే డాక్యుమెంటరీని షేర్ చేశారు.

## దేవ్‌జీని కోర్టులో ప్రవేశపెట్టేలా చూడండి..



- పవన్ కల్యాణ్‌కు మావోయిస్టు నేత కుటుంబం విజ్ఞప్తి
- ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు ఎక్స్‌లో లేఖ రాసిన దేవ్‌జీ సోదరుడి కుమార్తె సుమ

2



## ఏపీ శాసనమండలిలో కీలక పరిణామం...

- రాజీనామా వెనక్కి తీసుకున్న డిప్యూటీ చైర్ పర్సన్ జకియా ఖానమ్
- మండలి డిప్యూటీ ఛైర్మన్ పదవికి ఇటీవల రాజీనామా చేసిన జకియా ఖానమ్

2

## తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు మోదీ, రాహుల్..

వివరాలు 2 లో..

- సీఎం రేవంత్ భారీ సన్నాహాలు!
- 8, 9 తేదీల్లో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్
- ప్రధాని మోదీ, రాహుల్ గాంధీ, ఖర్గేలకు ప్రభుత్వ ఆహ్వానం
- సదస్సులో 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణ
- క్యూర్, ప్యూర్ జోన్లతో రాష్ట్రాభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక
- జాతీయ నేతలను స్వయంగా కలిసి ఆహ్వానించనున్న రేవంత్ రెడ్డి





హైదరాబాద్ కేంద్రంగా ఆస్ట్రేలియన్లకు టోపీ..

## రూ.10 కోట్లు కొట్టేసిన కేటుగాళ్లు!

హైదరాబాద్ మాదాపూర్‌లో నకిలీ కాల్ సెంటర్ గుట్టురట్టు

2

# తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు మోదీ, రాహుల్..

**హైదరాబాద్**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించ తలపెట్టిన 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్'కు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేలను ఆహ్వానించాలని నిర్ణయించింది. డిసెంబర్ 8, 9 తేదీల్లో హైదరాబాద్‌లోని భారత్ ఫ్యూచర్ సిటీలో జరగనున్న ఈ సదస్సుకు వారిని ఆహ్వానించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా కలవనున్నారు.

ఈ అంతర్జాతీయ సదస్సును విజయవంతం చేసేందుకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రముఖులను ఆహ్వానిస్తున్నట్లు ముఖ్యమంత్రి కార్యాలయం వెల్లడించింది. కేంద్ర మంత్రులు, అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు, పారిశ్రామికవేత్తలు, ఆర్థిక నిపుణులు, క్రీడాకారులు, మీడియా ప్రముఖులు, దౌత్యవేత్తలను కూడా ఈ కార్యక్రమానికి ఆహ్వానించనున్నారు. ఇందుకోసం రాష్ట్ర మంత్రులు, ఉన్నతాధికారులతో ఒక ఆహ్వాన కమిటీని ఏర్పాటు చేశారు. ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్ ఈ కమిటీ కార్యకలాపాలను సమన్వయం చేస్తారు. ఇప్పటికే వివిధ రంగాలకు చెందిన 4,500 మందికి ఆహ్వానాలు పంపగా, 1,000 మంది తమ రాకను ధ్రువీకరించారని ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ తెలిపారు. ఈ సదస్సులో 'తెలంగాణ రైజింగ్ 2047' పేరుతో రూపొందించిన విజన్ డాక్యుమెంట్‌ను ప్రభుత్వం ఆవిష్కరించనుంది. గడిచిన అనుభవాలను పాఠాలుగా తీసుకుని, భవిష్యత్ తరాల కోసం ఈ దార్శనిక పత్రాన్ని సిద్ధం చేశామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. నీతి ఆయోగ్, ఐఎస్‌బీ వంటి సంస్థల సహకారంతో ఈ డాక్యుమెంట్‌ను రూపొందిస్తున్నారు. రాష్ట్రాన్ని మూడు భాగాలుగా విభజించి అభివృద్ధి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. హైదరాబాద్‌ను కాలుష్య రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు 'కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ' (%జఖ=జు%)ని ప్రోత్సహించనుంది. అలాగే, ఔటర్ రింగ్ రోడ్డు బయట ప్రతిపాదిత రీజినల్ రింగ్ రోడ్డు పరిధిని 'పెరి అర్బన్ రీజియన్ ఎకనామిక్' (%ూఖ=జు%) జోన్‌గా అభివృద్ధి చేయనున్నారు. ఈ ప్రణాళికలో భాగంగా మూసీ సుందరీకరణ, మెట్రో రైలు విస్తరణ, భారత్ ఫ్యూచర్ సిటీ, గ్రీన్‌ఫీల్డ్ హైవే, బుల్లెట్ రైలు వంటి ప్రాజెక్టులు ఉన్నాయి.

# తిరుమల పరకామణి కేసు

**తిరుపతి,డిసెంబర్1**

టీటీడీ పరకామణి కేసు విచారణ సోమవారంతో పూర్తి అయినట్టు సమాచారం.. ఈకేసుకు సంబంధించి డిసెంబర్ 2న నివేదికను సమర్పించాల్సిందిగా హైకోర్టు గడువు విధించిన విషయం తెలిసిందే. దీంతో సీఐడీ అధికారులు మంగళవారం హైకోర్టుకు నివేదికను సమర్పించే అవకాశం ఉంది. హైకోర్టు ఆదేశాల మేరకు పరకామణి కేసును అక్టోబర్ 27న సీఐడీ అడిషనల్ డీజీ రవిశంకర్ అయ్యనార్ నేతృత్వంలో సీఐడీ విచారణ చేపట్టింది. ఈ కేసులో వైసీపీ ప్రభుత్వ హయాంలో టీటీడీ చైర్మన్లుగా పని చేసిన వైవీ సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డి, అప్పటి ఈవో ధర్మారెడ్డితో పాటు పలువురిని సీఐడీ అధికారులు విచారించారు. మొత్తం 35 మందిని విచారించారు. అలాగే ఈ కేసులో ఫిర్యాదుదారుడు సీఐ సతీష్ కుమార్ విచారణకు వెళ్తూ హత్యకు గురవడం మరో సంచలనమనే చెప్పుకోవాలి. చెన్నై, బెంగుళూరు, విశాఖపట్నం, హైదరాబాద్, తిరుపతిల్లో నిందితుడు రవికుమార్, ఆయనకు సంబంధించిన వారి ఆస్తులను పరిశీలించి, వాటి డాక్యుమెంట్లను సీఐడీ సేకరించింది. గత ప్రభుత్వంలో లోక్ అదాలత్ రాజీ నేపథ్యంలో తిరుపతి రెండవ అదనపు కోర్టు సిబ్బందిని కూడా సీఐడీ అధికారులు ప్రశ్నించారు. నేటితో ఈ కేసు విచారణ పూర్తి కానుంది. దీంతో సుమారు 156 పేజీల నివేదికను రేపు హైకోర్టుకు సీఐడీ సమర్పించే అవకాశం ఉంది.

### హైదరాబాద్ కేంద్రంగా ఆస్ట్రేలియన్లకు టోపీ..

# రూ.10 కోట్లు కొట్టేసిన కేటుగాళ్లు!

**హైదరాబాద్ మాదాపూర్‌లో నకిలీ కాల్ సెంటర్ గుట్టురట్టు**

**ఆస్ట్రేలియన్ యాసలో మాట్లాడి విదేశీయులను మోసం చేస్తున్న ముఠా**

**గత రెండేళ్లలో దాదాపు రూ.10 కోట్లు కొల్లగొట్టిన కేటుగాళ్లు**

**తొమ్మిది మంది అరెస్ట్.. పరారీలో ఖమ్మంకు చెందిన ఇద్దరు సూత్రధారులు**

**హవాలా, క్రిప్టో మార్గాల్లో భారత్‌కు అక్రమంగా డబ్బు తరలింపు**

ఆస్ట్రేలియా పౌరులనే లక్ష్యంగా చేసుకొని, వారి యాసలోనే మాట్లాడుతూ కోట్ల రూపాయలు కొల్లగొడుతున్న ఓ భారీ నకిలీ కాల్ సెంటర్ ముఠా గుట్టును సైబరాబాద్ పోలీసులు రట్టు చేశారు. మాదాపూర్‌లోని అయ్యప్ప సొసైటీలో 'రిడ్జ్ ఐటీ సొల్యూషన్స్' పేరుతో నడుస్తున్న ఈ ఫేక్ కాల్ సెంటర్‌పై శనివారం దాడి చేసి తొమ్మిది మందిని అరెస్టు చేశారు. గత రెండేళ్లలో ఈ ముఠా సుమారు రూ.8 నుంచి రూ.10 కోట్లు కొల్లగొట్టినట్లు పోలీసులు అంచనా వేస్తున్నారు.

ఖమ్మం జిల్లాకు చెందిన ప్రవీణ్, ప్రకాశ్ అనే ఇద్దరు ప్రధాన సూత్రధారులు ఈ మోసానికి తెరలేపారు. ఆస్ట్రేలియన్ పౌరుల కంప్యూటర్ హ్యాక్ అయిందంటూ నకిలీ పాప్-అప్‌లు, ఈ-మెయిల్స్ పంపేవారు. బాధితులు అందులోని కస్టమర్ కేర్ నంబర్‌కు ఫోన్ చేయగానే, ఆ కాల్ హైదరాబాద్‌లోని ఈ ఫేక్ కాల్ సెంటర్‌కు కనెక్ట్ అయ్యేది. ఆస్ట్రేలియన్ యాసలో మాట్లాడటంలో ప్రత్యేక శిక్షణ పొందిన టెలీకాలర్లు, బాధితులను నమ్మించి వారి కంప్యూటర్‌ను రిమోట్ యాక్సెస్ తీసుకునేందుకు 'ఎనీడెస్క్' వంటి అప్లికేషన్లను ఇన్‌స్టాల్ చేయించేవారు.

ఆ తర్వాత బాధితుల ఆన్‌లైన్ బ్యాంకింగ్ ఖాతాల్లోకి లాగిన్ అయి, డబ్బును ఆస్ట్రేలియాలోనే నివసిస్తున్న కొందరు భారతీయ విద్యార్థుల ఖాతాలకు బదిలీ చేసేవారు. అక్కడి నుంచి హవాలా, క్రిప్టోకరెన్సీ మార్గాల ద్వారా ఆ డబ్బును భారత్‌కు తరలించేవారు. ఈ కేసులో ఖమ్మం పట్టణానికి చెందిన ఇద్దరు మేనేజర్లు, కోల్‌కతాకు చెందిన ఏడుగురు టెలీకాలర్లను పోలీసులు అరెస్టు చేశారు. ప్రధాన సూత్రధారులు ప్రవీణ్, ప్రకాశ్ పరారీలో ఉన్నారు. వారి కోసం గాలిస్తున్నారు.

ఈ దాడిలో 12 కంప్యూటర్లు, 21 మొబైల్ ఫోన్లు, ఇతర కీలక పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. విదేశాల్లోని విద్యార్థులు, ఎన్నారైలు తమ బ్యాంకు ఖాతాలను ఎవరికీ ఇవ్వొద్దని, అద్దెకు అసలే ఇవ్వరాదని సైబరాబాద్ పోలీసులు హెచ్చరించారు. ఇలాంటి ఖాతాలు సైబర్ మోసాలకు, మనీలాండరింగ్‌కు వాడుకునే ప్రమాదం ఉందని సూచించారు.

# ప్రజా సంక్షేమంలో ఏపీనే నంబర్ వన్...

మొదటిపేజీ తరువాయి

కాసేపు ముచ్చటించి, కుటుంబానికి ధైర్యం చెప్పారు.అనంతరం జరిగిన బహిరంగ సభలో చంద్రబాబు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల కాలంలోనే ఒక్క పింఛన్ల పంపిణీకే రూ.50,763 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. దేశంలో మరే రాష్ట్రం కూడా సంక్షేమం కోసం ఈ స్థాయిలో ఖర్చు చేయడం లేదని ఆయన పేర్కొన్నారు. "మేము ఏటా రూ.32,143 కోట్ల చొప్పున ఐదేళ్లలో పింఛన్ల కోసం రూ.1.65 లక్షల కోట్లు ఖర్చు చేస్తున్నాం. పొరుగు రాష్ట్రాలైన తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్రతో పాటు అతిపెద్ద రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్ ప్రభుత్వాలు కూడా ఇంత భారీ మొత్తంలో ఖర్చు చేయడం లేదు" అని చంద్రబాబు వివరించారు.ప్రస్తుతం రాష్ట్రంలో 63 లక్షల మందికి పైగా లబ్ధిదారులకు ప్రతినెలా రూ.2,739 కోట్లు పంపిణీ చేస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. "రాష్ట్రంలో ప్రతి వంద మందిలో 13 మందికి పింఛన్లు అందిస్తున్నాం. పింఛన్లు అందుకుంటున్న వారిలో 59 శాతం మహిళలే ఉన్నారు. ఇప్పటివరకు పంపిణీ చేసిన రూ.50,000 కోట్లలో రూ.30,000 కోట్లు మహిళలకే అందాయి" అని ఆయన గణాంకాలతో సహా వివరించారు. ఈ నెల కొత్తగా 7,533 మందికి వితంతు పింఛన్లు మంజూరు చేస్తున్నామని, దీనివల్ల అదనంగా రూ.3 కోట్ల భారం పడుతుందని వెల్లడించారు.గత ఐదేళ్లలో లబ్ధిదారుడు ఒక్క నెల పింఛన్ తీసుకోకపోయినా, వారి పింఛన్‌ను రద్దు చేసేవారని చంద్రబాబు గుర్తు చేశారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, రెండు నెలలుగా పింఛన్ తీసుకోని 1,39,677 మందికి రూ.114 కోట్లు, మూడు నెలలుగా తీసుకోని 13,325 మందికి రూ.16 కోట్లు విడుదల చేసినట్లు తెలిపారు. 1984లో టీడీపీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి ఎన్.టి.రామారావు పింఛన్ల పథకాన్ని ప్రారంభించారని, తాము దాన్ని దశలవారీగా పెంచుతూ ప్రస్తుతం రూ.4,000 అందిస్తున్నామని చెప్పారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, ప్రతినెలా ఒకటో తేదీనే పింఛన్ ఇవ్వడాన్ని బాధ్యతగా తీసుకున్నామని అన్నారు.సంక్షేమ పథకాలు అమలు చేస్తూనే రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని చంద్రబాబు పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ప్రతి చిన్నారికి ఏటా రూ.15,000 ఆర్థిక సహాయాన్ని 'తల్లికి వందనం' పథకం కింద అందిస్తున్నామని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 'సూపర్ సిక్స్' పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నామని అన్నారు. విధ్వంసానికి గురైన రాష్ట్రాన్ని పునర్నిర్మించేందుకే ప్రజలు కూటమికి చారిత్రాత్మక తీర్పు ఇచ్చారని తెలిపారు."దీపం-2 కింద ఏటా 3 సిలిండర్లను ఉచితంగా అందిస్తున్నాం. ఇప్పటివరకు 2.85 కోట్ల సిలిండర్లను ఉచితంగా అందించాం. ఇందుకోసం రూ.2,104 కోట్లు ఖర్చు చేశాం. 'స్త్రీ శక్తి' పథకం కింద నేటి వరకు 25 కోట్ల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక మెగా డీఎస్సీ ద్వారా 16,347 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేశాం" అని చంద్రబాబు వివరించారు.ఈ సందర్భంగా జనాభా సమతుల్యత ఆవశ్యకతను ఆయన నొక్కి చెప్పారు. జనాభా క్షీణించడం ఆందోళన కలిగించే విషయమని, జనాభా సమతుల్యత దేశాన్ని, రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలపడానికి సహాయపడుతుందని అభిప్రాయపడ్డారు.

---

# పార్లమెంటులో నాటకాలొద్దు

మొదటిపేజీ తరువాయి

వెలుపల విలేకరులతో మాట్లాడారు. ఉభయసభలు రాజకీయ డ్రామాలకు వేదిక కారాదన్నారు. నిర్మాణాత్మక, ఫలప్రదమైన చర్చలకు వేదిక కావాలని పేర్కొన్నారు. "డ్రామాలు వేసుకోవడానికి బయట చాలా అవకాశాలు ఉన్నాయి. అలా వేసుకునేవారు ఆ పనిని కొనసాగించండి. కానీ, పార్లమెంటు డ్రామాలకు వేదిక కాదు. ఇది ప్రజాసేవ చేసేందుకు వేదిక" అని మోదీ విపక్షాలపై విరుచుకుపడ్డారు. "నినాదాలు చేసుకోవాలంటే దేశవ్యాప్తంగా చేసుకోండి. కానీ, పార్లమెంటులో మాత్రం విధానాలపై దృష్టి పెట్టండి, నినాదాలపై కాదు" అని ప్రతిపక్షాలకు ప్రధాని హితవు పలికారు. సభ్యులు అవసరమైన చోట నిర్మాణాత్మకమైన, కచ్చితమైన విమర్శలు చేయాలని సూచించారు. ఎన్నికల్లో పరాజయాల వల్ల కలిగిన అసహనాన్ని పార్లమెంటు కార్యకలాపాలపై చూపకూడదని రాజకీయ పార్టీలకు హితవు పలికారు. మోదీ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ తీవ్రంగా స్పందించింది. ఆయన ప్రసంగమే అతిపెద్ద డ్రామా అని ఖర్గే ఎక్స్‌లో పోస్టు చేశారు. ప్రజల సమస్యలను లేవనెత్తడం డ్రామా కాదని కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక అన్నారు. సమస్యలపై చర్చకు అనుమతించకపోవడమే డ్రామా అని ఆరోపించారు.

**ఉభయసభల్లో గందరగోళం**

దేశవ్యాప్తంగా సర్ నిర్వహణపై, ఢిల్లీ పేలుళ్లపై చర్చించాలని శీతాకాల సమావేశాల మొదటి రోజే ప్రతిపక్షాలు పట్టుపట్టాయి. లోక్‌సభ, రాజ్యసభల్లో తీవ్ర గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. విపక్ష సభ్యులు నినాదాలతో హోరెత్తించారు. దీంతో లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా సభను మధ్యాహ్నం 2 గంటలకు వాయిదా వేశారు. సభ తిరిగి సమావేశమైన తర్వాత కూడా పరిస్థితిలో మార్పు రాలేదు. తీవ్ర గందరగోళం మధ్యనే ఆర్థిక మంత్రి నిర్మల పొగాకు, పొగాకు ఉత్పత్తులు, పాన్ మసాలాపై సుంకాలను పెంచేందుకు సెంట్రల్ ఎక్సైజ్ సవరణ బిల్లు, ఆరోగ్య భద్రత, జాతీయ భద్రతా సెస్ బిల్లులతో పాటు మణిపూర్ జీఎస్టీ సవరణ బిల్లులను ప్రవేశపెట్టారు. మణిపూర్ జీఎస్టీ బిల్లును సభ మూజువాణీ ఓటుతో ఆమోదించింది. జన విశ్వాస్ సవరణ బిల్లు, దివాలా, ఖాయిలా బిల్లులపై సెలెక్ట్ కమిటీ నివేదికలను కూడా ప్రవేశపెట్టిన తర్వాత సభను మంగళవారానికి వాయిదా వేశారు. ఎస్ఐఆర్‌పై చర్చించాలని కాంగ్రెస్ ప్రవేశపెట్టిన వాయిదా తీర్మానాన్ని స్పీకర్ ఓం బిర్లా తిరస్కరించారు. రాజ్యసభలో కూడా ఎస్ఐఆర్‌పై వాయిదా తీర్మానాన్ని చైర్మన్ రాధాకృష్ణన్ తిరస్కరించడంతో ప్రతిపక్ష సభ్యులు వాకౌట్ చే శారు. ఇదిలా ఉండగా, గత బడ్జెట్‌లో అంచనా వేసినదానికన్నా ఈ ఆర్థిక సంవత్సరం రూ.41వేల అదనపు వ్యయం కానుందని, దీనికి అనుమతించాలని కేంద్రప్రభుత్వం లోక్‌సభను కోరింది. మరోవైపు, పరారీలో ఉన్న 15 మంది ఆర్థిక నేరగాళ్లు ప్రభుత్వ రంగ బ్యాంకులకు రూ.58వేల కోట్లు బాకీ పడ్డారని కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి లోక్‌సభకు లిఖితపూర్వకంగా ఇచ్చిన సమాధానంలో ఈ విషయాన్ని పేర్కొన్నారు. బాకీలు చెల్లించాల్సిన వారిలో విజయ్ మాల్యా, నీరవ్ మోదీలు ఉన్నారని చెప్పారు. వారు 12 బ్యాంకులకు రూ.58,082 కోట్లు చెల్లించాల్సి ఉందని తెలిపారు. వారి నుంచి ఇంతవరకు రూ.19,187 కోట్లు వసూలు చేసినట్టు చెప్పారు.

**జీపీఎస్ స్పూఫింగ్ నిజమే**

దేశంలోని వివిధ అంతర్జాతీయ విమానాశ్రయాల్లో జీపీఎస్ స్పూఫింగ్ జరిగింది నిజమేనని కేంద్రం అంగీకరించింది. ఢిల్లీ సహా ముంబై, కోల్‌కతా, హైదరాబాద్, అమృత్‌సర్, బెంగళూరు, చెన్నైలోని విమానాశ్రయాల్లో జీపీఎస్ స్పూఫింగ్, జీఎన్ఎస్ఎస (గ్లోబల్ నావిగేషన్ శాటిలైట్ సిస్టం) మార్చేందుకు జోక్యం చేసుకున్న ఘటనలు చోటుచేసుకున్నాయని తెలిపింది.

---

# దేవ్‌జీని కోర్టులో ప్రవేశపెట్టేలా చూడండి..

**పవన్ కల్యాణ్‌కు మావోయిస్టు నేత కుటుంబం విజ్ఞప్తి**

**ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు ఎక్స్‌లో లేఖ రాసిన దేవ్‌జీ సోదరుడి కుమార్తె సుమ**

**కోర్టులో హాజరుపరచాలి లేదా లొంగిపోవడానికి అవకాశం కల్పించాలన్న సుమ**

**40 ఏళ్లుగా ఆయన కోసం ఎదురుచూస్తున్నామని లేఖలో ఆవేదన**

మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి, అగ్రనేత తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీని కోర్టులో హాజరుపరచాలని కోరుతూ ఆయన కుటుంబ సభ్యులు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు దేవ్‌జీ తమ్ముడి కుమార్తె సుమ 'ఎక్స్' వేదికగా పవన్‌కు ఒక బహిరంగ లేఖను పోస్ట్ చేశారు. "మా పెద్దనాన్న దేవ్‌జీ పోలీసుల కస్టడీలో ఉన్నారంటూ వార్తలు వస్తున్నాయి. ఈ సమాచారం నిజమో కాదో తెలియక మా కుటుంబం తీవ్ర ఆందోళనకు గురవుతోంది. ఒకవేళ ఈ వార్తలు నిజమైతే, దయచేసి ఆయనను కోర్టులో హాజరుపరిచేలా చూడండి లేదా లొంగిపోవడానికి అవకాశం ఇవ్వండి" అని సుమ తన లేఖలో అభ్యర్థించారు. జగిత్యాల జిల్లా కోరుట్లకు చెందిన తమ కుటుంబం గత 40 ఏళ్లుగా ఆయన కోసం ఎదురుచూస్తూనే ఉందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు."మీపై మాకు చాలా నమ్మకం ఉంది. ఒక అభిమానిగా, జనసేన పార్టీ కార్యకర్తగా మిమ్మల్ని చేతులెత్తి వేడుకుంటున్నాను. మా కుటుంబానికి మీరు తప్పకుండా న్యాయం చేస్తారని విశ్వసిస్తున్నాం" అంటూ పవన్ కల్యాణ్‌ను ఉద్దేశించి సుమ తన లేఖలో పేర్కొన్నారు. దేవ్‌జీ ఆచూకీపై నెలకొన్న ఉత్కంఠ నేపథ్యంలో ఆయన కుటుంబ సభ్యుల అభ్యర్థన ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

# ఏపీ శాసనమండలిలో కీలక పరిణామం...

**రాజీనామా వెనక్కి తీసుకున్న డిప్యూటీ చైర్ పర్సన్ జకియా ఖానమ్**

**మండలి డిప్యూటీ ఛైర్మన్ పదవికి ఇటీవల రాజీనామా చేసిన జకియా ఖానమ్**

**పదవీకాలం ఆరు నెలలే ఉన్నందున రాజీనామాతో ప్రయోజనం లేదన్న మండలి చైర్మన్**

**ఛైర్మన్ మోషేన్ రాజు సూచనతో నిర్ణయం వాపసు**

ఆంధ్రప్రదేశ్ శాసన మండలి డిప్యూటీ ఛైర్‌పర్సన్ జకియా ఖానమ్ తన రాజీనామాను ఉపసంహరించుకున్నారు. మండలి ఛైర్మన్ కోయ్యే మోషేన్ రాజు చేసిన సూచన మేరకు ఆమె సోమవారం ఈ నిర్ణయం తీసుకున్నారు. దీంతో ఆమె తన పదవిలో యథాతథంగా కొనసాగనున్నారు.కొన్ని రోజుల క్రితం వ్యక్తిగత కారణాలతో జకియా ఖానమ్ తన పదవికి రాజీనామా చేశారు. ఈ విషయం తెలుసుకున్న ఛైర్మన్ మోషేన్ రాజు ఆమెతో నేరుగా మాట్లాడారు. ఆమె పదవీకాలం మరో ఆరు నెలలు మాత్రమే మిగిలి ఉందని, ఇప్పుడు రాజీనామా చేస్తే కొత్త నోటిఫికేషన్ ఇచ్చి ఎన్నిక నిర్వహించడానికి సమయం ఉండదని వివరించారు. ఈ తక్కువ కాలానికి రాజీనామా చేయడం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదని, కావున పదవిలో కొనసాగడమే సరైన నిర్ణయమని సలహా ఇచ్చారు.ఛైర్మన్ సూచనను అంగీకరించిన జకియా ఖానమ్, తన రాజీనామాను ఉపసంహరించుకుంటున్నట్లు అధికారికంగా లేఖ అందజేశారు. ఈ లేఖను ఛైర్మన్ మోషేన్ రాజు వెంటనే ఆమోదించారు. ఈ పరిణామంతో జకియా ఖానమ్ తన మిగిలిన ఆరు నెలల పదవీకాలాన్ని పూర్తి చేయనున్నారు.

# కల్లూరు 21వ వార్డులో ఘనంగా పింఛన్ల పంపిణీ



### - లబ్ధిదారులకు స్వయంగా అందజేసిన పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి
### - పాల్గొన్న వార్డు, బీజేపీ మరియు కూటమి నాయకులు

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

కల్లూరు అర్బన్ 21వ వార్డు పరిధిలోని మాధవి నగర్, శ్రీనగర్ కాలనీలలో 'ఎన్టీఆర్-భరోసా' పింఛన్ల పంపిణీ కార్యక్రమం పండుగ వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి లబ్ధిదారుల వద్దకు వెళ్లి స్వయంగా పింఛన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జి రాఘవేంద్ర రెడ్డి, కట్ట వెంకట రెడ్డి, వార్డు నాయకులు జగదీశ్ రెడ్డి, వసుంధర, భరత్ నాయక్, లక్ష్మణ్ పాల్గొన్నారు. అలాగే బీజేపీ నాయకులు కొట్టే చెన్నయ్య, రామ్మోహన్ రెడ్డి, భార్గవ్, రవితేజ మరియు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు పంపిణీ..

### రాష్ట సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యం మండల టిడిపి కన్వీనర్ ఖాసింవాలి



నందవరం, పల్లె వెలుగు డిసెంబర్ 1

నందవరం మండల పరిధిలోని గ్రామంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ పంపిణీ కార్యక్రమంలో టిడిప మండల కన్వీనర్ కాసింవలి పాల్గొని కొత్తగా మంజూరైనా పింఛన్ లను అలాగే వితంతులకు,వృద్ధులు,వికలాంగులకు పింఛను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మాట మీద నిలబడే ప్రభుత్వం అని అధికారం లోకి వచ్చిన వెంటనే నాలుగు వేలు పింఛన్ ఇంటింటికి వెళ్లి ఇస్తున్నారని రాష్ట్ర సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు అదేవిధంగా సూపర్ సెక్స్ పథకాలలో సూపర్ సక్సెస్ అయినందుకు కూటమి ప్రభుత్వాన్ని అభినందించడం జరిగిందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాచాపురం టీడీపీ బడేసాబు మరియు గ్రామ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# 41వ వార్డులో ఘనంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణ

### - లబ్ధిదారులకు స్వయంగా అందజేసిన ఏపీ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్‌పర్సన్ కమ్మరి పార్వతమ్మ



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

నగరంలోని 41వ వార్డు వీకర్ సెక్షన్ కాలనీలో సోమవారం (డిసెంబర్ 1న) 'ఎన్టీఆర్ భరోసా' పింఛన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్ పర్సన్ కమ్మరి పార్వతమ్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె కాలనీలోని లబ్ధిదారుల వద్దకు వెళ్లి, వారికి సామాజిక ఎన్టీఆర్ భరోసా పింఛన్లను స్వయంగా అందజేశారు. ఒకటో తేదీనే పింఛన్ అందడం పట్ల లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఈ సందర్భంగా పార్వతమ్మ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# 41వ వార్డులో వైభవంగా అయ్యప్ప స్వామి మహాపడి పూజ

### - పాల్గొన్న ఏపీ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్‌పర్సన్ కమ్మరి పార్వతమ్మ
### - భక్తి శ్రద్ధలతో హాజరైన కార్పొరేషన్ డైరెక్టర్లు



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

నగరంలోని 41వ వార్డు వీకర్ సెక్షన్ కాలనీలో ఆదివారం (నవంబర్ 30న) అయ్యప్ప స్వామి మహాపడి పూజ, పల్లకి సేవా కార్యక్రమాలు కన్నుల పండుగగా జరిగాయి. 37వ వార్డు ఇంచార్జి సుతారు రాఘవేంద్ర (కత్తి స్వామి) నివాసంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్‌పర్సన్ శ్రీమతి కమ్మరి పార్వతమ్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ పార్వతమ్మ , కార్పొరేషన్ డైరెక్టర్లు బ్రహ్మశ్రీ రంగాచారి, బ్రహ్మశ్రీ కోడూరి శేష బ్రహ్మాచారి, బ్రహ్మశ్రీ వీరాచారి గార్లతో కలిసి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం హరినారాయణ గురుస్వామి మరియు బ్రహ్మశ్రీ రంగాచారి బృందం ఆలపించిన అయ్యప్ప భక్తి గీతాలు, భజనలు భక్తులను విశేషంగా ఆకట్టుకుని, మైమరపించాయి. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, భక్తులు మరియు కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కర్నూలులో స్పెషల్ హెల్మెట్ డ్రైవ్: 120 మందికి జరిమానా

### - అక్కడికక్కడే హెల్మెట్ కొనుగోలు చేయించిన పోలీసులు
### - ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాలతో ముమ్మర తనిఖీలు



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా కర్నూలు నగరంలో ట్రాఫిక్ పోలీసులు సోమవారం స్పెషల్ హెల్మెట్ డ్రైవ్ నిర్వహించారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ (%ఖూా%) ఆదేశాల మేరకు, డీఎస్పీ బాబు ప్రసాద్ పర్యవేక్షణలో ట్రాఫిక్ సీఐ (%జ× ుతీఋటటఱఎ%) మరియు సిబ్బంది ఈ తనిఖీలు చేపట్టారు. హెల్మెట్ లేకుండా వాహనాలు నడుపుతున్న సుమారు 120 మందిని గుర్తించి వారికి జరిమానాలు (%జష్టుశ్రీశ్రీఖఅం%) విధించారు. అయితే కేవలం జరిమానాతో సరిపెట్టకుండా పోలీసులు వినూత్నంగా వ్యవహరించారు. పట్టుబడిన వాహనదారులు 20 నిమిషాల వ్యవధిలోనే హెల్మెట్ కొనుగోలు చేసి లేదా తెప్పించుకుని ధరించేలా చర్యలు తీసుకున్నారు. హెల్మెట్ ధరించిన తర్వాతే వారిని అక్కడి నుండి పంపించారు. ఈ సందర్భంగా పోలీసులు వాహనదారులకు హెల్మెట్ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ప్రాణ రక్షణ కోసం ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తప్పవని ట్రాఫిక్ సీఐ హెచ్చరించారు.

# ఎస్ఎఫ్ఐ ఆదోని నూతన కమిటీ ఎన్నిక

### ఆదోని పట్టణ ఎస్ఎఫ్ఐ అధ్యక్షుడిగా సంజయ్ కుమార్
### ప్రధాన కార్యదర్శి శశిధర్
### విద్యారంగ సమస్యలపై పోరాడతాం



ఆదోని అర్బన్ పల్లె వెలుగు డిసెంబర్ 1

ఓఎస్ఎఫ్ఐ ఆదోని పట్టణ అధ్యక్షుడిగా సంజయ్ కుమార్ కార్యదర్శిగా శశిధర్ లో ఆదోని కమిటీ ఎన్నుకుంది ఆదోని పట్టణ జనరల్ బాడీ సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారుఎస్ఎఫ్ఐ ఆదోని పట్టణ అధ్యక్షుడు సంజయ్ కుమార్ కార్యదర్శి శశిధర్ మాట్లాడుతూ విద్యారంగా సమస్యల పరిష్కారానికి ఎస్ఎఫ్ఐ తరపున మేము నిరంతర పోరాటం చేస్తామని అన్నారు విద్యార్థులు బస్సులు కోసమైనా ఫీజుల కోసం అయినా హాస్టల్లో ఉండే విద్యార్థులు సమస్యల కోసం అయినా మేము అనునిత్యం పోరాటం చేస్తామని అన్నారు అలాగే ఆదోనిలో నిలబడిపోయిన మెడికల్ కాలేజీలో కోసం ఎన్నో పోరాటాలు చేస్తామని అన్నారు

# శ్రీశైలం ఎమ్మెల్యేతో కమ్మరి పార్వతమ్మ భేటీ

### - ఓటర్ల జాబితాపై ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డితో చర్చ
### - వెలుగోడు, ఆత్మకూరు బూత్ కమిటీల వివరాల పరిశీలన



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

శ్రీశైలం నియోజకవర్గ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి వారిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్‌పర్సన్ కమ్మరి పార్వతమ్మ మర్యాదపూర్వకంగా కలిశారు. వేల్పనూరులోని పార్టీ కార్యాలయంలో ఈ భేటీ జరిగింది. ఈ సందర్భంగా పార్టీ బలోపేతం మరియు ఓటర్ల జాబితా సవరణ అంశాలపై ప్రధానంగా చర్చించారు. వెలుగోడు, ఆత్మకూరు మండలాల పరిధిలోని 87, 89, 94, 97, 112, 122, 127 పోలింగ్ బూత్‌లకు సంబంధించిన ఓటర్ల జాబితా వివరాలను, క్షేత్రస్థాయి పరిస్థితులను ఆమె అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండలాధ్యక్షులు రవీంద్రబాబు, క్లస్టర్ ఇంచార్జి ఖలీల్, నాయకులు శేషి రెడ్డి గార్లతో కలిసి బూత్ కమిటీల సమన్వయంపై చర్చించి, తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. క్యాప్షన్: వేల్పనూరులో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డిని కలుసుకున్న ఏపీ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్‌పర్సన్ కమ్మరి పార్వతమ్మ. చిత్రంలో రవీంద్రబాబు, ఖలీల్, శేషి రెడ్డి తదితరులు.

# ఆదోని మండలం అశాస్త్రీయ విభజన

### సిపిఎం

ఆదోని రూరల్ పల్లె వెలుగు డిసెంబర్ 01



ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం 46 రెవెన్యూ గ్రామాలతో అతిపెద్ద మండలం గా ఉన్న ఆదోని మండలాన్ని రెండుగా చేస్తూ 17 గ్రామాలతో పెద్ద హరివణం మండల కేంద్రాన్ని విభజిస్తూ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేశారు. పెద్ద హరివాణం మండల కేంద్రానికి సుమారుగా20 - 30 కిలోమీటర్లు దూరంలో ఉన్న గనేకల్లు,చాగి, కడితోట, నారాయణపురం, దాణాపురం ,జి హెూసళ్ళి,బసాపురం, మదిరే,హనవాళ్ గ్రామాలు పెద్ద హరివాణం లో కలపడం వల్ల రవాణా మరియు రాకపోకలకు చాలా ఇబ్బంది కలుగుతుందని కావున ప్రభుత్వం తక్షణమే పెద్దహారివాణం మండలంలో విలీనం చేసిన గ్రామాలను సవరించి దానికి చుట్టుపక్కల ఉన్నటువంటి గ్రామాలను కలపాలని సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలం విభజన ఆశాస్త్రీయంగా జరిగిందని, స్థానిక ప్రజల మరియు ప్రజాప్రతినిధులతో ఎలాంటి సంప్రదింపులు జరుపుకుండా మండలాన్ని విభజించడం వల్ల ప్రజలు, ప్రజా ప్రతినిధులు ఆందోళన చెబుతున్నారని, కావున ప్రభుత్వం పునరాలోచన చేసి గ్రామాలకు అందుబాటులో ఉన్న ఆదోనిలోనే కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కే లింగన్న మండల కార్యదర్శి వర్గ సభ్యులు బి వీరారెడ్డి, డి రామాంజనేయులు, చిరంజీవి, నాయకులు తిప్పన్న, వెంకటేష్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## వెంగల్ రెడ్డి పేట మహిళకు 7.20 లక్షల సాయం మంజూరు చేయించిన ఎమ్మెల్యే బుడ్డా



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు డిసెంబర్ 1 :** బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న వెంగల్ రెడ్డి పేట గ్రామానికి చెందిన దూదేకుల హుస్సేన్ బి అనే మహిళకు ముఖ్యమంత్రి సహాయనిధి కింద 7.26 లక్షల రూపాయలను శశ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి మంజూరు చేయించారు. మూడు నెలల క్రితం ప్రమాదానికి గురైన హుస్సేన్ బి లక్షలాది రూపాయలను వివిధ ఆసుపత్రులలో ఖర్చు చేయించారు. ఒక దశలో కోమాలోకి వెళ్లిపోయిన హుసేన్బి అదృష్టవశాత్తు బ్రతికి బయటపడ్డారు. వెంగల్ రెడ్డి పేట గ్రామానికి చెందిన టిడిపి నాయకులు శ్రీనివాసులు ఈ విషయాన్ని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ దృష్టికి తీసుకొని వెళ్లారు. ఈ విషయంపై స్పందించిన ఎమ్మెల్యే ముఖ్యమంత్రి సహాయనిధి కార్యాలయం నుండి 7.20 లక్షల రూపాయలను మంజూరు చేయించారు. సోమవారం వెలుగోడు మండలం వేల్పనూరు గ్రామంలో బాధితురాలు హుస్సేన్ బికి ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి చెక్కును అందజేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధి కింద తనకు నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి కి శ్రీనివాసులకు బాధితురాలు హుస్సేన్ బి కృతజ్ఞతలు తెలియజేశారు .

## మా భూములు ఇప్పించరూ! గిరి పుత్రుల వేడుకోలు



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు డిసెంబర్ 1 :** ఏళ్ల తరబడి నుండి సాగు చేసుకుంటున్న భూములను తమకు ఇప్పించాలని గిరి పుత్రులు వేడుకుంటున్నారు. ఈ మేరకు బండి ఆత్మకూరు తాసిల్దార్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వినతి పత్రం సమర్పించి తమ గోడును వెళ్ళబోసుకున్నారు. దాదాపు నాలుగు సంవత్సరాల నుండి నాగిని చెరువు గూడెంలోని చెంచులు 40 సంవత్సరాలుగా పంటలను సాగు చేసుకుంటూ జీవనం వెళ్లబోసుకుంటున్నామని పేర్కొన్నారు. అయితే తాము సాగు చేసుకుంటున్న భూములు అటవీ భూములని ఆ శాఖ అధికారులు పేర్కొంటున్నారని అన్నారు. చాలా సంవత్సరాల క్రితం అధికారులు సర్వే చేసి మేము సాగు చేసుకుంటున్న భూములు సొసైటీ ద్వారా గిరిజనులకు ఇచ్చారని పేర్కొన్నారు. ఈ విషయంలో రెవెన్యూ అధికారులు భూ సమస్యలను పరిష్కరించి ఆన్లైన్లో నమోదు చేసి పాసుపుస్తకాలను తమకు మంజూరు చేయాలని వేడుకున్నారు. గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యను అటవీ శాఖ రెవెన్యూ శాఖల ఆధ్వర్యంలో సర్వేలను నిర్వహించి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తాసిల్దార్ పద్మావతమ్మ

## ఎన్టీఆర్ భరోసా పింఛను పంపిణీ

### -ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి
### -టిడిపి నాయకులు ఉమాపతి నాయుడు



**ఆదోని రూరల్ పల్లె వెలుగు డిసెంబర్ 01**
మండల పరిధిలోని సాదాపురం పంచాయతీ లో మాజీ శాసనసభ్యులు, ఆదోని టిడిపి ఇన్చార్జ్ మీనాక్షి నాయుడు ఆదేశాల మేరకు, టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు ఆధ్వర్యంలో సాదాపురం పంచాయతీలో తెల్లవారుజామున నుండి గ్రామ లీడర్లు సచివాలయం అధికారులతో కలిసి ఎన్టీఆర్ భరోసా పింఛను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రతినెల అవ్వ తాతలకు 4 వేల రూపాయలు అందిస్తామని మన కూటమి ప్రభుత్వం నిలబెట్టుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో రంగస్వామి నాయుడు, నాయకులు ఆదోని మండల అధ్యక్షుడు శివప్ప, రంగస్వామి, జనరల్ సెక్రెటరీ రంగన్న, కృష్ణారెడ్డి, సాదాపురం రాజశేఖర్, మనోహర్, గ్రామ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలి జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్



**భూపాలపల్లి డిసెంబర్ 01 పల్లె వెలుగు ప్రతినిధి:** 2వ సాధారణ గ్రామ పంచాయితీ ఎన్నికలు 2025లో నామినేషన్ ప్రక్రియ పారదర్శకంగా, వేగం గా,ఎటువంటి అవాంతరాలు లేకుండా నిర్వహించేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు.సోమవారం ఆయన భూపాలపల్లి మండల పరిధిలోని కమలాపూర్, ఆముదాలపల్లి, రాంపూర్, గొల్లబుద్దారం, లంబాడి తండా 'బి', దూదేకులపల్లిలలో నామినేషన్ కేంద్రాలను ఆకస్మికంగా పరిశీలించారు.ఈ సందర్భంగా నామినేషన్ స్వీకరణ, రికార్డు నమోదు, సాంకేతిక సౌకర్యాలు, అభ్యర్థుల సౌకర్యాల ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా రిజిస్టర్ లో నామినేషన్ నమోదులు తేది, సమయం, క్రమ సంఖ్యను పరిశీలించారు. రెండో విడతకు మంగళవారం నామినేషన్ దాఖలు కోసం చివరి రోజుకావడంతో అధిక సంఖ్యలో అభ్యర్థులు వచ్చే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని రిటర్నింగ్ అధికారులు తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.
అభ్యర్థుల వివరాలను తక్షణమే టి పోల్ లో అప్లోడ్ చేయాలని, అప్లోడ్ ప్రక్రియలో ఎటువంటి అంతరాయం లేకుండా అదనపు సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఎన్నికల నిర్వహణలో ప్రతీ దశ ను బాధ్యతతో, నిష్పక్షపా తం గా, పారదర్శకంగా నిర్వహిం చాలని అధికారులను, సిబ్బంది ని ఆదేశించారు.ఈ కార్యక్ర మాల్లో ఎంపిడిఓ తరుణి ప్రసాద్, రిటర్నింగ్ అధికారులు సదానందం అనిల్ కుమార్, ఎంపిఓ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటా

### బహిరంగ ప్రదేశాలు దేవాలయం పరిసర ప్రాంతంలో మందు తాగరాదు
### ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ సి ఐ శ్రీరామ్



**ఆదోని అర్బన్ పల్లె వెలుగు డిసెంబర్ 1**
పాఠశాలలు దేవాలయాలు స్కూలు పరిసర ప్రాంతాల్లో ఆ సాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటానని వన్టౌన్ సీఐ శ్రీరాములు అన్నారు ఆదోని బావాజీ పేట రెండో వార్డ్ కు సంబంధించిన కాలినీ వాసుల తమ కాలినీ సమస్యలను పరిష్కరించాలంటూ సోమవారం వన్టౌన్ సిఐ శ్రీరాములును కోరారు ఆయన వెంటనే స్పందిస్తూ తమ సమస్యలు పరిష్కరిస్తానని అన్నారు త్రాగుబోతులు వార్డులో చిన్న శక్తి గుడి ప్రక్కన స్కూల్ మైదానం బహిరంగ ప్రదేశాలు దేవాలయ పరిసర ప్రాంతంలో విచ్చలవిడిగా త్రాగడము అక్కడే మందు బాటిల్లు, బట్టి సారా ప్యాకెట్లు త్రాగి పారేయడము జరుగుతుండడంతో వార్డ్ ప్రజలు చాలా ఇబ్బందులు గురవుతున్నారు కనుక ఈ విషయము పరిష్కరించాలని సిఐ శ్రీరాములు సార్ గారికి మీకోసం అర్జీ ఇవ్వడం జరిగింది సిఐ గారు వెంటనే ఈ విషయం సమస్య లేకుండా పరిష్కరిస్తానని మాట ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు కునిగిరి నీలకంఠ గారు మరియు వార్డ్ కౌన్సిలర్ ఏవి సురేష్, బిజెపి ఆదోని నార్త్ పట్టణ ఉపాధ్యక్షులు అర్జీ ఇవ్వడం జరిగింది.

## రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలి అదనపు కలెక్టర్



**భూపాలపల్లి డిసెంబర్ 01 పల్లె వెలుగు ప్రతినిధి:**
జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ సోమవారం శ్రీ వెంకటేశ్వర పారా బాయిల్డ్ రైస్ మిల్లును సందర్శించి, ధాన్యం అన్‌లోడింగ్ ప్రక్రియను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా మిల్లర్‌కు ధాన్యం అన్‌లోడింగ్‌ను వేగవంతం చేయాలని, అలాగే కస్టమ్డ్ మిల్డ్ రైస్ సరఫరాను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.అన్‌లోడింగ్,డ్రైయింగ్, స్టోరేజ్, ప్రాసెసింగ్ వంటి దశలను వివరంగా పరిశీలించిన అదనపు కలెక్టర్, ఆలస్యాలు జరగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని మిల్లర్‌ను ఆదేశించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు%-%అన్‌లోడింగ్ ప్రక్రియ సమయానికి పూర్తి కావాలి అని ఆయన సూచించారు.ఈ పర్యటనలో డీసీఎస్ఓ కిరణ్ కుమార్, సివిల్ సప్లై ఆర్ఐ సురేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## పెన్షన్ పంపిణీతో ఆనందం

### తేదేపా నేత చంద్రమౌళీశ్వర్ రెడ్డి..



**మహానంది, పల్లె వెలుగు**
ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పంపిణీ చేయడంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ మండల క్లస్టర్ ఇంచార్జి నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డి తెలిపారు. సోమవారం మహానంది మండలం మసీదుపురం గ్రామంలో తెల్లవారుజామునే అధికారులు, సచివాలయ సిబ్బంది, టిడిపి నాయకులు లబ్ధిదారుల ఇంటింటికి తిరిగి పింఛన్లు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.

## నంద్యాలలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ చేసిన మంత్రి ఎన్ఎండి ఫరూక్

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో**



నంద్యాల మండలం భీమవరం గ్రామంలో లబ్ధిదారుకు స్వయంగా ఇంటింటికి వెళ్లి పింఛన్లు రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ , జిల్లా కలెక్టర్ రాజకుమారి అందజేశారు.
ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ పింఛన్ పంపిణీ చేసినప్పుడు లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందం కనిపించిందని అన్నారు . 200 రూపాయలు ఉన్న పెన్షన్ వేయి రూపాయలు చేసిన ఘనత చంద్రబాబు కే దక్కిందని అన్నారు . అదేవిధంగా 1000/- రూపాయలు ఉన్న పెన్షన్ 2000/- చేసిన ఏకైక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని అన్నారు. గత ప్రభుత్వంలో 2000 ఉన్న పెన్షన్ ని 3000 పెంచుతూ ఐదు సంవత్సరాలు గడిపిన వైయస్ జగన్మోహన్ రెడ్డి మాట తప్పారని, ఏట 250/-రు పెంచుతూ ప్రజలను నమ్మకద్రోహం చేశారని చెప్పారు .టిడిపి అధికారం చేపట్టిన వెంటనే అధినేత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు చెప్పిన మాట ప్రకారం 3000/- రు పెన్షన్ ని 4000 పెంచుతూ అదేవిధంగా మూడు నెలల ముందే ప్రతి నెల 1000 రూపాయలు చొప్పున మొత్తం కలిపి 7000 రూపాయలు అధికారం చేపట్టిన మొదటి నెలలోనే పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. అలా ప్రతినెల 1వ తేదీనే పింఛన్ ఇవ్వడం జరుగుతుందని అలాగే ఒకటవ తేదీ ఆదివారం వస్తే 31వ తేదీనే వారికి పింఛన్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు . రాష్ట్రవ్యాప్తంగా పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఈరోజు డిసెంబర్ 1 వ తేదీ నంద్యాల మండలం భీమవరం గ్రామంలో పింఛన్లు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు .అలాగే నంద్యాలలో అన్ని వార్డులలో , అన్ని గ్రామాలలో ఈ కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు దగ్గరుండి లబ్ధిదారులకు పింఛన్ అందజేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు . అనంతరం పింఛన్ లబ్ధిదారులకు అల్పాహార విందును ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో భీమవరం టిడిపి నాయకులు టీఎస్ వెంకటేశ్వర్ రెడ్డి , అబ్దుల్ వహాబ్ , జనార్దన్ రెడ్డి , నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు , నంద్యాల మండల టిడిపి కన్వీనర్ మునగాల విశ్వనాథరెడ్డి , శ్రీనివాస్ రెడ్డి , మనోహర్ రెడ్డి , రామ సుబ్బారెడ్డి , మాబు సుహాని , ప్రభాకర్ రెడ్డి , చంద్రశేఖర్ రెడ్డి , గుంతనాల నాగేశ్వరరావు , పెద్దకోటలో ప్రేమ్ కుమార్ రెడ్డి , పులిమద్ది అమర్నాథరెడ్డి , చాపిరేవుల భూపాల్ రెడ్డి , నారాయణరెడ్డి , మున్నాభాయ్ , ఆర్డీవో , ఎమ్మార్వో , ఎంపీడీవో , ఎంపీపీ మరియు మండల రెవెన్యూ అధికారులు , సచివాలయ సిబ్బంది , టిడిపి నాయకులకు , కార్యకర్తలకు , అభిమానులకు , ప్రజలలు తదితరులు పాల్గొన్నారు.

## శక్తి యాప్ ఆపదలో తోడు



**మహానంది, పల్లె వెలుగు**

శక్తి యాప్ డౌన్లోడ్ చేసుకుంటే ఆపదలో మరొక వ్యక్తి తోడు ఉన్నట్లే అని నంద్యాల శక్తి టీం హెడ్ కానిస్టేబుల్లు డీఎన్. ప్రసాద్, వెంకటేశ్వర్లు, మహమ్మద్ రఫీ పేర్కొన్నారు. సోమవారం మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని శాంతినికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విద్యార్థులకు శక్తి యాప్, చట్టాలు, 100,110,1930, రోడ్డు భద్రత నియమాలు, వన్ స్టాప్ సెంటర్, మాదక ద్రవ్యాలు, సైబర్ నేరాలు, బాల్య వివాహాల గురించి అవగాహన కల్పించారు. విద్యార్థునులకు ఆపద కలిగితే ఎవరైనా పిలవాలి ఎలా పిలవాలి ఎవరిని పిలవాలి అనే సందేహాలు వస్తూ ఉంటాయని, ఆపద కలిగితే వెంటనే పోలీసుల సమాచారం ఇస్తే క్షణాల్లో సహాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. శక్తి యాప్ ఆపద సమయాల్లో ఉన్న వారి లైవ్ లొకేషన్ వీడియో సైతం పోలీసులకు చేరుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరు ప్రతి తమ ఫోన్లో ప్రతి ఒక్కరు శక్తి యాప్ ను డౌన్లోడ్ చేసుకుని ఆపద సమయంలో వినియోగించుకోవాలన్నారు.

## సీఎం సహాయ నిధి పేదలకు భరోసా



**మహానంది, పల్లె వెలుగు**

పేద కుటుంబాలకు సీఎం సహాయ నిధి ఎంతో భరోసాగా నిలుస్తుందని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం వెలుగోడు మండలం వేల్పనూరులో ఎమ్మెల్యే స్వగృహం నందు మహానంది మండలం మసీదు పురం గ్రామానికి చెందిన అజయ్ నానికి రూ.4,74000 చెక్కును ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. తెలుగుదేశం పార్టీ మండల క్లస్టర్ ఇంచార్జి నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డి చొరవతో ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## సిపిఐ నాయకుడుబోయ భీమన్న అనారోగ్యంతో మృతి

### మంచి నాయకుని మేము కోల్పోయాం ఆదోని సిపిఐ నాయకులు



**ఆదోని అర్బన్ పల్లె వెలుగు డిసెంబర్ 1**

ఆదోని మండలం 104 బసాపురం గ్రామంలో సీనియర్ నాయకులు సిపిఐ బోయ భీమన్న అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది ఆయన ఎక్కడున్నా ఆయన ఆత్మ శాంతించాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కు ఆయన మరణం వలన తీరని లోటని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మండల సమితి తెలియజేశారువారి కుటుంబానికి వారికి సానుభూతి తెలియజేశారుఈ కార్యక్రమంలో కామ్రేడ్ భీమన్నభౌతిక దేహానికి పార్టీ కండువా కొప్పి పూలమాలవేసి ఆయనకు నివాళులు అర్పించడం జరిగింది జోహార్ జోహార్ అమరహే అమరహై నినాదాలతో 104 బసాపురం సిపిఐ శాఖ కార్యదర్శి కరెంటు ఈరన్న ఆదివారంలో ఆదోని సిపిఐ మండల కార్యదర్శి కల్లుబావిరాజు సిపిఐ సహాయ కార్యదర్శి కొత్తూరు గంగన్న ఏఐటియుసి పట్టణ అధ్యక్ష కార్యదర్శులు వెంకన్నగారు హవైటి భీమేష్ ఎస్ టి యు నాయకులు ప్రహల్లాద గారు నాగన్న గారుగ్రామ నాయకులు గుడిసి ఈరన్న చిన్న ఈరన్న శేఖర్ మాజీ ఎంపీటీసీ పరమేష్ తదితరులు పాల్గొన్నారు

## ఆర్యవైశ్య ప్రముఖులు స్వాతంత్ర సమరయోధుడు తాళ్లపల్లె వీరయ్య కుటుంబానికి న్యాయం జరిగేంతవరకు సిపిఐ పార్టీ అండ

### తాళ్ళపల్లి వీరయ్య కుటుంబానికి అన్యాయం చేస్తూ న్యాయ వ్యవస్థ ఇచ్చిన ఆర్డర్స్ ను ధిక్కరించి బిల్డింగులను నిర్మిస్తున్న బిల్డర్ పబ్బతి వేణు నిర్మాణ పనులు ఆపాలి జిల్లా కలెక్టర్ ఉన్నత అధికారులకు జరుగుతున్న సంఘటనల పై చట్టపరమైన చేపట్టాలని చర్యలు ఆదేశాలు

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో**




నంద్యాల పట్టణంలోని బాల్కొండ హాల్ వద్ద ఆర్యవైశ్య ప్రముఖులు స్వాతంత్ర సమరయోధుడు తాళ్లపల్లె వీరయ్య కుటుంబానికి సంబంధించిన ఆస్తులలో ఫోర్జరీ సంతకాలతో ప్రభుత్వ అధికారులకు చూపించి 5 అంతస్తుల భవనాన్ని నిర్మిస్తున్న భవన నిర్మాణ పనులను వెంటనే ఆపాలని తాళ్లపల్లె వీరయ్య కుటుంబానికి న్యాయం జరిగేంతవరకు సిపిఐ పార్టీగా అండగా ఉంటుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె.రామాంజనేయులు, సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు తెలిపారు. సిపిఐ నంద్యాల పట్టణ సమితి ఆధ్వర్యంలో ఆర్యవైశ్య ప్రముఖులు తాళ్లపల్లి వీరయ్య కుటుంబ సభ్యులు బి భాగ్యలక్ష్మి, జి జయలక్ష్మి, ఇ సరస్వతి, టీ అనసూయ, టి ఉషారాణి, టి సుభాషిని, టి శశికళ కుటుంబ సభ్యులతో కలిసి కలెక్టర్ కార్యాలయం ఎదుట భారీ ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ధర్నా కార్యక్రమానికి పట్టణ సహాయ కార్యదర్శి భూమని శ్రీనివాసులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే రామాంజనేయులు , సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు డోన్ మున్సిపల్ కౌన్సిలర్ ఎస్ సుంకయ్య, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎన్నా భార్గవ్, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి జీ సోమన్న, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రతాప్, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు పట్టణ సహాయ కార్యదర్శి జి లక్ష్మీదేవి, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య పట్టణ కార్యదర్శి సుశీలమ్మ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ జి హరినాథ్, ఏఐటియుసి పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు, సిపిఐ నాయకులు సుబ్బారెడ్డి, శివయ్య, ఆర్ సామేలు, జిలాని భాష, గోకారి, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు శశిధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె రామాంజనేయులు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అన్ని వర్గాల ప్రజలకు వారి వారి సమస్యలపై నిరంతరం పోరాడే పార్టీని గత పది రోజులుగా పట్టణంలోని ప్రముఖ ఆర్యవైశ్య ప్రముఖులు స్వాతంత్ర సమరయోధులు తాళ్లపల్లి వీరయ్య కుటుంబ సభ్యుల ఆస్తులపై వారికి అండగా ఉన్న సిపిఐ జిల్లా నాయకులపై బిల్డర్ పబ్బతి వేణు వారి వద్ద పనిచేసే గుమాస్తాలతో. మహానంది దేవస్థానం భూములను అన్యాయక్రాంతంగా ఆక్రమించుకొని ప్రజలకు అమ్మి నవారితో పార్టీ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తామని ఛాలెంజ్ లు చేస్తూ అనేక ఆరోపణలు పగల్పల్ పబ్బతి వేణు అనుచరుల చేయడం దుర్మార్గమని అన్నారు . చేతనైతే ఆర్యవైశ్యులు తాళ్లపల్లి వీరయ్య కుటుంబానికి అండగా నిలవాల్సిన వారు అనేక ఆరోపణ చేయడము తగదని హితువు పలికారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు మాట్లాడుతూ పట్టణంలో బిల్డర్ పబ్బతి వేణు చేస్తున్న భూకబ్జాలు అరాచకాలపై ఆధారలతో సహా పట్టణ ప్రజలకు వివరించడం జరిగిందని, న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేరును వాడుకుంటూ మున్సిపాలిటీ ఎలక్ట్రిసిటీ, ఇరిగేషన్ డిపార్ట్మెంట్ కార్యాలయలలో తనకు తెలియకుండా ఏ పని జరగకూడదని ఆదేశాలు ఇవ్వడం, నూనెపల్లె ప్రభుత్వ ఆసుపత్రి వద్ద తన అపార్ట్మెంట్ కు ఆసుపత్రి ఆవరణలో ట్రాన్స్ఫారం బిగించి కరెంటు తీసుకుపోవడం లాంటి వాస్తవాలను వక్రీకరించి సరైన సమాధానం చెప్పక దీనికి పొంతనలు లేని సమాధానాలు చెబుతూ ప్రజలకు మోస పుచ్చే రీతిలో సమాధానాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు . స్వాతంత్ర సమరయోధులు తాళ్లపల్లి వీరయ్య ఆస్తులను కాపాడుకుండా బిల్డర్ పబ్బతివేణు చేస్తున్న భూకబ్జాలకు కొంతమంది నాయకులు అతని గురించి గొప్పలు చెప్పడం విచారకరమని అన్నారు . చేతనైతే ఆర్యవైశ్య కుటుంబాలకు అండగా ఉండి వారి ఆస్తులు వాళ్లకు దక్కింతవరకు అండగా నిలబడాలని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ తాళ్లపల్లి వీరయ్య కుటుంబ సభ్యులకు జరిగిన అన్యాయంపై వివరించగా స్పందించి వెంటనే మున్సిపల్ కమిషనర్ కు జిల్లా రిజిస్టర్ కు సమగ్ర విచారణ జరిపించి వారికి న్యాయం జరిగేందుకు చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని వందలాది మహిళలు తాళ్లపల్లె వీరయ్య కుటుంబానికి అండగా ఉంటామని తెలుపుతూ ఆందోళనలో పాల్గొన్నారు.

## దివ్యాంగులలో ఉన్న ప్రతిభ,నైపుణ్యాలకు వేదిక కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**భూపాలపల్లి డిసెంబర్ 01 పల్లె వెలుగు ప్రతినిధి:**



అవకాశాలు కల్పిస్తే దివ్యాంగులు అన్ని రంగాలలో రాణిస్తారని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.సోమవారం మహిళా,శిశు,దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయి దివ్యాంగుల క్రీడా పోటీలను జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ జెండా ఊపి క్రీడలను ప్రారంభించారు.అనంతరం వివిధ విభాగాలలో దివ్యాంగులు తమ ప్రతిభను ప్రదర్శిస్తూ ఉత్సాహంగా పోటీల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ దివ్యాంగులలో ఉన్న ప్రతిభ, నైపుణ్యాలకు వేదిక కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. దివ్యాంగుల సంక్షేమం కోసం వివిధ పథకాలు అమలు చేస్తున్నామని, వాటిని సద్వినియోగం చేసుకుని ముందుకు సాగాలని సూచించారు.మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ అధికారి మల్లే శ్వరి, జిల్లా క్రీడా శాఖ అధికారి రఘు తదితరులు పాల్గొన్నారు.

## 30వ వార్డులో పండుగలా పెన్షన్ల పంపిణీ

### రాబోయే స్థానిక ఎన్నికలలో 34 వార్డులూ కైవసం చేసుకుంటామని టిడిపి నేత విజయలక్ష్మి ధీమా

**ఎమ్మిగనూరు పల్లె వెలుగు డిసెంబర్ 1**



కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు పట్టణంలోని 30వ వార్డులో ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ కోశాధికారి విజయలక్ష్మి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. నియోజకవర్గ ఎమ్మెల్యే బి.వి. జయనాగేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు, ప్రతి నెల 1వ తేదీన ఉదయం 5:30 గంటల నుంచే కార్యక్రమాన్ని ప్రారంభించి, వృద్ధులు మరియు వికలాంగుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఇంటింటికి వెళ్లి స్వయంగా పెన్షన్లు అందజేశారు.ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ, గత వైసిపి ప్రభుత్వ హయాంలో పెన్షన్ రూ. 3000 చేయడానికి ఐదు సంవత్సరాల సమయం తీసుకున్నారని విమర్శించారు. అయితే, తమ తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన మాట ప్రకారం భారీగా పెన్షన్ పెంచి లబ్ధిదారులకు అందిస్తోందని తెలిపారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పట్ల ప్రజలు ఎంతో సంతృప్తిగా ఉన్నారని, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఎమ్మిగనూరు పట్టణంలోని మొత్తం 34 వార్డులను తెలుగుదేశం కూటమి కచ్చితంగా కైవసం చేసుకుంటుందని ఆమె ధీమా వ్యక్తం చేశారు. పెన్షన్ అందుకున్న లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ, కూటమి ప్రభుత్వం చల్లగా ఉండాలని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వం మరో 40 ఏళ్లు ఇలాగే కొనసాగాలని ఆకాంక్షించారు.

## కిసాన్ మోర్చా అధ్యక్షులుగా “ బిజ్జం”



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు డిసెంబర్ 1 :** నంద్యాల జిల్లా భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా అధ్యక్షులుగా బిజ్జం వెంకటసుబ్బారెడ్డి ఎన్నిక అయ్యారు. ఈ మేరకు నియామక పత్రాన్ని జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షుడు అభిరుచి మధు బిజ్జం వెంకటసుబ్బారెడ్డికి అందజేశారు. తనను జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడిగా నియమించిన అభిరుచి మధు వెంకటసుబ్బారెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లాలో భారతీయ జనతా పార్టీ బలోపేతం కొరకు కృషి చేస్తానని వెంకటసుబ్బారెడ్డి పేర్కొన్నారు.

## ఏకాదశి సందర్భంగా శ్రీ రుక్మిణి పాండురంగ స్వామి దేవాలయంలోవిశేషపూజలు



**ఆదోని అర్బన్ పల్లె వెలుగు డిసెంబర్ 1**
ఆదోని పట్టణంలో ఎస్వీ రోడ్లో ఉన్న శ్రీ రుక్మిణి పాండురంగ స్వామి దేవాలయంలో సోమవారంస్వామి వారికి ఏకాదశి సందర్భంగా విశేష పూజలు చేశారు. జమ్మి మహంకాళి దేవత స్వయంభు గణపతి మరియు ఆంజనేయ స్వామి ఏకాదశి సందర్భంగా స్వామి వారికి విశే,ష అభిషేకం అర్చనలు మంగళహారతులు జరిగాయి . అని ఆలయ ప్రధాన అర్చకుడు పవన్ అన్నారు

## 'అర్జీదారులను పదేపదే తిప్పుకోవద్దు'

### క్షేత్రస్థాయిలో పర్యటించి పరిష్కారం చూపాలి
### పిజిఆర్‌యస్ సేవల్లో విశ్వసనీయత పెంచాలి
### నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**
ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చే అర్జీదారులను పదేపదే తిప్పుకోవద్దని, ఫిర్యాదు ప్రాంతాన్ని స్వయంగా పరిశీలించి, చట్టపరిధిలో పరిష్కారం చూపాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో పిజిఆర్‌యస్ కార్యక్రమం నిర్వహించారు. వివిధ వార్డులకు సంబంధించి 23 అర్జీలు స్వీకరించారు. కార్యక్రమంలో డిప్యూటీ సతీష్ కుమార్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, కార్యదర్శి నాగరాజు, ఇంచార్జీ ఎస్ఈ శేషసాయి, ఇంచార్జీ సిపి బి.వెంకటరమణ, ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగశివ ప్రసాద్, ఆర్ఓ జునైద్, ఎంఈ మనోహర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో తిరుగులేని విజయం సాధించాలి



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు డిసెంబర్ 1**
టీడీపీ హయాంలో గ్రామలు అభివృద్ధి కుంటుపడింది. కూటమి ప్రభుత్వం ఇచ్చిన సుపర్ సిక్స్ హామీలు ఇంత వరకు అయిన పూర్తి స్థాయి లో నెరవేర్చలేదు అని ప్రజలు గమనించి నేడు వైస్సార్సీపీ పార్టీలో చేరారు . టీడీపీ కి సిరాల దొడ్డి గ్రామము లో గట్టి షాక్. రానున్న రోజుల్లో స్థానిక సంస్థలగానీ ఏ ఎన్నికలు వచ్చినా వైస్సార్సీపి నాయకులందరూ కలిసి తిరుగులేని విజయం సాధించాలని ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ రాజీవ్ రెడ్డి అన్నారు. సోమవారం ,ఎమ్మిగనూరు మండలం సిరాల దొడ్డి గ్రామము నుండి టీడీపీ నాయకులు సుమారు 100 కుటుంబాలు పైగా ఎమ్మిగనూరు ఇంచార్జి ఎర్రకోట రాజీవ్ రెడ్డి మరియు రాష్ట్ర కార్యదర్శి ఎర్రకోట జగన్ మోహన్ రెడ్డి గారి సమక్షంలో వైస్సార్సీపీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన వారికి రాజీవ్ రెడ్డి కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎర్రకోట రాజీవ్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం చంద్రబాబు నాయుడు రైతులకు, యువత కు, మహిళల కు, వృద్ధులకు, విద్యార్థుల కు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి రెడ్ బుక్ రాజ్యంగం అమలు చేస్తున్న తీరును చూసి పార్టీలోకి చేరికలు కొనసాగుతున్నాయని తెలిపారు. గత టీడీపీ ప్రభుత్వంలో గ్రామాల్లో ఒక అభివృద్ధి చేసిన దాఖలాలు లేవని, కేవలం ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టిందని తెలియజేశారు.. బీసీ, ఎస్సి, యస్టి, మైనారిటీ లకు బడుగులకు న్యాయం జరిగాలి అంటే ఒక్క వైస్సార్సీపీ పార్టీకే సాధ్యం అవుతుందన్నారు. ఈ కార్యక్రమం లో చిన్న బడేసాబ్ కుమారులు బజ్జి, ఖాజా మరియు కుమ్మరి లక్షమన్న, కుమ్మరి సోమేశ్, బోయ రైతన్న, హరిజన బాలు, కుమ్మరి చెన్నప్ప, గొల్ల చిరంజీవి, పింజారి దస్తగిరి, పింజారి మౌలాలి, పింజారి అల్లిపీరా, పింజారి ఖాజా, మరియు గొల్ల మధు, వైస్సార్సీపీ నాయకులు రాళ్లదొడ్డి చాంద్ బాషా, యువకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ ధాన్యం కొనుగోలు చేయాలి జిల్లా అదరపు కలెక్టర్



**భూపాలపల్లి డిసెంబర్ 01 పల్లె వెలుగు ప్రతినిధి:**
రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ సోమవారం టేకుమట్ల,చిట్యాల మండలాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రాల్లో జరుగుతున్న కొనుగోలు ప్రక్రియ,రైతులకు అందిస్తున్న సేవలు,రికార్డు నిర్వహణపై సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జ్‌లకు నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ ధాన్యం కొనుగోలు చేయాలని, అలాగే కొనుగోలు సంబంధించిన ప్రతి లావాదేవీని సరైన సీరియల్ నంబర్లతో, పారదర్శకంగా నమోదు చేయాలని ఆదేశించారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో నోటిస్ బోర్డును తప్పనిసరిగా ఏర్పాటు చేసి, కేంద్ర వివరాలు, కొనుగోలు సమాచారం, ధరలు మొదలైన వివరాలను రైతులకు స్పష్టంగా చూపించాలని సూచించారు. శిక్షణ కార్యక్రమంలో ఇచ్చిన సూచనల ప్రకారం అన్ని రకాల రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. వ్యవసాయాధికారులు ప్రతి రోజు కొనుగోలు కేంద్రాలను సందర్శించి, కొనుగోలు కార్యకలాపాలను పర్యవేక్షించి అవసరమైన సలహాలు, సూచనలు ఇవ్వాలని సూచించారు. తహసీల్దార్లు రోజూ కొనుగోలు కేంద్రాలను సందర్శించి, రైతులకు మరియు కేంద్ర సిబ్బందికి నాణ్యత ప్రమాణాలు, ప్రభుత్వ మార్గదర్శకాలు వివరించి, కొనుగోలు ప్రక్రియ ఎటువంటి అంతరాయం లేకుండా సాగేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఏవైనా సమస్యలు తలెత్తిన వెంటనే పరిష్కరించాలని, కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని, అలాగే ఓపిఎం ఎస్ ఎంట్రీలను ఆలస్యం చేయకుండా పూర్తి చేయాలని ఆయన సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని నిర్దేశిత రైస్‌మిల్లులకు సమయానికి తరలించడం తప్పనిసరి అని, ప్రభుత్వ మార్గదర్శకాలను ఉల్లంఘించడం ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీసీఎస్ఓ కిరణ్ కుమార్, టేకుమట్ల, చిట్యాల తహసీల్దారులు, వ్యవసాయ శాఖ అధికారులు, సివిల్ సప్లైస్ ఆర్ ఐ మరియు రెవెన్యూ ఇన్స్పెక్టర్ పాల్గొన్నారు.

## భూభారతి నివేదికలో చూపిన అంశాలను సవరించి ప్రజలకు సేవలు అందించాలి జిల్లా అదనపు కలెక్టర్



**భూపాలపల్లి డిసెంబర్ 01 పల్లె వెలుగు ప్రతినిధి:**
జిల్లా అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్ చిట్యాల మరియు టేకుమట్ల మండల తహసీల్దార్ కార్యాలయాలను సందర్శించి భూభారతి నివేదిక పై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా భూసంబంధిత రికార్డుల నవీకరణ,పెండింగ్ కేసుల పరిష్కారం,ఫీల్డ్ వెరిఫికేషన్ పురోగతిని తహసీల్దార్లతో పరిశీలించారు. భూభారతి నివేదికలో చూపిన అంశాలను సమయానుకూలంగా సవరించి, ప్రజలకు వేగవంతమైన సేవలు అందించాలని సంబంధిత అధికారులకు సూచించారు. భూముల సమస్యలపై ప్రజలు అనవసరంగా కార్యాలయాలకు తిరగకుండా తక్షణ పరిష్కార చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ సమీక్షలో తహసీల్దార్లు,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ పింఛన్ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు డబ్బా ఈరన్న



**నందవరం పల్లె వెలుగు డిసెంబర్ 1**
నందవరం మండలంలో కనకవీడు గ్రామంలో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వరరెడ్డి ఆదేశాలు మేరకు కనకవీడు గ్రామంలో ఎన్టీఆర్ ఫించన్ కార్యక్రమం లో కనకవీడు టీడీపీ గ్రామ అధ్యక్షులు డబ్బా ఈరన్న గారు పాలుగొనడం జరిగింది. డబ్బా ఈరన్న మాట్లాడుతు ప్రతి వృదులకు. వితంతువులకు. వికలాంగులకు. ఒంటరి మహిళలకు. ప్రతి ఒక్కరికి పింఛన్ అందిచడం జరుగుతుంది అని చెప్పడం జరిగింది అదే విదంగా సదరం దరఖాస్తు చేసుకున్న వారు మెడికల్ టెస్ట్ కు వెళ్ళవలిసిందిగా చెప్పడం జరిగింది. ఇంకా కనకవీడు గ్రామం నందు అతి త్వరలో కొంత పింఛన్ వస్తాయని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో . విఆర్ఓ రవి, అగ్రికల్చర్ రఘువీరా పంచాయత్ సెక్రెటరీ రామారావు తదితరులు పాల్గొన్నారు

## కోట గుళ్ళు దేవాలయానికి వెండి తీర్థ గంగాళం వితరణ



**భూపాలపల్లి డిసెంబర్ 01 పల్లె వెలుగు ప్రతినిధి:**
గణపురం మండలంలోని ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లు దేవాలయానికి గోదావరిఖనికి చెందిన మడ్డికవిత, భూమేష్ గౌడ్ దంపతులు స్వామివారికి రూ. 15 వేలతో వెండి తీర్థ గంగాళాన్నీ బహుకరించారు. ఈ సందర్భంగా వారు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు జూలపల్లి నాగరాజు వారికి ఆశీర్వచనాలు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆలయానికి తీర్థ గంగాళాన్నీ అందజేసిన భూమేష్, కవిత దంపతులకు కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

## అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలి

### అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్య



**భూపాలపల్లి డిసెంబర్ 01 పల్లె వెలుగు ప్రతినిధి:**
చిట్యాల మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు జన్నే యుగేందర్ అధ్యక్షతన సంఘ సభ్యుల సమావేశం జరిగింది. ఈ సమావేశాని రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్య విచ్చేసి మాట్లాడుతూ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమము గురించి చర్చించడం జరిగింది. అట్టడుగు వర్గాల అభ్యున్నతికై కృషి చేసిన భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలను రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలనీ, చిట్యాల మండల కేంద్రంలో కూడా ఘనంగా నిర్వహించాలన్నారు. గ్రామాలలో అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాలు నిర్వహిస్తూ అంబేద్కర్ గారి భావజారాన్ని ప్రజలకు తెలియ పరచాలనితెలిపారు. చిట్యాల మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే వర్ధంతి కార్యక్రమంలో అందరూ హాజరు కావాలని అన్నారు. ఆమహానీయుడు కన్న కలలను నిజం చేయాలన్నారు అంబేద్కర్ గురించి ప్రతి ఒక్కరు తెలుసుకోవాలన్నారు. భారత రాజ్యాంగ రచయిత ప్రపంచ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అందరివాడని,అందుకు కుల మతాలకు వివిధ రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రజలు అంబేద్కర్ వాదులు మేధావులు ఉద్యోగులు శ్రేయోభిలాషులు ప్రతి ఒక్కరూ ఈనెల 6న అంబేద్కర్ 69వ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం మండల ప్రచార కార్యదర్శి కట్కూరి రాజు మండల నాయకులు గురుకుంట్ల కిరణ్ శ్రీలపాక ప్రణీత్ గడ్డం సదానందం కట్కూరి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు

# ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి

**జిల్లా కలెక్టర్**





భూపాలపల్లి డిసెంబర్ 01 పల్లె వెలుగు ప్రతినిధి:

ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.సోమవారం ఐడిఓసీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో సివిల్ సప్లై,ట్రాన్స్ పోర్ట్,గ్రామీణాభివృద్ధి, వ్యవసాయ,కోపరేటివ్,మార్కెటింగ్ శాఖల అధికారులతో ధాన్యం కొనుగోళ్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా త్వరిత గతిన ధాన్యం కొనుగోళ్ల చేపట్టాలని అన్నారు. కొన్ని కొనుగోలు కేంద్రాలలో నిర్వాహకులు అందుబాటులో ఉండడం లేదని, ట్యాబ్ ఎంట్రీ చేసి నివేదికలు అందించే విషయం ఆలస్యం అవుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.కొనుగోలు కేంద్రాలలో అందుబాటులో లేని నిర్వాహకులను సస్పెండ్ చేస్తామని, అలాగే సంబంధిత అధికారులకు చర్యలు తప్పవని హెచ్చరించారు.కొనుగోలు కేంద్రాల వద్ద సెంటర్ ఇంచార్జీలు కచ్చితంగా అందుబాటులో ఉండాలని, ప్రతి రోజు రిజిస్టర్లు లో నమోదు చేయాలని ఆదేశించారు. ధాన్యాన్ని ప్రతి రోజు తేమ శాతం పరీక్షించి రిజిస్టర్ లో నమోదు చేయాలని సూచించారు. ఏ రోజు కారోజు కొనుగోలు చేసిన ధాన్యం ట్యాబ్ ఎంట్రీ చేయాలని తెలిపారు.రైతులకు ఇబ్బందులు కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.రైతులు ఐరిస్ ద్వారా ట్యాబ్ ఎంట్రీ చేయించుకోవాలని సూచించారు.ధాన్యం కొనుగోలు పై అన్ని శాఖల నుండి ప్రతి రోజు నివేదిక అందించాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద బోర్డు ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలన్నారు.24 గంటలలో ట్యాబ్ ఎంట్రీ చేయాలని సెంటర్ల వారిగా,మండలాల వారిగా నివేదిక అందించాలని తెలిపారు.మండలాలలో మండల ప్రత్యేక అధికారులు తహసిల్దార్లు ప్రతి రోజు పర్యవేక్షణకు పంపిస్తానని ఆలసత్వం వహిస్తే కేంద్రాల ఇంచార్జీలను సస్పెండ్ చేస్తానాన్ని, అలాగే సంబంధిత శాఖల అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.సమన్వయం ఉండాలని స్పష్టంచేశారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్,పౌరసరఫరాల అధికారి కిరణ్ కుమార్,పౌర సరఫరాల సంస్థ డిఎం రాములు,ఆర్టిఓ సంధాని,మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, సహకార అధికారి వాలియా నాయక్, డిఆర్డిఓ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను వేగవంతంగా పరిష్కరించండి..

**ప్రతి ఒక్క అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, సమర్థవంతమైన సేవలు అందించండి**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి**





పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

ప్రజా సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని పి.జి.ఆర్.ఎస్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి పేర్కొన్నారు.సోమవారం ఉదయం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో పి.జి.ఆర్.ఎస్ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి మాట్లాడుతూ..జిల్లాలో ప్రజల సమస్యలను వేగవంతంగా పరిష్కరించేందుకు ప్రభుత్వ యంత్రాంగం మరింత బాధ్యతతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా పి.జి.ఆర్.ఎస్ (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టమ్) ద్వారా ప్రజల నుండి వచ్చిన ప్రతి ఒక్క అర్జీపై సమగ్రంగా పరిశీలించి, సమస్య పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజల ఫిర్యాదులపై ఎట్టి పరిస్థితుల్లోనూ బి.యాండ్.ఎస్.ఎల్.ఏ (%దీవఎశీఅం ూూూ%) కు వెళ్లకూడదు. నిర్ణీత గడువులోపే కేసులు పరిష్కరించేలా ప్రతి శాఖ ఆధికారి కట్టుబడి ఉండాలి అని అన్నారు. ప్రతి అర్జీదారుని ప్రత్యక్షంగా కలిసే ప్రయత్నం చేసి, వారి సమస్యను పూర్తిగా అర్థం చేసుకుని సమాధానం ఇవ్వాలని సూచించారు. జిల్లా ప్రజల సమస్యలను వేగవంతంగా, పారదర్శకంగా మరియు నిష్పక్షపాతంగా పరిష్కరించడం అధికారుల బాధ్యత అని కలెక్టర్ తెలిపారు. అందుకు అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పని చేసి పి.జి.ఆర్.ఎస్ ఫిర్యాదుల పరిష్కారంపై ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రజల అర్జీలు కేవలం ఫైళ్లుగా కాకుండా వారి సమస్యలుగా చూడాలని, ప్రతి కేసు పరిష్కారం ప్రజా సేవకు ప్రతిబింబంగా భావించాలన్నారు. బాధ్యత, క్రమశిక్షణ, పారదర్శకతతో విధులకు కట్టుబడి పనిచేయాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, జిల్లా రెవెన్యూ అధికారి వెంకట నారాయణమ్మ, హౌసింగ్ పీడీ చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లు అనురాధ , కొండయ్య మొదలగు సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# పెద్ద హరివాణం వద్దు ఆదోని ముద్దు..

- ఆదోని మండల పునర్విభజనలో ఐదు గ్రామాల ప్రజల ఆవేదన
- అన్యాయాన్ని అడ్డుకుందాం
- మాకు న్యాయం చేయండి
- చాగి, నారాయణపురం, నాగనాథనహళ్లి, ధనాపురం, 104 బసాపురం గ్రామ ప్రజలు





ఆదోని రూరల్ పల్లె వెలుగు డిసెంబర్ 01

మండల పరిధిలోని చాగి, నారాయణపురం, ధనపురం, నాగనాతనహళ్లి, బసాపురం ఐదు గ్రామస్తులందరూ మండలాల పునర్విభజనకు వ్యతిరేకం కాదు అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సోమవారం ఆయా గ్రామాల ప్రజలు పట్టణంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి సబ్ కలెక్టర్కు వినతి పత్రం అందజేశారు. దానాపురం రాఘవేంద్ర, చాగి మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ ఐదు గ్రామాలను మండలాల పునర్విభజనలో భాగంగా 30 కి.మీ దూరంలో ఉన్న పెద్ద హరివాణం మండలంలో కలపాలని అధికారులు నిర్ణయించడం చాలా దారుణం. దీన్ని ఐదు గ్రామాల ప్రజలందరూ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం అని అన్నారు.వారి అభ్యంతరాలు?ఇలా ఉన్నాయి.మండలాల విభజన జరిగితే గతం లో మాదిరిగానే అధికారిక కార్యకలాపాలు అన్నీ ఆదోని మండలం నుండే జరగాలని మా ఐదు గ్రామాల ప్రజల కోరుతున్నారని కావునమా ఐదు గ్రామాలకు ఆదోని పట్టణానికి 5 నుండి 6 కి.మీ దూరంలో ఉంది కానీ ఎక్కడో 30 కి.మీ దూరంలో ఉన్న పెద్ద హరివాణం మండలంలో కలపడం ఏంటి..? ఇది మాకు ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదు.?గ్రామ ప్రజల అభిప్రాయం తీసుకోకుండా, వారి ఆమోదం లేకుండా ఏకపక్షంగా నిర్ణయం తీసుకుంటే ప్రశ్నించేవారు లేరనా.. ఇలా జరిగితే ఊరుకునేది లేదు అనిలేనియెడల మా గ్రామాలను మాకు దగ్గరగా ఉన్న ఆదోని మండలంలోనే కలపాలని లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళనలు చేయడానికి మేము సిద్ధం అని అన్నారు.

# ఘనంగా జరిగిన భారత రాజ్యాంగ దినోత్సవం..

**గడివేముల పల్లె వెలుగు దినపత్రిక**





గడివేములలోని శ్రీ రాజరాజేశ్వరి పాఠశాలలో భారత రాజ్యాంగ దినోత్సవం ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ రామేశ్వరావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నవంబర్ 26న భారత రాజ్యాంగ దినోత్సవం జరుపుకుంటారు. 1949 నవంబర్ 26న భారత రాజ్యాంగాన్ని దత్తత చేసుకుంది అంటే భారత రాజ్యాంగ అసెంబ్లీ రాజ్యాంగాన్ని స్వీకరించింది.చాలా కాలం పరతంత్ర పాలనలో ఉన్న భారతదేశం అసంఖ్యాక స్వాతంత్ర త్యాగాలతో 1947 ఆగస్టు 15న స్వతంత్ర దేశంగా అవతరించింది ప్రతి స్వతంత్ర దేశానికి ఒక రాజ్యాంగం ఉందాలి రాజ్యాంగం అంటే దేశానికి ప్రజలకు ప్రభుత్వానికి కరదీపిక వంటిది. ఆ దీప స్తంభపు వెలుగుల్లో సర్వసత్తాక, సర్వ బౌమాధికార దేశంగా ప్రగతివైపు అడుగులు వేయాలి అందుకనే రాజ్యాంగానికి ఆధునిక ప్రజాస్వామ్య చరిత్రలో అంత విశిష్టమైన స్థానం ఉంది ఈ నేపథ్యంలో భారత భారతదేశ మొదటి రాష్ట్రపతి బాబు రాజేంద్రప్రసాద్ గారి నేతృత్వంలో రాజ్యాంగ సభ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సారథిగా డ్రాఫ్టింగ్ కమిటీని ఏర్పాటు చేసింది ఈ డ్రాఫ్టింగ్ కమిటీ ప్రపంచంలోని అనేక దేశాల రాజ్యాంగాల కంటే ఉన్నత విలువలతో మన్నన పొందింది. మన రాజ్యాంగం 1949 నవంబర్ 26న రాజ్యాంగ సభ ఆమోదం పొందిన రోజు కనుకనే ప్రతి సంవత్సరం నవంబర్ 26న భారత రాజ్యాంగ దినోత్సవం జరుపుకుంటామని విద్యార్థులకు తెలియజేశారు. పాఠశాల ఏవో రాఘవేంద్రరావు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ద్వారా భారతదేశానికి ప్రతిపత్తి వచ్చింది 1950 జనవరి 26న భారత రాజ్యాంగం తరువాత స్వతంత్ర భారతదేశం సర్వసత్తాక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యాంగ అవతరించింది భారత ప్రభుత్వతరువాత స్వతంత్ర భారతదేశం సర్వసత్తాక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యాంగ అవతరించింది. భారత ప్రభుత్వ నిర్మాణం ఎలా ఉండాలి, పరిపాలన ఎలా జరగాలి అనే విషయాలను తెలిపారు.భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది.

## జిల్లా పరిధిలో పోలీస్ యాక్ట్ అమలు:జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఐపిఎస్



భూపాలపల్లి డిసెంబర్ 01 పల్లె వెలుగు ప్రతినిధి:

శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం నెల రోజుల డిసెంబర్ 1వ తేది నుండి 31 వరకు పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకిర్త్ తెలిపారు.దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు,రాస్తా రోకోలు,నిరసనలు,ర్యాలిలు,పబ్లిక్ మీటింగ్ లు,సభలు,సమావేశాలు నిర్వహించరదాని,నిబంధనలకు విరుద్దిదంగా డి.జే వినియోగించారాదని తెలిపారు. శాతిభద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని సూచించారు.కాబట్టి జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.

## ఇసుకపల్లె గ్రామాన్ని ప్రత్యేక పంచాయతీగా ఏర్పాటు చేయాలి

**భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ డిమాండ్**



సిరివెళ్ల (పల్లె వెలుగు)

శిరివెళ్ల మండల ఎంపీ.డీవో శివ మల్లేశ్వరప్ప గారిని కలసి శాఖ కార్యదర్శి మధు ఆధ్వర్యంలోవినతి పత్రం అందజేసిన సిపి ఐ నాయకులు

గ్రామ పంచాయితీ ఏర్పడినప్పటి నుంచి చెన్నూరు పంచాయతీ మజారా గ్రామంలో ఉన్న ఇసుకపల్లె గ్రామం

స్వాతంత్రం వచ్చి 80 సంవత్సరాల అవుతున్న అభివృద్ధికి దూరంగా ఉన్న ఇసుకపల్లె మజారా గ్రామం

ఈ సందర్భంగా సి.పి.ఐ తాలూకా కార్యదర్శి భాస్కర్ రుద్రవరం మండల కార్యదర్శి బాల నరసింహుడుశాఖ కార్యదర్శి మధు రైతు సంఘం మండల కన్వీనర్ పెద్దిరెడ్డి మాట్లాడుతూ చెన్నూరు పంచాయతీకి 5.కిలోమీటర్ల దూరంలో ఇసుకపల్లె గ్రామం ఉంది.గ్రామంలో 500 గడపలు దాదాపు 2000 జనాభా కలదు దాదాపుగా 800 మంది ఓటర్లు ఉన్నారు.అయినా ఇంతవరకు గ్రామాన్ని ప్రత్యేక పంచాయతీగా ఏర్పాటు చేయలేదు చెన్నూరు పంచాయతీ కి ఎన్ని నిధులు వచ్చిన అన్ని పంచాయతీ కేంద్రమైన చెన్నూరు కే పరిమితం చేస్తున్నారు.గాని మజార గ్రామమైన మా గ్రామాన్ని పట్టించుకోవడం లేదు గ్రామంలో వీధిలైట్లు ఉండవు రోడ్లు కానీ మంచినీటి వసతి కానీ కనీస మౌలిక వసతులు కల్పించడానికి కూడా మా గ్రామానికి నిధులు కేటాయించడం లేదు కాబట్టి ఇప్పుడు పంచాయతీరాజ్ రూరల్ డెవలప్మెంట్ డిపార్ట్మెంట్ వారు జీవో నెంబరు 61 బ్యాన్ ను పునరుద్ధరించిన సందర్భంగా జీవో నెంబరు 97 ప్రకారం మా గ్రామాన్ని రేపు జరగబోయే పంచాయతీ ఎలక్షన్ ముందుగానే ప్రత్యేక పంచాయతీగా ఏర్పాటు చేయాలని కోరుతున్నాం

ఈ కార్యక్రమంలో గ్రామస్తులు రామలింగం చిన్న గంగన్న పాములేటి మౌలాలి పెద్ద మధు దాసరయ్య పాల్గొన్నారు.

## సాయుధ దళాల ఫ్లాగ్ డే నిధికి విరాళాలు అంద చేయండి

**తనవంతుగా 10,000 రూపాయల విరాళం**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి**



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

దేశ రక్షణ కోసం ఎన్నో త్యాగాలు చేస్తున్న సాయుధ దళాల కుటుంబాల సంక్షేమం కోసం ఫ్లాగ్ డే నిధికి విరివిగా విరాళాలు అందచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి పిజిఆర్ఎస్ లో అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సైనిక్ వెల్ఫేర్ ఫండుకు తనవంతుగా 10,000 రూపాయల విరాళం ప్రకటించారు ప్రతి ఉద్యోగి , అధికారులు కూడా తమ వంతు గా ఆర్థికము గా సహకారం అందించాలని, దేశం కోసం సైనికులు చేస్తున్న త్యాగాలకు కృతజ్ఞతగా ఫ్లాగ్ ఫండ్ కు విరాళాలు అందచేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు..ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, జిల్లా రెవెన్యూ అధికారి వెంకట నారాయణమ్మ, హౌసింగ్ పీడీ చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లు అనురాధ , కొండయ్య , సైనిక సంక్షేమ అధికారి రత్న రూత్, తదితరులు పాల్గొన్నారు.

## కనకదాసు విగ్రహ ఏర్పాటుకు విరాళం



హొళగుంద పల్లె వెలుగు డిసెంబర్ 01

మండల పరిధిలోని ఎల్లార్తి గ్రామంలో శ్రీ భక్త కనకదాసు విగ్రహ నిర్మాణానికి టిడిపి సీనియర్ నాయకులు ఈడిగే గోవింద గౌడ్, టిడిపి యువ నాయకులు ఈడిగే రాజేంద్ర గౌడ్, ఈడిగే భువనేశ్వర్ గౌడ్, ఈడిగే లక్ష్మీనారాయణ గౌడ్ 80 వేల రూపాయలు ఎల్లార్తి గ్రామ సర్పంచ్ దర్గన్న, గాదిలింగప్ప, మల్లికార్జునలకు విరాళం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామంలో సామరస్యం, సోదరభావం బలపడే దిశగా ఈ కార్యక్రమం ఒక స్ఫూర్తి ప్రతీకగా నిలిచింది. గ్రామ ప్రజలు కుల, మత భేదాలకు అతీతంగా ఐక్యంగా జీవించాలి. భక్త కనకదాస ఆశీర్వచనాలు ప్రతి ఇంటిపై ప్రసాదంగా నిలవాలి అంటూ హృదయపూర్వక సందేశం ఇచ్చారు. శ్రీ భక్త కనకదాసు విగ్రహం ఏర్పాటుకు విరాళం అందించడం పై ఎల్లార్తి గ్రామ నాయకులు ఈడిగే గోవింద గౌడ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మాజీ మండల కన్వీనర్ వీరన్ గౌడ్ సిబిఎన్ ఆర్మీ మెంబర్, పెద్దహ్యట మల్లయ్య, తదితర ప్రముఖులు పాల్గొని కార్యక్రమానికి విశిష్టత చేకూర్చారు.

# వ్యాధుల పట్ల అవగాహన



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు డిసెంబరు 1:** విద్యార్థిని విద్యార్థులు వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండాలని వైద్యాధికారి దినేష్ కుమార్ సూచించారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న నారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి దినేష్ కుమార్ వైద్య సిబ్బంది స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి దినేష్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండటం వల్ల వ్యాధికి గురికాకుండా ఉండవచ్చు అన్నారు. హెచ్ఐవి అనురక్షిత లైంగిక సంబంధాలు హెచ్ఐవి ఉన్న గర్భిణీ నుండి పుట్టబోయే బిడ్డకు హెచ్ఐవితో కలిసితమైన సూదులు చిరంజీవిలు పరీక్షింపబడిన ద్వారా మాత్రమే ఎయిడ్స్ వ్యాధి సంక్రమించే పరిస్థితులు ఉంటాయని తెలిపారు. ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో హెచ్ఐవి పరీక్షలు ఉచితంగా చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. హెచ్ఐవి పరీక్షలు చేయించుకున్న వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని పేర్కొన్నారు. అవగాహన కార్యక్రమం అనంతరం విద్యార్థినీ విద్యార్థులతో హెచ్ఐవి పై ప్రత్యేక చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, ఏఎన్ఎం రాజేశ్వరమ్మ ఆశాలు రంగమ్మ,అనూష పాల్గొన్నారు

# పంచాయతీ ఎన్నికలలో అక్రమాలను అరికట్టాలి

**విసికె యూత్ వింగ్ రాష్ట్ర అధ్యక్షుడు అంబాల అనిల్ డిమాండ్**

**భూపాలపల్లి డిసెంబర్ 01 పల్లె వెలుగు ప్రతినిధి :**



పంచాయతీ ఎన్నికలలో మద్యం ఏరులై పారుతుందనీ, డబ్బును విచ్చలవిడిగా వెదజల్లుతూ ఓటర్లను కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి పార్టీలు ప్రలోభ పెడుతున్నాయని విసికె యూత్ వింగ్ రాష్ట్ర అధ్యక్షుడు అంబాల అనిల్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం విసికె రాష్ట్ర కార్యదర్శి సిరిపెల్లి రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రములో జరుగుతున్న ఎన్నికలు స్వేచ్ఛగా, పారదర్శకంగా జరిగేలా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఓట్లను అమ్ముకోవద్దని ఆయన ఓటర్లను కోరారు. బాబాసాహెబ్ అంబేద్కర్ ఎన్నో త్యాగాలతో సాధించిన ఓటు హక్కు విలువను తెలుసుకోవాలని, డబ్బుకు, మందుకు, విందుకు ఓటును అమ్ముకుంటే అంబేద్కర్ ను అవమానించినట్టే అన్నారు. అధికార, ప్రతిపక్ష పార్టీలు ఓటర్లను మభ్యపెడుతున్నాయని ఆయన విమర్శించారు. ఎన్నికల నిర్వహణ కొరకు పనిచేస్తున్న అధికారులు, పోలీసులు ఎన్నికలలో జరిగే అక్రమాలను అడ్డుకోవాలని ఆయన కోరారు. బాధ్యత గల ప్రతీ పౌరుడు డబ్బును, మద్యాన్ని పంచకుండా చూడాలని, సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు కనకం ఇతేష్ శ్రీను శ్రీరామ్ ఉదేయ్ చేరన్ లవన్ కృష్ణ పవన్ చింటూ పాల్గొన్నారు.

# విజన్-2047 సర్వేలో భాగస్వామ్యం కావాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ







**భూపాలపల్లి డిసెంబర్ 01 పల్లె వెలుగు ప్రతినిధి:** విజన్-2047 సర్వేలో భాగస్వామ్యం కావాలి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ.రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమ రంగంలో అగ్రగామిగా నిలబెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వంతెలంగాణ రైజింగ్ విజన్ -2047 డాక్యుమెంట్‌రూపొం దిస్తోందని, ఈ సర్వేలో ఉద్యోగులందరూ పాల్గొనాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రూపొందిస్తున్న ఈ విజన్ 2047 డాక్యుమెంటరి తయారీలో ప్రతి ఒక్క పౌరుడు భాగస్వామ్యం అయ్యేలా సిటిజన్ సర్వే చేపట్టారని తెలిపారు. అక్టోబర్ 10న ప్రారంభమైన ఈ సర్వేలో రాష్ట్ర ప్రజలు, ఎన్ఆర్ఐలు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారని, ప్రతీ శాఖ అధికారి, సిబ్బంది పాల్గొని తమ విలువైన సలహాలు, సూచనలు అందించాల్సిందిగా ఆయన తెలిపారు. ఈ సర్వేలో అన్ని శాఖల ఉద్యోగులు, సిబ్బంది పాల్గొనడంతో పాటు ఈ సర్వే లింక్, క్యూఆర్ కోడ్ ను తమ కార్యాలయాల్లో ప్రదర్శించడంతో పాటు విస్తృత ప్రచారం నిర్వహించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సర్క్యులర్ జారీ చేసారని తెలిపారు.లింక్
%https:www.telangana.gov.in/telanganarising/
%అన్ని శాఖల అధికారులు, సిబ్బంది నమోదుపై నివేదికలు అందచేయాలని ఆదేశించారు.

# గడివేముల నూతన డిప్యూటీ ఎంపీడీవోగా పదవి బాధ్యతలు

## స్వీకరించిన వీరశేఖర్



**పల్లె వెలుగు దినపత్రిక గడివేముల** మండల పరిషత్ గడివేవేముల కార్యాలయము నందు డిప్యూటీ ఎంపీడీవో (జి ఎస్ డబ్ల్యూ ఎస్) గా ప్రమోషన్ పై , పి ఆర్ సబ్ డివిజన్ నంద్యాల నుండి మండల పరిషత్ గడివేముల కార్యాలయమునకు వై. వీరశేఖర్ గడివేముల ఎంపీడీవో వాసుదేవ గుప్తా సమక్షంలో బాధ్యతలు స్వీకరించడం జరిగింది. బాధ్యతలు చేపట్టిన ఆయన మాట్లాడుతూ గడివేముల మండలం సహచర ఉద్యోగ సిబ్బందితోపాటు మండల అభివృద్ధికి అందరిని కలుపుకొని అభివృద్ధి బాటలో నడిపేందుకు కృషి చేస్తానని తెలిపారు.

# ఎయిడ్స్ రహిత జిల్లాగా మారుద్దాం

**- ఘనంగా ప్రపంచ ఎయిడ్స్ డే వేడుకలు**
**- అడిషనల్ సివిల్ జూనియర్ జడ్జి అఖిల**
**- డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ మధుసూదన్**




**భూపాలపల్లి డిసెంబర్ 01 పల్లె వెలుగు ప్రతినిధి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లాను ఎయిడ్స్ రహిత జిల్లాగా మారుద్దామని భూపాలపల్లి అడిషనల్ సివిల్ జూనియర్ జడ్జి శ్రీమతి జి అఖిల, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చల్లా మధుసూదన్ అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి మున్సిపల్ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని జడ్జ్ అఖిల, డి ఎం హెచ్ ఓ డాక్టర్ మధుసూదన్ జండా ఊపి ప్రారంభించారు. మున్సిపల్ కార్యాలయం సమావేశం మందిరంలో జిల్లా ఎయిడ్స్, లెప్రసీ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఉమాదేవి సారధ్యంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న అడిషనల్ సివిల్ జూనియర్ జడ్జి శ్రీమతి జి అఖిల మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి నిర్ధారణ రోగులకు ఎఆర్టి మందులతో పాటు వారి జీవన విధానంలో మార్పు తీసుకొని రావడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చల్ల మధుసూదన్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అన్ని సబ్ సెంటర్లతో పాటు గ్రామాల్లో కూడా హెచ్ఐవి వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నామని అన్నారు. గర్భిణీలకు అన్ని రకాల రక్త పరీక్షల ప్రొఫైల్ నిర్వహించడం జరుగుతుందని వివరించారు. త్వరలో భూపాలపల్లి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఐసీటీసీ, ఏఆర్టి కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు వెల్లడించారు. జిల్లా డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ కె శ్రీదేవి మాట్లాడుతూ హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి నిర్ధారణ పరీక్షలను విస్తృతంగా నిర్వహించడానికి ప్రణాళిక బద్ధంగా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. మాత శిశు సంరక్షణ కోసం, గర్భిణి హెచ్ఐవి పాజిటివ్ వ్యక్తుల కోసం ప్రత్యేక చర్యలు చేపట్టి ప్రసవాలు చేపడుతున్నామని వివరించారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ కిరణ్ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రులలో హెచ్ఐవి నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నామని అన్నారు. పులి రాజాకు ఎయిడ్స్ అనే నినాదం గతంలో ప్రజల్లోకి విస్తృతంగా ప్రచారం జరిగిందని పేర్కొన్నారు. జిల్లా ఎయిడ్స్ అండ్ లెప్రసీ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఉమాదేవి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఎయిడ్స్ వ్యాధి పరీక్షలు నిర్వహిస్తున్నామని, వ్యాధి నివారణకు విస్తృతంగా ప్రచారం చేపట్టినట్లు వివరించారు. ఇంటిగ్రేటెడ్ హెల్త్ క్యాంపెయిన్ కార్యక్రమాలతో పాటు అన్ని సబ్ సెంటర్లలో కూడా అన్ని రకాల వ్యాధి నిర్ధారణ పరీక్ష లతోపాటు హెచ్ఐవి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని నివేదిక ద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ ఎయిడ్ సర్వీస్ అథారిటీ సెక్రెటరీ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్, దిశ డీఎండిఓ సాయికుమార్, ఐసిటిసి కౌన్సిలర్ గాదె రమేష్, మారి స్వచ్ఛంద సంస్థ ప్రోగ్రాం మేనేజర్ సదానందం, ట్రాన్స్ జెండర్ జిల్లా టీం లీడర్ గౌరీ, జిల్లాలోని వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ ఎయిడ్స్ దినోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయ నాగేశ్వర్ రెడ్డి ,,,,,









**ఎమ్మిగనూరు పల్లె వెలుగు డిసెంబర్ 1**

ఎమ్మిగనూరు ప్రభుత్వ బాలికల హైస్కూల్ జూనియర్ కాలేజీలో నిర్వహించిన అంతర్జాతీయ ఎయిడ్స్ దినోత్సవ కార్యక్రమంలో మా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.అనంతరం బాలికల ప్రభుత్వ హైస్కూల్ నుండి మాచానీ సోమప్ప సర్కిల్ వరకు ఎయిడ్స్ అవగాహన ర్యాలీలో పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ “ఎయిడ్స్ పై అవగాహన పెరగడం చాలా ముఖ్యం. ఒక వ్యాధి మాత్రమే, అపోహలతో దూరం చేయాల్సినదికాదు. ముందస్తు జాగ్రత్తలు, సురక్షిత జీవనశైలి, సమయానికి పరీక్షలు, వైద్యం ఇవన్నీ మన ఆరోగ్యాన్ని కాపాడుతాయి. సమాజంలో ఎయిడ్స్ బాధితులను మనం అంగీకరించి, వారిని వివక్ష లేకుండా ప్రోత్సహించాలి” అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్, హెల్త్ కేర్ వర్కర్లు, నేషనల్ ఎయిడ్స్ సొసైటీ సభ్యులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు మరియు నాయకులు పాల్గొన్నారు.

# పేదలకు అండగా ‘సీఎం రిలీఫ్ ఫండ్’

**బాధితులకు రూ. 57,595 విలువైన చెక్కుల పంపిణీ**

**అందించిన పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి**



**పల్లె వెలుగు బ్యూరో కర్నూలు** ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి (%జవీ=ఞ్%) కొండంత అండగా నిలుస్తోందని పాణ్యం ఎమ్మెల్యే శ్రీమతి గౌరు చరిత రెడ్డి అన్నారు. పాణ్యం నియోజకవర్గానికి చెందిన ఇద్దరు లబ్ధిదారులకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే సోమవారం పంపిణీ చేశారు. నియోజకవర్గంలోని పఠాన్ ఫర్జానా ఖాన్ కు రూ. 37,595, అనురాధకు రూ. 20,000 చొప్పున మొత్తం రూ. 57,595 విలువైన చెక్కులను ఎమ్మెల్యే బాధితులకు స్వయంగా అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంలో ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని తెలిపారు. వైద్య ఖర్చులు భరించలేక ఇబ్బంది పడుతున్న వారికి సీఎంఆర్ఎఫ్ ద్వారా భరోసా కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. బాధితులు ఈ సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇందిరా నగర్ లో కూటమి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ.

**ఇంద్రానగర్ వార్డ్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఐ సి రామకృష్ణ.**

**ఆదోని పల్లె వెలుగు డిసెంబర్ 1**

ఈ రోజు ఆదోని టిడిపి ఇంచార్జి మీనాక్షినాయుడు ఆదేశాల మేరకు ఇందిరా నగర్ టిడిపి ఇంచార్జి ఐ సి. రామకృష్ణ అడ్వకేట్ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఎన్టీఆర్ భరోసా పంపిణీ లో భాగంగా పెన్షన్ తీసుకుంటూ కొన్ని నెలల క్రితం మరణించిన మంగలి ఉసేనప్ప భార్య మంగలి శోభ కు పింఛను పంపిణీ చేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు వలి, ఉప్పర శాంతమూర్తి, గౌస్, బాలరాజు, జనసేన పార్టీ వార్డ్ ఇంచార్జి ఐ సి.రాకేష్ , రాజేష్,శరభ, శివ, నాగరాజు,ఉసేని, నరసప్ప, రాజేష్, బోయ చెన్నకేశవ మరియు సచివాలయ సిబ్బంది శ్రీనివాసులు పాల్గొన్నారు.



# ఐదు గ్రామాలను పెద్ద హరివాణం మండలంలో విలీనం చేయాలి

**హొళగుంద పల్లె వెలుగు డిసెంబర్ 01**





హొళగుంద మండలంలోని ఇంగలదహాల్, ఎండి హళ్లి, పెద్దగోనేహాల్, గజ్జహళ్లి వందవాగిలి గ్రామాలను నూతనంగా ఏర్పాటు చేసిన పెద్ద హరివాణం మండలంలో చేర్చాలని సబ్ కలెక్టర్ అజయ్ కుమార్ కు, ఆదోని ఎమ్మార్వో రమేష్ కు ఐదు గ్రామాల ప్రజలు సోమవారం వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పెద్ద హరివాణం మండలం ఈ ఐదు గ్రామాలకు ఎనిమిది కిలోమీటర్ల దూరంలోనే ఉంది. బస్సు సౌకర్యం కలదు, పెద్ద హరివాణం మండలానికి ఈ ఐదు గ్రామాల నుంచి రెవిన్యూ పరంగా సంబంధాలు ఉన్నాయి. ప్రస్తుతం ఉన్న హొళగుంద మండలానికి దాదాపుగా 15 కిలోమీటర్ల వెళ్లాల్సి ఉంది, కొన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం లేదు, ఐదు గ్రామాల ప్రజలపై దయవుంచి ఐదు గ్రామాలను పెద్ద హరివాణం మండలంలో విలీనం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐదు గ్రామాల ప్రజలు, పెద్ద హరివాణం మండల ప్రజలు ఆదినారాయణ రెడ్డి, మెడికల్ నాగరాజు, కర్రెప్ప, రేణుకచారి స్వామి, బండి తిమ్మప్ప, ఈరన్న, ఎండి హళ్లి సర్పంచ్ సుధాకర్, ఇంగలదహాల్ సర్పంచ్ వెంకటరామిరెడ్డి, వెంకట రాముడు, పూజారి రామలింగ, డిసి బోజ్జన్న, ఓమయ్య, మహమ్మద్, రామలింగ, బీమా, హారున్ భాష, వడ్డే విశ్వనాథ్ రాజు, వడ్డే బ్రహ్మయ్య, ఎర్రి స్వామి, అనిల్ స్వామి, ఖాదర్ భాష,మాధవస్వామి, శరణప్ప, తలారి చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ ఎయిడ్స్ దినోత్సవం పై అవగాహన కార్యక్రమం.

**గడివేముల పల్లె వెలుగు దినపత్రిక**





మండలంలోని శ్రీ రాజారాజేశ్వరి స్కూల్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారులు, ప్రభుత్వ వైద్య శాఖ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఈ ప్రతి సంవత్సరం డిసెంబర్ ఒకటో తేదీన జరుపుకునే వార్షిక కార్యక్రమం దీని ఉద్దేశం హెచ్ఐవి మరియు ఎయిడ్స్ గురించి అవగాహన పెంచడం ఈరోజున ప్రపంచవ్యాప్తంగా ప్రజలు హెచ్ఐవి.పోరాటానికి కలిసి వస్తారు ఈ వ్యాధిని ఎదుర్కోవడంలో సాధించిన పురోగతిని జరుపుకుంటారు 1988లో ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతి సంవత్సరం డిసెంబర్ ఒకటో తేదీన ఎయిడ్స్ దినంగా అధికారికంగా ప్రకటించింది ప్రజల్లో హెచ్ఐవి. మరియు ఎయిడ్స్ గురించి అవగాహన కల్పించడం అలాగే దాని నివారణ మరియు చికిత్స పై దృష్టి సారించడం ఈ దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశం. ఎయిడ్స్ అనేది ఏ వయసు వారికైనా రావచ్చు అని ప్రజలు విమర్శించడం కొద్ది కాలంలోనే ప్రజలందరూ ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది. ఎయిడ్స్ అనేది కలుషిత సిరంజీ వల్ల, కలుషిత రక్త మార్పిడి సంక్రమిస్తుంది. ముందు ఎయిడ్స్ వ్యాధిని ప్రాణాంతక వ్యాధిగా పరిగణించేవారు శరీరంలో ఎయిడ్స్ అనేది రోగనిరోధక శక్తి బాహ్య కారణాల వల్ల తగ్గడం అన్నమాట హెచ్ఐవి వైరస్ మనుషులకు మాత్రమే సోకుతుంది సరైన చికిత్స తీసుకున్నప్పుడు ఏ రకమైన వ్యక్తికి అయినా ఎయిడ్స్ వ్యాధి బారిన పడకుండా వ్యాధిని తగ్గించవచ్చును అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రామేశ్వరరావు, ఏవో,రాఘవేంద్రరావు,ఎంఈఓ టి. సుబ్బరామిరెడ్డి మరియు జే. రాజేంద్రప్రసాద్, వైద్యులు డాక్టర్ రంజిత కుమారి, డాక్టర్ కిరణ్ కుమార్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ప్రభుత్వ సేవలపై ప్రజా అభిప్రాయాన్ని మెరుగుపర్చండి.

### జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారీ గణియా.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.



రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సేవల పట్ల ప్రజల అభిప్రాయాన్ని మెరుగుపరిచే విధంగా కార్యాచరణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ పిజీఆర్ఎస్ హాలులో ప్రజల నుండి అర్జీలు స్వీకరించిన అనంతరం ఆమె శాఖాధికారులతో సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ సేవలు ప్రజలకు ఎంత మేరకు చేరుతున్నాయనే అంశంపై వివిధ మార్గాల్లో ప్రజా అభిప్రాయ సేకరణ జరుగుతోందని తెలిపారు. వాటిలో వైద్యఆరోగ్య, దేవాదాయ, సర్వే, వ్యవసాయ శాఖలపై ప్రజల నుండి మిశ్రమ స్పందన లభించిందని పేర్కొన్నారు. వైద్య ఆరోగ్య శాఖ విషయంలో 63 శాతం ప్రజలు సంతృప్తి, 37 శాతం అసంతృప్తి వ్యక్తం చేసినట్లు చెప్పారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రుల్లో పరిశుభ్రతపై 57 శాతం సంతృప్తి, 43 శాతం అసంతృప్తి వ్యక్తమైనట్లు వెల్లడించారు. శ్రీశైల నియోజకవర్గంలో వైద్యసేవలను మెరుగుపర్చే అంశంపై విచారణ జరిపి నివేదిక అందజేయాలని డీఎంహెచ్ఓకు ఆమె ఆదేశాలు జారీ చేశారు. దేవాదాయ శాఖలో భాగంగా బేతంచర్ల శ్రీ మద్దిలేటిస్వామి దేవస్థానంలో త్రాగునీటి సదుపాయం, పారిశుద్ధ్యం, ప్రసాద నాణ్యతను మరింత మెరుగుపరిచేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. వ్యవసాయ శాఖపై ప్రజా అభిప్రాయం సందర్భంగా, జిల్లాలో ఎరువుల లభ్యతపై 39 శాతం సంతృప్తి, 61 శాతం లోపాలున్నట్లు ప్రజలు తెలుపడంతో, ఆ విషయంపై సమగ్ర విచారణ జరిపి నివేదిక సమర్పించాలని వ్యవసాయ అధికారులను ఆమె ఆదేశించారు. సబ్సిడీ విత్తనాల సరఫరా అంశంలోనూ స్పష్టమైన వివరాలు సేకరించి నివేదిక ఇవ్వాలని సూచించారు. ప్రభుత్వ ఉద్యోగులు బాధ్యతతో, సమర్థతతో ప్రభుత్వ సేవలను ప్రజలకు అందించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ స్పష్టం చేశారు.

# పోలీస్ కిష్టయ్య త్యాగం మరువలేనిది: నీలం మధు ముదిరాజ్..

### ఘనంగా కిష్టయ్య వర్ధంతి..

మెదక్ డిసెంబర్ 01 పల్లె వెలుగు ప్రతినిధి:



ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలను అర్పించిన పోలీస్ కిష్టయ్య త్యాగం మరువలేనిదని కాంగ్రెస్ పార్టీ మెదక్ పార్లమెంట్ ఇన్చార్జి నీలం మధు ముదిరాజ్ కొనియాడారు. సోమవారం ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని చిట్కుల్ ఎన్ఎంఆర్ కార్యాలయంలో పోలీస్ కిష్టయ్య వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కిష్టయ్య చిత్రపటానికి నీలం మధు ముదిరాజ్ పూలమాలలు వేసి ఘన నివాళులను అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉద్యమాన్ని ఉధృతం చేసేందుకు తన ప్రాణాన్ని సైతం లెక్కచేయకుండా తనని తాను కాల్చుకుని ప్రాణాలు అర్పించిన వీరుడు కిష్టయ్యేనని ఆయన అన్నారు. పోలీస్ కిష్టయ్య త్యాగాన్ని రాష్ట్ర ప్రజలు ఎన్నటికీ మరువలేరని, వారి గుండెల్లో చిరస్మరణీయుడిగా చెదరని ముద్ర వేసుకున్నారని ఆయన అన్నారు. కిష్టయ్య ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన ఆశయాలకు అనుగుణంగా రేవంత్ రెడ్డి పాలన కొనసాగుతుందన్నారు..

# దద్దరిల్లిన ఆదోని పురవీధులు

### ఒకే రోజు మూడు డిమాండ్ లతో దద్ధరిల్లిన ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయం.

### గ్రామ గ్రామాల నుండి జాతరలా తరలి వచ్చిన ప్రజానీకం.

ఆదోని పల్లె వెలుగు డిసెంబర్ 1





ఈరోజు ఆదోని పట్టణంలో మండలాల పునర్విభజనలో భాగంగా ఆదోని మండలాన్ని రెండు మండలాలుగా విభజించి పెద్ద హరివాణం గ్రామాన్ని మండలంగా ఏర్పాటు చేయడమైన పెద్ద హరివాణం మండలానికి 14 గ్రామాలను కేటాయిస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ప్రజలు ముక్తకంఠంతో తిరస్కరించారు. 14 గ్రామాల ప్రజలు మా గ్రామాలను పెద్ద హరివాణం మండలంలో కలపవద్దని ఆదోని మండలంలోని కొనసాగించాలని అన్ని గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. 1.ఆదోని జిల్లా కావాలి అని జేఏసీ ఊరేగింపుగా వచ్చి కలెక్టర్ ఆదోని జిల్లా కావాలి అని వినతి పత్రం సమర్పించిచారు. 2.పెద్దహరివాణం మండలం లో మా గ్రామలను కలపవద్దు అని కధం తొక్కిన గ్రామాలు, చాగి, నారాయణ పురం, డణాపురం, నాగనాధనహళ్ళి, బసాపురం, కడితోట, హనువాలు, జి హొసల్లి, మదిరె, మా గ్రామాలు ఆదోని మండలం లోనే ఉండాలి లేదంటే మా గ్రామాలన్ని నిరహారదీక్ష చేస్తాం అని కలక్టెర్ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. 3.మా గ్రామాలనుపెద్ధహరివాణం మండలంలో కలపాలని గజ్జల్లి, హెబ్బటం, ఇంగళదాల్, వసూరు ప్రస్థుథానికి వారు హొలగుంద మండలం లో ఉన్నారు ఆ హొలగుందకు పోవాలి అంటే చాలా దూరం అవుతుంది, అందువల్ల హరివాణ మండలం కలపండి అని ఆదోని సబ్ కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా చేపట్టారు.ప్రభుత్వం మా డిమాండ్లను పరిష్కరించక పోతే పెద్ద ఎత్తున అందోళన చేపడతాం అని హెచ్చరించారు.

# వికలాంగుడికి అండగా జనసేన నాయకులు

మహానంది, పల్లె వెలుగు



మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని ఎస్సీ కాలనీకి చెందిన పి. బాల నరసింహుడు అనే వ్యక్తికి 2 సంవత్సరాల క్రితం రోడ్డు ప్రమాదంలో తన రెండు కాళ్లు కోల్పోయాడు. జీవనాధారం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సోమవారం మహానంది మండల జనసేన నాయకులు రూ.10వేల నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ.. వికలాంగుల దినోత్సవం రోజు ట్రై సైకిల్ కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. జనసేన పార్టీ తరపున ఎప్పుడు అండగా ఉంటామన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు చక్రపాణి, మురళి, రామచంద్రుడు, చందు, మహేష్, ప్రసాద్, నాగేష్, మహేంద్ర, రవి, మాస్టర్, ప్రశాంత్, అబ్బాస్, మహమ్మద్, రాజేష్ పాల్గొన్నారు.

# హెచ్ఐవితో జీవిస్తున్నవారు అధైర్యపడవద్దు






### - సరైన చికిత్సతో ఆరోగ్య జీవనం సాధ్యం.

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

అందరూ సమానమే - హెచ్ఐవితో జీవిస్తున్న వ్యక్తులు అధైర్యపడవలసిన అవసరం లేదని మందులతో జీవితకాలం పెంపొందించుకోవడంతో పాటు, ఆరోగ్యంగా జీవించవచ్చని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు. సోమవారం ప్రపంచ ఎయిడ్స్ డే - 2025 సందర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ, జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ విభాగం ఆధ్వర్యంలో కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాల్ నుండి ప్రభుత్వ సర్వజన వైద్యశాల వరకు నిర్వహించే ర్యాలీకి కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు.ర్యాలీ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ హెచ్ఐవితో జీవిస్తున్న వ్యక్తులు సమాన హక్కులు కలిగినవారే.... సరైన మందులు, సమయానికి చికిత్సతో దీర్ఘకాలం ఆరోగ్యంగా జీవించవచ్చు" అని తెలిపారు. బాధితుల పట్ల ఏ విధమైన వివక్ష, అపోహలు సమాజంలో ఉండకూడదని, హెచ్ఐవి ప్రారంభ దశలోనే గుర్తిస్తే చికిత్స ప్రభావవంతంగా ఉంటుందని పేర్కొన్నారు. రక్తాన్ని స్వీకరించే ముందు తప్పనిసరిగా పరీక్షించుకోవడం, సురక్షిత జీవన విధానాలు పాటించడం ప్రతి కుటుంబం అనుసరించాల్సిన బాధ్యత అని కలెక్టర్ సూచించారు. తరువాత హెచ్.ఐ.వి బాధితులతో అల్పాహార విందులో పాల్గొన్న కలెక్టర్, "సమయానికి పరీక్ష - సమయానికి చికిత్స - సురక్షిత జీవనశైలి ఎయిడ్స్ నివారణకు ప్రధాన ఆయుధాలు" అని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. వెంకటరమణ, డీసిహెచ్ఎస్ లలిత, వైద్య సిబ్బంది, విద్యార్థులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# అర్జీల ఆడిట్‌ను వేగవంతంగా పూర్తి చేయండి.

### రీఓపెన్ కేసులను త్వరితగతిన పరిష్కరించండి.

### పిజిఆర్ఎస్ లో స్వీకరించిన 278 దరఖాస్తులు.

### జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.



ప్రజా పరిష్కార వేదికకు వచ్చే అర్జీలను వేగవంతంగా నాణ్యతగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ జి.రాజకుమారి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించిన అనంతరం అధికారులతో కలెక్టర్ సమీక్షించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ప్రజా అర్జీలను వేగవంతంగా పరిష్కరించడంతో పాటు అర్జీల ఆడిట్ ను త్వరితగతిన ఎప్పటికప్పుడు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆడిట్ కేసులకు సంబంధించి 1694 కేసులు పెండింగ్ లో ఉండగా, అందులో పంచాయతీరాజ్ శాఖలో 364, విద్యుత్ శాఖలో 114, పోలీసు శాఖలో 95, మైనారిటీ సంక్షేమ శాఖలో 43, హౌసింగ్ శాఖలో 39, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ 36, సర్వే శాఖలు 26, ఆర్డబ్ల్యూఎస్ 26 పెండింగ్ లో ఉన్నాయని వాటిని త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రీఓపెన్ కు సంబంధించి 494 అర్జీలు ఉన్నాయని అందులో ఎక్కువ శాతం ఆత్మకూరు ఆర్డీఓ వద్ద 77, డోన్ ఆర్డీఓ వద్ద 77, నంద్యాల ఆర్డీఓ వద్ద 70 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని వాటిని వేగవంతంగా పరిష్కరించాలన్నారు.

### పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించిన కొన్ని ప్రజా సమస్యలు.

గడివేముల మండలం గడిగరేవుల గ్రామ రైతులు తమ పొలాలలో పవర్‌గ్రిడ్ సంస్థ హైటెన్షన్ విద్యుత్ తీగలు ఏర్పాటు చేయడం వల్ల భూవిలువ తీవ్రంగా పడిపోయిందని, అలాగే ఆ తీగల కారణంగా ట్రాక్టర్లు మరియు డ్రోన్ల ద్వారా పిచికారీ పనులు చేయడం ఎంతో ఇబ్బందిగా మారిందని పేర్కొంటూ, తగిన న్యాయం చేయాలంటూ జిల్లా కలెక్టర్‌కు అర్జీ సమర్పించారు.కోవెలకుంట్ల మండలం కలుకట్ల గ్రామానికి చెందిన చాకలి మద్దిలేటి, తాను వికలాంగుడనని, ప్రయాణానికి సౌలభ్యం కోసం విద్యుత్ ఆధారిత ట్రై సైకిల్ మంజూరు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు అర్జీ అందజేశారు.శ్రీశైలం మండలం సున్నిపెంట గ్రామానికి చెందిన డి. హరిప్రసాద్ రెడ్డి, తన పొలం నీటిముంపులో కోల్పోయిన నేపథ్యంలో పునరావాస జిఓ%-%98 ప్రకారం ఉద్యోగావకాశం కల్పించాలంటూ జిల్లా కలెక్టర్‌కు దరఖాస్తు సమర్పించారు.ఈ కార్యక్రమంలో మొత్తం 278 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి దరఖాస్తులు సమర్పించారు. స్వీకరించిన అర్జీలన్నింటిని నిర్ణీత గడువులోపు పరిష్కరించేందుకు సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ తక్షణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.

# వెక్టరైజేషన్ ప్రక్రియను నాణ్యతతో పూర్తి చేయాలి.

### గ్రామ సచివాలయ సర్వీసుల్లో పురోగతి సాధించాలి.

### జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.

పల్లె వెలుగు నంద్యాల.




స్వామిత్వాకు సంబంధించి వెక్టరైజేషన్ ప్రక్రియను నాణ్యతతో పూర్తి చేయడంతో పాటు సరైన సమయంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి స్వామిత్వ, పంచాయతీ రాజ్ కార్యకలాపాలు, గ్రామ సచివాలయ సర్వీసులపై జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్ తో కలిసి ఎంపిడిఓలు, మున్సిపల్ కమీషనర్లు, ఈఓఆర్డిలతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా పంచాయతీ అధికారి లలితా బాయి, గ్రామ సచివాలయ కోఆర్డినేటర్ ఖాదర్ వలి, జిల్లా సర్వే అధికారి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ స్వామిత్వాకు సంబంధించి వెక్టరైజేషన్ ప్రక్రియను నాణ్యతతో సమర్థవంతంగా పూర్తి చేయాలన్నారు. గ్రామ సచివాలయ సర్వీసులకు సంబంధించి మున్సిపల్ కమీషనర్లు, ఎంపిడిఓలు దృష్టి సారించి జిల్లాను ముందంజలో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. వాట్సాప్ అప్ గవర్నెన్స్ ఇంటింటి క్యాంపెయిన్ ఇంకా 3.55 లక్షలు పెండింగ్ ఉన్నాయని వాటిని శుక్రవారం నాటికి పూర్తి చేయాలన్నారు. కౌశలంకు సంబంధించి ఇంకా 2957 పెండింగ్ లో ఉన్నాయని అందులో ఎక్కువ శాతం ఆళ్లగడ్డ, కొత్తపల్లి, మహానంది మండలాల్లో ఉన్నాయని వాటిని త్వరితగతిన బుధవారం నాటికి పూర్తి చేయాలన్నారు. ముఖ్యంగా చనిపోయిన, వలసలు వెళ్లిన వివరాలు ఉండకుండా చూడాలన్నారు. వాహన్ డేటాకు సంబంధించి ఆధార్ లింకేజ్ పూర్తి చేయాలి, చిల్డ్రన్ విత్‌అవుట్ ఆధార్ కు సంబంధించి మహిళా కార్యదర్శులు, ఐసిడిఎస్ సిబ్బంది ద్వారా పూర్తి చేయించాలన్నారు. మ్యాన్డేటరీ బయోమెట్రిక కు సంబంధించి వెల్ఫేర్, ఎడ్యుకేషన్ అసిస్టెంట్ లాగిన్ లో పెండింగ్ ఉన్నవి బయోమెట్రిక్ ద్వారా అప్డేట్ చేయాలన్నారు. సచివాలయ సిబ్బంది హాజరు శాతం మెరుగ్గా ఉండేలా చూడాలన్నారు. రీవెరిఫికేషన్ ద్వారా పెన్షన్ అందించే ఫోటోలు అప్లోడ్ చేయడం ద్వారా పబ్లిక్ పర్సెప్షన్ లో మంచి స్థానంలో ఉండే అవకాశం ఉంటుందన్నారు. గ్రామాల్లో ట్యాంకు క్లీనింగ్ ఎప్పటికప్పుడు పూర్తి చేయాలన్నారు.జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్ మాట్లాడుతూ స్వామిత్వాకు సంబంధించి వెక్టరైజేషన్ పూర్తి అయిన గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి 9(2) నోటీసులు అందజేయాలన్నారు. అందులో బనగానపల్లె, గడివేముల, కొలిమిగుండ్ల, నంద్యాల మండలాల్లో పెండింగ్ ఉన్నాయని వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపిడిఓలు జాయింట్ కలెక్టర్ ఆదేశించారు.

# పెసరవాయి గ్రామంలో "రైతన్న మీకోసం"కార్యక్రమం.

గడివేముల పల్లె వెలుగు దినపత్రిక

నంద్యాల జిల్లా గడివేముల మండలం పెసరవాయి గ్రామంలో
రైతన్న మీకోసం కార్యక్రమం ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి ఆదేశాల మేరకు గ్రామంలో మండల టిడిపి కన్వీనర్ పంట దిలీప్ కుమార్ రెడ్డి, గ్రామ టిడిపి నాయకురాలు స్టేట్ అగ్రికల్చర్ డైరెక్టర్ ఒడ్డు లక్ష్మీదేవి, మండలనాయకులు ఆధ్వర్యంలో "రైతన్నా..మీకోసం" కార్యక్రమం నిర్వహించారు. పెసరవాయి గ్రామంలో ఇంటింటికి వెళ్లి పంచ సూత్రాలపై అవగాహన కల్పించారు. ప్రకృతి వ్యవసాయంతో తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు పొందవచ్చని, ఆవు పేడ, ఆవు మూత్రంతో జీవామృతం వంటివి తయారు చేసుకుని మంచి దిగుబడి పొందవచ్చు అలాంటి ఆహారం తీసుకోవడం వలన మానవ జాతికి ఎలాంటి జబ్బులు రాకుండా ఆరోగ్యంగా ఉండటానికి ఆస్కారం ఉంటుందని తెలిపారు. అన్నదాత సుఖీభవ ప్రతి రైతు అకౌంట్లో జమ అయిందా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన సందేశ పత్రాన్ని ఇంటింటికి వెళ్లి అందజేసి వారితో ప్రతిజ్ఞ చేయించారు. రైతుల సమస్యలు తెలుసుకుని ప్రభుత్వ సహకారం అందించడమే ఈ కార్యక్రమ ముఖ్యమంత్రి గారి ఉద్దేశం అని వివరించారు. ఈ కార్యక్రమంలో పెసరవాయి టిడిపి సీనియర్ నాయకురాలు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ మిషనరీ డైరెక్టర్ వడ్డు లక్ష్మీదేవి, వడ్డు ప్రశాంతి, కరిమద్దెల టీడీపీ నాయకులు ఈశ్వర్ రెడ్డి, తుం బాలేశ్వర్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ మహిళా విభాగం అధ్యక్షురాలు బత్తుల సుభద్రమ్మ, బిలకల గూడూరు టిడిపి సీనియర్ నాయకులు రఫిక్, దుర్వేసి టీడీపీ సీనియర్ నాయకులు అంగజాల కృష్ణ యాదవ్, పంచాయతీ సెక్రెటరీ ప్రవీణ్ కుమార్ నాయక్,పెసరవాయి వ్యవసాయ సిబ్బంది మదర్ సా, రైతులు పాల్గొన్నారు.



## పోలీస్ “ప్రజా సమస్యల పరిష్కార వేదిక” కార్యక్రమానికి 45 ఫిర్యాదులు.

**విచారణ జరిపి ఫిర్యాదుదారులకు చట్ట పరిదిలో సత్వర న్యాయం అందిస్తాం.**

**ఫిర్యాదులు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలి.**



పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.
నంద్యాల జిల్లా బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం ( 01-12-2025) నిర్వహించిన “ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ ఫిర్యాదిదారుల నుంచి 45 ఫిర్యాదులను స్వీకరించారు.

ఈ సందర్భంగా ప్రజల ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని, నిర్ణీత గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదులు పునరావృతం కాకుండా చూసుకోవాలని,ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని ఆదేశించారు.

**ఫిర్యాదులలో కొన్ని....**

1. 31-01- 2025 న ఓలా కంపెనీ స్టోర్ నంద్యాల నందు ఎలక్ట్రికల్ స్కూటర్ కొనాలని 1,96,093/-రూపాయలను చెల్లించినాను కానీ ఇంతవరకు స్కూటర్ ఇవ్వకుండా తిరిగి డబ్బులు ఇవ్వకుండా నంద్యాల ఓలా ఎలక్ట్రికల్ స్కూటర్ కంపెనీ స్టోర్ వారు కాలయాపన చేస్తున్నారని నాకు న్యాయం చేయండని నంద్యాల పట్టణానికి చెందిన బాలరాజు జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు.
2. ఫైనాన్స్ లో ఉన్న ఏపీ 16 సిజె 9997 కారు తనదేనని చెన్నకేశవ కార్ కన్సల్టెన్సీకి చెందిన చెన్నకేశవ అతని భార్య వారం రోజులలో నీ పేరు మీద ట్రాన్స్ఫర్ చేస్తానని చెప్పి ఉద్దేశపూర్వకంగా నన్ను మోసం చేయాలని నా వద్ద నుండి 3,10,000/-డబ్బులు తీసుకొని తప్పుడు అగ్రిమెంట్ చేయించి నన్ను మోసం చేసినారు.కావున నాకు న్యాయం చేయండని నంద్యాల పట్టణానికి చెందిన షేక్.హుస్సేన్ భాష జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు.
3. చౌటుకూరు గ్రామం రైతుల పొలాలకు వెళ్లే అనుభవం గల రాస్తాపై కొంతమంది వ్యక్తులు ముళ్ళు రాళ్లు వేసి అడ్డంకులు సృష్టించడం జరిగిందని న్యాయం చేయండని చౌటుకూరు గ్రామానికి చెందిన శ్రీను జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు. వచ్చిన ఫిర్యాదులపై జిల్లా ఎస్పీ సంబంధిత అధికారులను సమస్యలను పరిష్కరించాలని ఆదేశాలు జారీచేశారు.

## ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భముగా ర్యాలీ.




పల్లె వెలుగు నంద్యాల రూరల్.
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సంస్థ, చైల్డ్ ఫండ్ ఇండియా ఆద్వర్యంలో నంద్యాల జిల్లా వారు ప్రపంచ ఎయిడ్స్ దినం-2025 సందర్భంగా గాజులపల్లి గ్రామంలో, మహానంది మండలం జడ్పీ స్కూల్, నంద్యాల జిల్లా నందు, ప్రపంచ ఎయిడ్స్ దినం స్కూల్ నందు విద్యార్థులు మరియు మహిళలు ర్యాలీగా ,మనవహారం ఏర్పాటు చేసి హెచ్ఐవి పేషెంట్లకు మనోధైర్యాన్నిస్తూ, హెచ్ఐవి రాకుండా ప్రతి ఒక్కరూ పాటుపడతామని, హెచ్ఐవి రహిత జిల్లాను ఏర్పాటు చేస్తామని అందరితో ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ సందర్భంగా గాజులపల్లి లింకు వర్కర్ శకుంతల మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది, ఎలా వ్యాపించదు, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధిగ్రస్థుల పట్ల వివక్షత, చిన్న చూపు లేకుండా ఎలాగా సమాజంలో కలిసి జీవించాలని అన్నారు. హెచ్.ఐ.వి/ఎయిడ్స్ - క్షయ వ్యాధి సంబంధం గూర్చి, సుఖ వ్యాధులు మరియు చికిత్స గూరించి, కండోమ్ యొక్క ఉపయోగము గూర్చి, హెచ్ఐవి/ఎయిడ్స్ యాక్ట్ 2017 గూర్చి అవగాహన కల్పించారు. ,చెడు అలవాట్లకు బానిస కారాదు అని హెచ్చరించడం జరిగింది. బాగా చదువుకుంటే ఉన్నత శిఖరాలకు ప్రతి ఒక్క విద్యార్థి వెళ్ళుతారని చెప్పడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, విద్యార్థులు, చైల్డ్ ఫండ్ ఇండియా సిబ్బంది పాల్గొనడం జరిగింది .

## కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా పరిశీలకులు ఎన్ ఏ హరిస్, చైర్మన్ బెంగుళూరు డెవలప్మెంట్ అథారిటీ, శాంతినగర్ ఎమ్మెల్యే తో నంద్యాల ముస్లిం, క్రిస్టియన్ జేఏసీల ఆత్మీయ భేటి.



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.
నంద్యాల పట్టణంలోని స్థానిక ఇంద్రప్రస్తా హెూటల్లో బసచేసిన ఎన్ ఏ హరిస్ , కాంగ్రెస్ పరిశీలకులను నంద్యాల ముస్లిం జేఏసీ కన్వీనర్ మౌలానా అబ్దుల్లా, గౌరవాధ్యక్షులు ఎస్.ఎండి అబులైస్, జమాత్ ఏ ఇస్లామి అధ్యక్షులు అబ్దుల్ సమద్, ఉభయ రాష్ట్రాల క్రిస్టియన్ జేఏసీ ప్రధాన కార్యదర్శి పాస్టర్ మన్యం జానయ్య, ఎస్డపిఐ ఎంజాయ్ హుస్సేన్ ల ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు.వారితో మైనారిటీ హక్కుల రక్షణ గురించి, రాజ్యాంగాన్ని కాపాడడం గురించి, లౌకిక, ప్రజాస్వామ్య విలువలను కాపాడడం గురించి చర్చించడం జరిగింది. ప్రజలు మతతత్వ వాదానికి వ్యతిరేకంగా, ప్రజాస్వామ్యాన్ని లౌకికవాదాన్ని డెమోక్రసీని కాపాడడానికి కాంగ్రెస్ పార్టీని బలపరచాలని, రాహుల్ గాంధీ నాయకత్వంలో తమ పార్టీ రాజ్యాంగ విలువలకు కట్టుబడి ఉన్నదని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మస్తాన్, వెల్ఫేర్ పార్టీ ప్రెసిడెంట్ అన్సర్, మౌలానా రహంతుల్లా, ముస్లిం జేఏసీ ట్రెజరర్ ఎస్పీ బాషా, జేఏసీ సలహాదారు అతావుల్లా ఖాన్, యువజన సభ్యులు జకిఉల్లా, ఏఐ ఎంఐఎం అయ్యుబ్, సమీర్, కాంగ్రెస్ పార్టీ మోహన్రావు యాదవ్, నాగ మధు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



# హత్య కేసులో ముద్దాయిల అరెస్టు.




పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.
చింతల ఆదిత్య ప్రసాద్, 32 సం, తండ్రి: మేదరి పుల్లయ్య, బెంగుళూరు సిటీ, కర్నాటక రాష్ట్రం ఫిర్యాదు మేరకు ముద్దాయిలను అరెస్టు చేసినట్టు నంద్యాల జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ బాధితుడిచ్చిన ఫిర్యాదు మేరకు

ముద్దాయిలు:

1) భోజనాల ధనుంజయ, 35 సం., తండ్రి: నారాయణ, వైఎస్ఆర్ నగర్, నంద్యాల టౌన్,
2) గంగాధర రాఘవ, 33 సం, తండ్రి : చిన్న వెంకట స్వామి, పెసరవాయి (వి), గడివేముల (మండలం).
3) బెస్త శ్రీకాంత్, 22 సం, తండ్రి: వెంకటేశ్వర్లు, బిలకలగుడూరు గ్రామము, గడివేముల మండలము
4) కాటేపోగు సంతోష్, 20 సం, తండ్రి: సామన్న, పెసరవాయి (వి), గడివేముల (మండలం) చెందినవారని అన్నారు. ముద్దాయిల వద్ద నుండి
1) కత్తి, 2) 02 డివిఆర్ లు, 3) లాప్ టాప్ 4) దస్తావేజులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

కేసు పూర్వాపరాలు:

19.11.2025 వ తేదీ సాయంత్రము 04 గం లకు ఫిర్యాది నంద్యాల్ 3 టౌన్ పోలీస్ స్టేషన్ కు వొచ్చి తన తండ్రి మేదరి పుల్లయ్య, 65 సం నంద్యాల్ టౌన్ లోని వి సి కాలనీలో ఒంటరిగా నివాసం ఉంటున్నాడు అని 15.11.2025 వ తేదీనుండి తన తండ్రి కి ఫోన్ చేస్తున్న అయిన ఫోన్ నెంబర్ లు పని చేయడం లేదు అని, అదే దినము తానే స్వయంగా నంద్యాల కు చేరుకొని తండ్రి గురించి విచారించగా తన తండ్రి జాడ తెలియలేదు అని తన తండ్రి ఇంటి లోని మరియు చింతకుంట గ్రామము, గోస్పాడు మండలము లో ఉన్న 02 ఏకరముల పొలంలో పెట్టిన సి సీ కెమెరాలు కు చెందిన డివిఆర్ లు మరియు తన తండ్రి మోటార్ సైకిల్ కూడా కనపడలేదు అని చేసిన ఫిర్యాదు పైన %జతీ.చీశీ.163/2025 ఖ/ంవషె మీఖఅ ఎఱంంఱఅస్త్ర% కేసును నమోదు చేయడం అయినది.

కేసులో విచారణ లో భాగంగా, 29.11.2025 వ తేదీ ఉదయం కనబడకుండా పోయిన మేదరి పుల్లయ్య యొక్క మృత దేహం తెల్లపురి నుండి బనగానపల్లి కు పోయే రహదారికి ఎడమ పక్కన ప్రవహిస్తున్న కుందూ నది లో తెలి, తలకు బలమైన గాయం కలిగిఉండి పుర్రె పై భాగం లో క్రాక్ ఉన్నది. సదరు శవమును మృతుని కుమారుడు తన తండ్రిగా గుర్తించడం అయినది. ఫిరాది కుమారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు హత్య కేసుగా మార్చడం అయినది.

**ఇప్పటి వరకు జరిగిన విచారణలో వెల్లడి అయిన విషయములు.**

మొదటి ముద్దాయి అయిన ధనుంజయ కు సుమారు 1½ సం క్రితము, మృతునితో పరిచయం అయి, అతనికి దేవ నగర్ లో ఉన్న ఇల్లును వేరే వారితో అమ్మించినాడు. మృతుడు తన భార్య తో విడాకులు తీసుకొని ఒంటరిగా నంద్యాల్ లో ఉంటున్నాడు. ఆ తర్వాత మృతుని ఆస్తులు గురించి మరియు ఒంటరితనమును ను గమనించిన ధనుంజయ, మృతుడిని చంపుతే అతని ఆస్తులు స్వాధీనం చేసుకోవొచ్చు అని పన్నాగం పన్ని, ఆ విషయంలో ముద్దాయిలు 2 నుండి 4 వారికి డబ్బుల ఆశ చూపి తనతో కలుపుకొని, ఒక బోలెరో వాహనమును 13.11.2025 వ తేదీన అద్దెకు తీసుకొని 14.11.2025 వ తేదీ రాత్రి సుమారు 8 గం ల సమయంలో మృతుడిని ఆటో నగర్ కు పిలుచుకొని గడివేముల మండలము భోగేశ్వరమ్ గుడికు పోవు దారిలో వాహనమును ను ఆపి, మృతుడిని 25 లక్షలు డిమాండ్ చేయగా, మృతుడు లేవు అని చెప్పినందున, ముద్దాయి 1 ధనుంజయ మృతుడి మెడలో తాడు వేసి లాగి పట్టుకొనగా, రెండవ ముద్దాయి మృతుడి ఎదపైన బలంగా గుద్దినాడు, ధనుంజయ తాన చేతిలో కత్తిని పట్టుకొని, దానిని తిప్పి తల పైనా నుదుటి పై భాగములో బలంగా గుద్దగా తలకు బలమైన రక్త గాయము అయి, వారి దెబ్బలకు మృతుడు చనిపోయాడు.

ఆ తర్వాత వారు శవమును మద్దూరు గ్రామము దగ్గరలో ఉన్న కుందూ నది లో వేసి, అతనికి చెందిన, సెల్ ఫోన్, హెల్మెట్, కత్తి, తాడు నీళ్ళలో వేసి, మృతుని ఇంటికి పోయి అక్కడ డబ్బుల కోసం వెతకగా, దొరకనందున డివి బాక్స్, కొన్ని డాక్యుమెంట్స్, ల్యాప్టాప్ తీసుకొని వెళ్ళి పోయి, ఆ డి.వి.ఆర్ ను పులిమద్ది వొద్ద ఉన్న కుందూ నదిలో వేసినాడు. 14.11.2025 వ తేదీ ధనుంజయ మరియు రాఘవ లు మృతుని పొలం వొద్దకు పోయి అక్కడ ఉన్న డివిఆర్ ను తీసుకొని అయ్యలూరి మెట్ట నుండి చాబోలు గ్రామానికి మద్యలో ఉన్న కుంటలో వేసినారు.

ఈ కేసును బట్టి ప్రజలకు తెలియచేయడం ఏమనగా కొత్త వ్యక్తులతో జాగ్రత్తగా మెలగాలని, వ్యక్తిగత విషయాలు చెప్పవొద్దు అని, ఏదైనా అనుమానం వొస్తే పోలీస్ లకు సంప్రదించమని చెప్పడం అయినది.

# ఓర్వలేని తనంతో ఒరిగేదేమి లేదు

**ప్రజా శ్రేయస్సుకై సమిష్టిగా పాటుపడతాం**

**వైకుంఠం శివప్రసాద్ టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి.**

**హెూళగుంద మండల నాయకుల సమిష్టి సమావేశం**





హెూళగుంద పల్లె వెలుగు డిసెంబర్ 01
హెూళగుంద మండలం కేంద్రంలోని వేదావతి నది ద్వారా లభిస్తున్న ఇసుకపై లేనిపోని వదంతులను వ్యాపింపజేస్తూ ప్రజాభివృద్ధి రాష్ట్ర పరిరక్షణ కొరకై శరవేగంగా దూసుకు పోతున్నటువంటి కూటమి ప్రభుత్వపు ప్రతిష్టను భంగపరిచే కుట్రలను ఏమాత్రం సహించబోమని హెూళగుంద మండల కన్వీనర్ తిప్పయ్య, సింగల్ విండో చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, దేవరగట్టు చైర్మన్ వీరనాగప్ప, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి గోవింద గౌడ్, మైనార్టీ నాయకులు అబ్దుల్ సుభాన్, మురళీధర్, జిల్లా బి.సి కార్యదర్శి ఎల్లార్తి దర్గన్న మాజీ మండల కన్వీనర్ దుర్గయ్య, సీనియర్ వాల్మీకి నాయకులు తోక వెంకటేష్, ఎల్లార్తి మల్లికార్జున, సర్పంచులు సుధాకర్, శేషప్ప తదితరులు ఏకతాటిగా ప్రతిఘటించారు.

ఆలూరు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జిగా బాధ్యతలు చేపట్టినటువంటి శ్రీమతి వైకుంఠం జ్యోతి భాధ్యతలు చేపట్టిన అతి స్వల్ప కాలంలోనే అత్యంత ప్రజాదారణ పొందడమే కాకుండా నియోజకవర్గం వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు కార్యకర్తలను ఏకతాటిపై తెచ్చేందుకు చేస్తున్న కృషి మరియు కష్టం అమోఘమైనదని కొనియాడారు.

ఇంచార్జిగా బాధ్యతలను చేపట్టిన కేవలం 2 నెలల్లోనే ప్రజలతో మరింత మమేకమై ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకోవడానికి ఆలూరు నియోజకవర్గ ఇంచార్జి శ్రీమతి వైకుంఠం జ్యోతి చెప్పడుతున్న “ఇంటింటికి మీ వైకుంఠం జ్యోతి” కార్యక్రమం ప్రజల వద్దకే పరిపాలన దిశగా నవ విప్లవానికి నాంది పలుకుతుందన్నారు.హెూళగుంద మండల వ్యాప్తంగా గత దుర్మార్గ వైసీపీ పాలనలో ఎక్కడి సమస్యలు అక్కడే తిష్ట వేయడం జరిగిందని సదరు సమస్యల సత్వర పరిష్కారానికి ఇంచార్జివర్యులు శ్రీమతి వైకుంఠం జ్యోతి గ%ఎ%మరియు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీ వైకుంఠం శివప్రసాద్ జోడి నాయకత్వం చేపడుతున్న యుద్ధప్రతిపాదిక పరిష్కరణ చర్యలు ఆలూరు ప్రతిపక్ష నాయకుల్లో గుబులు పుట్టిస్తుందన్నారు. హెూళగుంద మండల కేంద్రంలో గత కొన్ని దశాబ్దాలుగా పట్టిపీడిస్తున్న ప్రధాన రోడ్ల సమస్యలకు విరుగుడుగా ‘డాణాపురం-హెూళగుంద’ బి.టి రోడ్డు మరియు స్థానిక వాల్మీకి సర్కిల్ నుండి అయోధ్య నగర్ వరకు సి.సి రోడ్లతో పాటు మండలంలోని కొన్ని గ్రామాలలో అంతర్గత రోడ్లను కూడా మంజూరు చేయించిన ఘనత వైకుంఠం దంపతులకే చెందుతుందన్నారు.హెూళగుంద హెడ్ క్వాటర్ లో ఇదివరకే వాల్మీకి సర్కిల్ నుండి అయోధ్య నగర్ వరకు సి.సి రోడ్డు నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయని అతి త్వరలో డాణాపురం- హెూళగుంద బి.టి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. ఏది ఏమైనప్పటికి హెూళగుంద మండల కూటమి నాయకులు కార్యకర్తలు సమిష్టిగా ఐకమత్యంతోనున్నమాని అతి స్వల్పం కాలంలోనే అందరికి చేరువైన ఆలూరు ఇంచార్జి శ్రీమతి వైకుంఠం జ్యోతి నాయకత్వం ప్రశంశించదగ్గదని మరియు సంవృద్ధ వంత నాయకత్వాన్ని ఏకం చేసెందుకు పార్టీకొరకు కష్టపడిన అందరికి తగిన ప్రాధాన్యతనిస్తూ అందరిని సంప్రదించి కలుపుకుపోతామని వెల్లడించారు.ఆలూరు నియోజకవర్గంలో కూటమి కోటను బద్దలుకొట్టాలని ప్రజాభివృద్ధిని ఓర్వలేని ప్రతిపక్షపు కుట్రలను సమిష్టిగా ఎదుర్కుంటామని కూటమి నాయకుల ఐక్యతను రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటి నిరూపిస్తామన్నారు. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిదానంద, మాజీ కన్వీనర్ ప్రసాద్, హెూళగుంద మండల కూటమి నాయకులు వైకుంఠం యువసేన గిరి, ఐ-టిడిపి తాలూకా కార్యనిర్వాహక కార్యదర్శి ఖాదర్ బాషా, మాజీ కన్వీనర్ వీరనగౌడ, ,యువనాయకులు ఆలూరు వలిబాష,తిక్కస్వామి, టీఎన్ఎస్ఎఫ్ మండల కార్యదర్శి ఐకల్ మల్లికార్జున, సీనియర్ నాయకులు మిక్కిలినేని శ్రీనివాస్. వేణుగోపాల్, మైనార్టీ నాయకుడు ఆదమ్, కూడ్లుర్ సుభాన్,బూత్ ఇంచార్జి అమాన్, తాహెర్, మార్కెట్ యార్డు డైరెక్టర్ గెజ్జహల్లి నబిరసూల్, నాయకులు కరూర్ హుస్సేన్ పీరా,మేదేహాల్ హుస్సేన్ పీరా, సులేమాన్, , ఇంద్రసేనా రెడ్డి, హెబ్బటం మల్లికార్జున, గోపాల్, ఉపసర్పంచ్ సవారప్పలతో పాటు హెూళగుంద మండలంలోని అన్ని గ్రామాల టిడిపి,జనసేన, బిజెపి కూటమి నాయకులు మరియు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## వ్యవస్థలను నిర్వీర్యం చేసిన జగన్ ప్రభుత్వం


**. రాష్ట్రాన్ని అభివృద్ధి పథం వైపు నడిపిస్తున్న చంద్రబాబు**

**. పింఛన్ల కోసం రూ.34 వేల కోట్లు ఖర్చు చేస్తున్న కూటమి ప్రభుత్వం**

**. టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఏవిఆర్ ప్రసాద్**

నంద్యాల . డిసెంబర్ 01 . (పల్లె వెలుగు ):
రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలను జగన్ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని, అన్ని వర్గాల ప్రజలను అధోగతి కి గురిచేసిన వైసిపికి, ఆ పార్టీ నాయకులకు కూటమి ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు లేదని టిడిపి రాష్ట్ర కార్యదర్శి, ప్రొద్దుటూరు అసెంబ్లీ నియోజకవర్గ పరిశీలకుడు ఏవిఆర్ ప్రసాద్ ధ్వజమెత్తారు.నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని 15 వ వార్డులో వార్డు టిడిపి ఇన్చార్జి ఎబ్ నైజర్ ఆధ్వర్యంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఏవిఆర్ ప్రసాద్ హాజరయ్యారు.ప్రతి నెల 1 వ తేదీన కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో వార్డులో ఇంటింటికి తిరిగి లబ్దిదారులకు పింఛన్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏవిఆర్ ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రాన్ని ప్రగతి పథం వైపు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వం నడిపిస్తున్నదని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని సంక్షేమ ప్రభుత్వం పేదలకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు ఇచ్చేందుకే రూ.34 వేల కోట్లకు పైగా ఖర్చు చేస్తున్నదని అన్నారు.గత వైసీపీ ప్రభుత్వం స్పౌజ్ పింఛన్లను ఒక్కటి కూడా మంజూరు చేయలేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 1.08 లక్షల స్పౌజ్ పింఛన్లను మంజూరు చేసి ప్రజా సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తున్నదని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా 65 లక్షల మందికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు ఇస్తున్న రికార్డు ఘనత కూటమి ప్రభుత్వానిదేనని అన్నారు. కూటమి ప్రభుత్వం సారథ్యంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక వైసిపి నాయకులు అడ్డగోలు విమర్శలు చేస్తుండడం తగదని ఏవిఆర్ ప్రసాద్ హితవు పలికారు. ఈ కార్యక్రమంలో వార్డు టిడిపి నాయకులు నాగేశ్వరరావు, కరీం, శ్రీను,పూల మాబు, పెద్దోడు, తిరుపతన్న, గోపాలకృష్ణ, లక్ష్మీనారాయణ, వలి, సచివాలయ సిబ్బంది, అడ్మిన్ శ్వేత, ప్రదీప్,హారిక తదితరులు పాల్గొన్నారు.





# ప్రైవేటు ల్యాబ్‌లకు రాస్తే కఠిన చర్యలు

**- వైద్యులు, నర్సింగ్ సిబ్బందికి సూపరింటెండెంట్ డా. కె. వెంకటేశ్వర్లు హెచ్చరిక**

**- జనవరి మొదటి వారంలో సూపర్ స్పెషాలిటీ ఆపరేషన్ థియేటర్లు ప్రారంభం**

**- ఆసుపత్రిలో పలు విభాగాల తనిఖీ**






పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల (జీజీహెచ్)కు వచ్చే రోగులను బయటి ల్యాబ్‌లకు పరీక్షల కోసం రెఫర్ చేస్తే సంబంధిత వైద్యులు, నర్సింగ్ సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆసుపత్రి అడిషనల్ డీఎంఈ మరియు సూపరింటెండెంట్ డా. కె. వెంకటేశ్వర్లు హెచ్చరించారు. ఆదివారం ఆయన ఆసుపత్రిలోని జనరల్ మెడిసిన్, గైనిక్, పీడియాట్రిక్, ఆర్థోపెడిక్, జనరల్ సర్జరీ తదితర విభాగాలను సందర్శించి రౌండ్స్ నిర్వహించారు.

జనవరిలో కొత్త ఓటీలు అందుబాటులోకి:

ప్రస్తుతం మరమ్మతుల్లో ఉన్న న్యూరో సర్జరీ, యూరాలజీ, నెఫ్రాలజీ విభాగాల ఆపరేషన్ థియేటర్ల (ఓటీ) పనులు వేగంగా జరుగుతున్నాయని సూపరింటెండెంట్ తెలిపారు. పనులు పూర్తి చేసి జనవరి మొదటి వారంలోనే వీటిని ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

రోగుల వద్దకే ల్యాబ్ సేవలు:

ఎం.సి.హెచ్ (%వీజఽ%), పీడియాట్రిక్ విభాగాల్లోని రోగులకు రక్త పరీక్షల కోసం ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టారు. ఇకపై ఆయా విభాగాల్లోనే రక్త నమూనాలను సేకరించి, అక్కడే రిపోర్టులు అందజేసేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు.

కీలక ఆదేశాలు ఇవే:

లి ఈ-హాస్పిటల్ అమలు: ప్రతి విభాగంలోనూ 'నెక్స్ట్ జెన్ ఈ-హాస్పిటల్' ఎంట్రీలు, ఓపీ రికార్డులు, %ఖఽ×ణ% నెంబర్ల అమలు పక్కాగా జరగాలి. దీని పర్యవేక్షణకు ప్రతి విభాగానికి ఒక అసిస్టెంట్ ప్రొఫెసర్‌ను నోడల్ ఆఫీసర్‌గా నియమించాలి.

లి సమయపాలన: వైద్యులు కచ్చితంగా సమయపాలన పాటించాలి. విధులకు డుమ్మా కొడితే చర్యలు తప్పవు.

లి నర్సింగ్ రోస్టర్: నర్సింగ్ సిబ్బందికి ప్రతినెల రొటేషన్ పద్ధతిలో డ్యూటీ రోస్టర్ అమలు చేయాలి.

లి భద్రత %ఽ% పారిశుధ్యం: ఆసుపత్రిలో సెక్యూరిటీ సిబ్బంది సంఖ్యను (మ్యాన్ పవర్) పెంచుకోవాలని, అలాగే అన్ని విభాగాల్లో పారిశుధ్యం సక్రమంగా ఉండేలా చూడాలని సంబంధిత ఏజెన్సీలను ఆదేశించారు.

ఈ తనిఖీల్లో డిప్యూటీ సూపరింటెండెంట్ డా. లక్ష్మీబాయి, ఆర్ఎంవో డా. వెంకటరమణ, అసోసియేట్ ప్రొఫెసర్ డా. శివబాల, ఏఆర్ఎంవోలు డా. క్లింటన్, డా. సునీల్ ప్రశాంత్, ఏపీఎంఎస్ఐడీసీ ఈఈ చిరంజీవులు, డీఈ శిల్ప తదితరులు పాల్గొన్నారు.

# పడకేసిన ప్రభుత్వ ఆసుపత్రి వైద్యం , ప్రైవేట్ హాస్పిటల్ జోరు సిపిఐ ఆగ్రహం

**ప్రభుత్వ హాస్పిటల్లో జరుగుతున్న సమస్యలపై డిసిహెచ్ జిల్లా అధికారులు విచారణ చేయాలి సిపిఐ డిమాండ్**





బద్వేల్ నవంబర్ 1 (పల్లె వెలుగు)

బద్వేల్ పట్టణంలో సీమాంక్ ప్రభుత్వ హాస్పిటల్లో వైద్యులు, మందుల కొరత తీర్చి మెరుగైన వైద్యం ప్రజలకు అందించాలని సిపిఐ ఏరియా కార్యదర్శి పిడుగు మస్తాన్, పట్టణ కార్యదర్శి బాలు, వారి బృందంతో పరిశీలన చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ బద్వేల్ టౌన్ లో ప్రభుత్వ హాస్పటల్ లో 6 మంది వైద్యులు కొరత ఉన్నది, ప్రధానమైన డాక్టర్లు గైనకాలజిస్ట్, చిన్నపిల్లల డాక్టర్, జనరల్ మెడిసిన్ డాక్టర్ సంబంధించిన విభాగాల్లో కొరత ఉండటం వల్ల ప్రభుత్వ హాస్పిటల్లో డెలివరీ కేసులు చూడాలన్న, గర్భిణీ స్త్రీలకు వైద్యం అందించాలన్న ప్రస్తుతం ఉన్న వైద్యులు ఇబ్బందులు పడుతున్నాం. ప్రసూతి డాక్టర్ డెలివరీ సెలవుల్లో ఉన్నందువలన మరో డాక్టర్ నియమించడం జరిగింది కానీ ఇంకా వైద్యం అందించేందుకు హాస్పటల్కు రాలేదని ప్రభుత్వ వైద్యులు తెలియజేయడం జరిగింది. మరోపక్క ప్రభుత్వ హాస్పిటల్లో అన్ని రకాల వైద్య సేవలు ఉన్నప్పటికీ అవి చూసే డాక్టర్లు స్పందించలేకపోవడం వలన ప్రైవేట్ హాస్పిటల్ లో ప్రతి చిన్న దానికి టెస్టుల రూపంలో వేల రూపాయలు వసూలు చేసి పేద ప్రజల ను ముక్కు పిండి వసూలు వసూలు చేస్తున్నారు అన్నదాంట్లో ఎలాంటి సందేహం లేదు కనుక ప్రభుత్వ హాస్పిటల్లో అన్ని రకాల సంబంధించిన జబ్బులకు వైద్యులు అందుబాటులో ఉన్నారు ప్రభుత్వ హాస్పటల్ కు వైద్యం చేయించుకోండి రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కోసమే వైద్యులను నియమించింది అన్న భరోసా పేషెంట్లకు ఇవ్వలేకపోవడం చాలా బాధాకరమని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ గా అధికారులను మొద్దు నిద్ర వీడి ప్రభుత్వ హాస్పిటల్లో గత ఐదు సంవత్సరాల నుండి హాస్పటల్లో వచ్చిన నిధులను మాయమైపోయడం వెనక అంతర్యమేమిటి వాటిని ప్రజలకు తెలియజేయాలని అన్నారు. కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకోవాలంటే ప్రైవేట్ హాస్పిటల్ లో 20 నుంచి 30 వేల రూపాయలు ఖర్చు వస్తుంది కానీ ఈ నియోజకవర్గంలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్ ప్రతి గవర్నమెంటు హాస్పిటల్ లో చేయాలని,, డిలవరి కేసులు బద్వేల్ ,పోరుమామిళ్ల 50 పడకల ఆసుపత్రి అనేకమంది వైద్యులు నర్సులు ఉండి కూడా వైద్యం అందించలేకపోవడం చాలా బాధాకరమన్నారు అలాగే జిల్లా డి సి హెచ్ అధికారులు చొరవ తీసుకొని డాక్టర్ల కొరత తీర్చి, పేద ప్రజలకు వైద్యం అందించే విధంగా చర్యలు చేపట్టి నిధుల గోల్ మాల్ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని విచారణ జరపాలని వారి డిమాండ్ చేశారు లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అధికారులను హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శి ఇమ్మానియేలు, కార్యవర్గ సభ్యులు పడిగే వెంకటరమణ,విజయమ్మ, నాగేష్, జిఎల్ నరసింహ, నవనీతమ్మ, శంకర్, సుబ్బారెడ్డి, అధిక సంఖ్యలో పట్టణ నాయకులు పాల్గొన్నారు

# అగ్ని గుండంలా రగిలిపోయిన పెద్ద తుంబలం గ్రామం ప్రజలు

**పెద్ద తుంబలం మండలమే మా హక్కు అని గర్జించిన గ్రామ ప్రజలు.**
**ఆదోని పురవీధుల్లో మారు మోగిన ప్రజల నినాదాలు.**
**ఆదోని సబ్ కలెక్టర్కు, జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చిన పెద్ద తుంబలం గ్రామ ప్రజలు.**

ఆదోని పల్లె వెలుగు డిసెంబర్ 1






పెద్దతుంబళం గ్రామాన్ని మండలంగా అప్‌గ్రేడ్ చేయాలనే దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న ప్రజల న్యాయమైన హక్కు కోసం, పెద్దతుంబాళం మొత్తంగా అగ్నికుండంలా రగిలిపోయింది. గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు కూడా అపారమైన ఆగ్రహంతో, అపూర్వ ఐక్యతతో రోడ్లపైకి వచ్చి మహా నిరసన చేపట్టారు.ఈ నిరసనలో గ్రామ యువత వేల సంఖ్యలో పాల్గొని, మాకు న్యాయం చేయాలి పెద్దతుంబళం మండలమే మా హక్కు అనే గర్జనలతో ప్రాంతం మొత్తం మార్మోగిపోయింది. రైతులు, గ్రామస్తులు, మహిళలు, వృద్ధులు, అన్ని పార్టీ నాయకులు అందరూ ఒకే ధ్వనితో నిలబడి నిరసనకు మరింత బలం చేకూర్చారు.పెద్దతుంబలం గ్రామానికి మండల హోదా ఇవ్వాలనే మండుతున్న డిమాండ్‌ను అధికారులకు తెలియజేయడానికి, ప్రతినిధి బృందం కర్నూలు కలెక్టర్ ను కలిసి స్పష్టమైన, కఠినమైన వినతి పత్రం సమర్పించడమయినది. ఈ విషయంపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని ప్రజలు డిమాండ్ చేశారు.

ఈ పోరాటం కేవలం అభివృద్ధి కోసం కాదు ఇది ప్రజల ఆత్మగౌరవం కోసం.ఇది సంవత్సరాల అన్యాయానికి ముగింపు పెట్టే ఉద్యమం.ఇప్పుడు పెద్దతుంబాళం ప్రజలు ఒకటే మాట అంటున్నారు. మాకు కావాల్సింది మాటలు కాదు నిర్ణయం వెంటనే పెద్దతుంబాళానికి మండల హోదా ప్రకటించాలి.

## పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జె సురేష్

గూడూరు పల్లెవెలుగు డిసెంబర్ 1



గూడూరు మండలం కె.నాగలాపురం గ్రామంలో గూడూరు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు జె.సురేష్ పాల్గొని పింఛన్ల పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జె.సురేష్ మాట్లాడుతూ వృద్ధులు/ వితంతువులకు 4000 రూపాయలు, దివ్యా%శీ%గులకు/ కుష్టి వ్యాధిగ్రస్తులకు 6000 రూపాయలు, కిడ్నీ/ కాలేయము/ తల సేమియా బాధితులకు 10000 రూపాయలు, పూర్తి వైకల్యం ఉన్నవారికి 15000 రూపాయలను ప్రతి నెల ఒకటో తేదీన ప్రతి ఇంటికి వెళ్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేయడం జరుగుతుంది. అర్హత కలిగి పెన్షన్లు లబ్ధి పొందుతున్న వారు రాష్ట్రంలో దాదాపుగా 65 లక్షల మంది ఉన్నారు వీటి కొరకు ప్రభుత్వం ప్రతినెల 2800 కోట్ల రూపాయలను ఖర్చు చేయడం జరుగుతుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు ఏ. గోపాల్ రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడు తిరుపాలు, నాగులు, సుంకన్న, క్లస్టర్ ఇంచార్జి యుగంధర్,మాదన్న, సురేంద్ర, సురేష్, సచివాలయ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## బావాజీ పేటలో స్టోర్ మార్చాలని సబ్ కలెక్టర్ కు వినతి.

**తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు తిమ్మప్ప.**

ఆదోని పల్లె వెలుగు డిసెంబర్ 1



ఆదోని పట్టణంలో బావాజీపేటలో రేషన్ దుకాణం ఏర్పాటు చేయాలని తెదేపా పట్టణ అధ్యక్షులు, వాల్మీకి తిమ్మప్ప సోమవారం జరిగిన పి జి ఆర్ ఎస్ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ అజయ్ కుమార్ కు వినతి పత్రం అందించారు. ప్రశాంతి నగర్ లో ఉన్న రేషన్ దుకాణం వద్దకు వెళ్లాలంటే తమ వార్డు ప్రజలకు తీవ్ర ఇబ్బందికరంగా ఉందని, రేషన్ తెచ్చుకోవాలంటే వృద్ధులు వికలాంగులకు ఆటోలో వెళ్లాలంటే ఆర్థిక భారం పడుతుందని ఈ విషయాన్ని అధికార యంత్రాంగం దృష్టిలో ఉంచుకొని బాబాజీ పేటలో ఏర్పాటు చేయాలని ఆయన విన్నవించారు. అలాగే తమ వార్డులో నెలకొన్న కనీస సౌకర్యాల కల్పనపై దృష్టి కేంద్రీకరించి పరిష్కరించాలని అందులో కోరారు.

## ఈరోజు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమం పంపిణీలో భాగంగా పెన్షన్ పంపిణీ

పోరుమామిళ్ల డిసెంబర్ 1 ( పల్లె వెలుగు)



రంగసముద్రం పంచాయతీలోని నర్సింగ్ పల్లె నర్సింగ్ పల్లి హరిజనవాడ కమ్మవారిపల్లె పలు ప్రాంతాల్లో పాల్గొని పెన్షన్ పంపిణీ చేయడం జరిగింది. అదేవిధంగా నూతన పెన్షన్స్ మంజూరైన వాళ్లకి కూడా పెన్షన్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రంగసముద్రం ఎంపీటీసీ కలవకురి రమణ గారు మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ చెరుకూరి చెన్న రాయుడు గారు పోరుమామిళ్ల సొసైటీ బ్యాంకు చైర్మన్ కల్లూరి కృష్ణారెడ్డి గారు కల్వకురి పాపయ్య గారు చెరుకూరి కేశవ పాల్గొనడం జరిగినది.

# నేడు రేపు రాక పోకలు బంద్.

పల్లె వెలుగు నంద్యాల రూరల్.



నంద్యాల పట్టణంలోని స్థానిక నందమూరి నగర్ మరియు వై.యస్.ఆర్ నగర్ గ్రామ (వార్డు)ప్రజలుకు ముఖ్య గమనిక నేడు రేపు అనగా సోమవారం మంగళవారం రాక పోకలు బంద్ కారణం ఏమి అనగా స్థానిక కుందు నది బ్రిడ్జి శిథిలా వ్యవస్థకు చేరడం వలన స్థానిక న్యాయ,మైనార్టీ శాఖ మంత్రి ఎన్ఎండి.ఫరూక్ , వారి కుమారులు ఫిరోజ్ , ఫయాజ్ చొరవతో బ్రిడ్జ్ మరమ్మత్తుల పనులు చేయడం వల్ల అక్కడ రోడ్డు వేయడం వలన నందమూరి నగర్ మరియు వై.యస్.ఆర్ నగర్ కు రాకపోకలు బంద్ చేయడం జరిగింది. దయచేసి 37,38 రెండు వార్డుల ప్రజలు ఇది గమనించి రెండు రోజులు సహకరించవలసిందిగా అదే విధంగా అత్యవసర అవసరమునకు ఎస్సార్ బీసీ కాలనీ మీదుగా ఆటోనగర్ వైపు వెళ్లవలసిందిగా కోరుకుంటున్నాను.మీ తాటికొండ బుగ్గ రాముడు 38వ వార్డు వై.యస్.ఆర్ నగర్ టిడిపి ఇంచార్జ్ తెలిపారు.

## పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న 38వ వార్డు వై.యస్.ఆర్ నగర్ టీడీపీ ఇంచార్జ్ తాటికొండ బుగ్గరాముడు.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.



నంద్యాల టౌన్ స్థానిక 38వ వార్డు వై.యస్.ఆర్ నగర్ నందు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు స్థానిక మంత్రి ఎన్ఎండి.ఫరూక్, వారి కుమారులు ఎన్ ఎం డి.ఫిరోజ్, ఎన్ ఎం డి.ఫయాజ్ ఆదేశాల మేరకు ఎన్టీఆర్ భారోసా సామాజిక భద్రతా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో 38వ వార్డు టీడీపీ ఇంచార్జ్ తాటికొండ బుగ్గరాముడు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బుగ్గరాముడు మాట్లాడుతూ రాష్ట్రం అంతా కూడ ఎంతో గర్వించదగ్గ విదంగా ఈరోజు పెన్షన్ పంపిణీ చేయడం ఎంతో గర్వంగా ఉంది అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు వడ్డే నాగేంద్ర, మహేష్ బాబు, మల్లయ్య మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కదం తొక్కిన గణేకల్లు గ్రామ ప్రజలు

**గనేకల్లు గ్రామాన్ని పెద్ద హరివాణం మండలంలో విలీనం చేయరాదు.**
**మా గ్రామాన్ని ఆదోని మండలంలోని సాగించాలి.**
**కనేకల్ గ్రామ ప్రజల ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్కు వినతిపత్రం.**

ఆదోని పల్లె వెలుగు డిసెంబర్ 1






ఈరోజు ?గణేకల్లు గ్రామాన్ని పెద్దహరివణం మండలంలో విలీనం చేయాలన్న ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ నేడు గణేకల్లు గ్రామ ప్రజలు ఏకమై కదంతొక్కారు. ఈరోజు ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద గ్రామస్తులందరూ కలిసి భారీ ఎత్తున ధర్నా నిర్వహించారు.?తమ గ్రామాన్ని ఆదోని మండలంలోనే కొనసాగించాలని నినదిస్తూ పెద్దహరివణం మండలంలో కలపవద్దని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజల సంతకాలతో కూడిన పత్రాన్ని మరియు గ్రామ సర్పంచ్ ఆమోదించిన గ్రామ పంచాయతీ తీర్మానం కాపీని, ప్రత్యేక అర్జీని సబ్ కలెక్టర్ అందజేశారు.?అధికారులు స్పందించి తమ గ్రామాన్ని యథాతథంగా ఆదోని మండలంలోనే ఉంచాలని, లేనిపక్షంలో ఆందోళన మరింత ఉధృతం చేస్తామని గ్రామస్తులు ఈ సందర్భంగా హెచ్చరించారు.

# వికలాంగులకు ప్రభుత్వ పెన్షన్ జీవనశక్తి చరణ్ కుమార్

గూడూరు పల్లెవెలుగు డిసెంబర్ 1



ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, నారా లోకేష్ నేతృత్వంలో, కర్నూల్ పార్లమెంట్ తెలుగు యువత కార్యదర్శి చరణ్ కుమార్ ఆధ్వర్యంలో గూడూరు నగర పంచాయతీ 4వ వార్డ్ నందు సామాజిక పెన్షన్ పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కర్నూల్ పార్లమెంట్ తెలుగు యువత కార్యదర్శి చరణ్ కుమార్ సచివాలయం అడ్మిన్ స్వాతి పాల్గొన్నారు.ఈ సందర్భంగా చరణ్ కుమార్ మాట్లాడుతూ,సామాజిక పెన్షన్ పేద కుటుంబాలకు అండగా నిలుస్తున్న అద్భుతమైన సంక్షేమ కార్యక్రమం. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర పెద్ద కొడుకు లా పేదల బాగోగులు చూసుకుంటూ పెన్షన్‌ను ఇంటి వద్దకే చేర్చి సౌకర్యాన్ని అందిస్తున్నారు అని తెలిపారు.అంతేకాకుండా చరణ్ కుమార్ మాట్లాడుతూ,

వికలాంగులకు ప్రభుత్వ పెన్షన్ ఆత్మవిశ్వాసం కలిగించే జీవన శక్తి. వితంతువులకు ఈ పెన్షన్ నూతన జీవనానికి ధైర్యం ఇచ్చే వెలుగు అని చెప్పారు.ఈ కార్యక్రమంలో టీడీపీ కార్యకర్తలు తదితర నాయకులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికే "ఇంటింటికి మీ వైకుంఠం జ్యోతి"





**హొళగుంద పల్లె వెలుగు డిసెంబర్ 01**

గ్రామాలలో ఉన్న సమస్యలను పరిష్కారం చేసేందుకే ఇంటింటికి మీ వైకుంఠం జ్యోతి కార్యక్రమాన్ని ఆలూర్ టిడిపి ఇన్చార్జ్ వైకుంఠం జ్యోతి ఈ కార్యక్రమం చేపట్టినట్టు ఆమె తెలిపారు. మండల పరిధిలోని లింగంపల్లి గ్రామంలో సోమవారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు నేరుగా అందుతున్నాయని తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలో ఆమె ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు. వీరితో పాటు అధికారులు తాసిల్దార్ నిజాముద్దీన్, హౌసింగ్ ఏఈ వర్మ, ఎస్ ఐ దిలీప్ కుమార్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకుడు, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి ఈడిగే గోవింద గౌడ్, సింగల్ విండో చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, దేవరగట్టు చైర్మన్ వీరనాగప్ప, కూటమి నాయకులు హనుమంత రాయుడు, పూజారి రమేష్, తోక వెంకటేష్, యువ నాయకుడు ల్యాబ్ గిరి తదితరులు పాల్గొన్నారు.

## ప్రీమియర్ లీగ్ క్రీడా పోటీలు..

**కోసిగి, డిసెంబర్ – 01(పల్లె వెలుగు):** నారాయణ పాఠశాలలో నిర్వహించిన నారాయణ ప్రీమియర్ లీగ్ క్రీడా పోటీలు అత్యంత ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏజిఎం రమేష్ కుమార్, ఆదోని డివిజనల్ స్పోర్ట్స్ సెలక్షన్ కో ఆర్డినేటర్ గా జి. రామన్న, ఆదోని 3 టౌన్ సిఐ పి. రామలింగయ్య హాజరు అయ్యారు. అతిథులుగా ఈ చాంప్స్ జోనల్ కో ఆర్డినేటర్ ప్రియాంక, ఈ కిట్స్ జెడ్సి జైబా పాల్గొన్నారు. రమేష్ కుమార్ మాట్లాడుతూ ఇలాంటి క్రీడా పోటీలు విదార్థుల్లో ఆత్మ విశ్వాసం, టీమ్ స్పిరిట్, నాయకత్వం పెంచుతాయి అని నారాయణ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడ ప్రతిభ ప్రదర్శించడం అభినంద నీయం" అని తెలిపారు. స్పోర్ట్స్ కోఆర్డినేటర్ జి. రామన్న మాట్లడతూ క్రీడలు విద్యార్థుల శారీరక మానసిక అభివృద్ధికి అత్యంత ముఖ్యమైనవి, నారాయణ పాఠశాలలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం చాలా గొప్ప విషయం అన్నారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఎన్పిఎల్ లో మా విద్యార్థులలో క్రీడానున క్రమశిక్షణ మరియు ఆరోగ్యకరమైన పోటి భావనను పెంపొందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తుంది అన్నారు. ప్రియాంక, జైబా మేడమ్స్ విద్యార్థులలో ఉత్సాహన్ని ప్రశంసిస్తు ఈ తరహ కార్యక్రమాలు పిల్లలలో క్రీడా స్ఫూర్తిని పెంపొందిస్తాయి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వివిద క్రీడల్లో పాల్గొన్నా విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రములో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విద్యార్థులు, వల్ల తల్లిదండ్రులు పాల్గోని కార్యక్రమని విజయ వంతం చేశారు.







## ప్రపంచ ఎయిడ్స్ దినం - విద్యార్థుల కు ప్రజలకు అవగాహణ కార్యక్రమం.



**బేతంచెర్ల (పల్లె వెలుగు) డిసెంబర్ 1 :**

ప్రపంచ ఎయిడ్స్ దినం సందర్భంగా బేతంచెర్ల మండలం ఆర్ ఎస్.రంగాపురం జడ్పి హెచ్ స్కూల్ లో సోమవారం నాడు విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ అబ్దుల్ అలీం మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాది పట్ల ప్రతి ఒక్కరు అవగాహనా కలిగి ఉండాలి, ఎయిడ్ ఎలా వ్యాపిస్తుంది, వ్యాది లక్షణాలు, నివారణ మార్గాలు తెలియ జేయటం జరిగింది, ఈ కార్యక్రమంలో హైస్కూల్ ఉపాధ్యాయ బృందం ఆశా కార్యకర్తలు రామాంజనేయులు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ..





**కోసిగి, డిసెంబర్ – 01 (పల్లె వెలుగు):** పెన్షన్ లబ్ధిదారులతో సంభాషిస్తూ ఈ సందర్భంగా ఇంచార్జ్ లబ్ధిదారులకు స్వయంగా పెన్షన్ల పంపిణీ చేశారు. అనంతరం ప్రజల సమస్యలు విని, విధానాన్ని పరిశీలించి, ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వం అందించే సంక్షేమం వేగంగా చేరేలా సూచనలు చేశారు. వారికి అందుతున్న ప్రయోజనాలు, సమస్యలు, అవసరాలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. ప్రతి లబ్ధిదారికి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమం అడుగు ముందుకే తీసుకెళ్లేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజలతో నేరుగా మమేకమై వారి అభిప్రాయాలు తెలుసుకున్న ఇంచార్జ్ ని స్థానిక ప్రజలు వేడుకగా ఆహ్వానించారు. పెన్షన్ పొందిన లబ్ధిదారుల ముఖాల్లో కనిపించిన సంతోషనికి కారణం నారా చంద్రబాబు నాయుడు ని ఇంచార్జ్ లబ్ధిదారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో మరియు ఎంపీడీవో మండల నాయకులు ముత్తిరెడ్డి, మండల అధ్యక్షులు పల్లెపాడు రామిరెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ నర్సిరెడ్డి, మాజీ జడ్పీటీసీలు తోవి రామకృష్ణ, జక్కన గేని వెంకటేష్, సొసైటీ చైర్మన్ నాడిగినేని అయ్యన్న, మాజీ మండల అధ్యక్షులు జ్ఞానేష్, వక్రని వెంకటేష్, అరివిలి వీరేష్, గౌస్, సాతనూరు కోసిగియ్య, హొళగుందా కోసిగియ్య, కలందర్, క్లస్టర్ ఇంచార్జ్ రంగారెడ్డి మరియు సచివాలయం సిబ్బంది కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పలు కార్యక్రమాలు ప్రారంభం









**పల్లె వెలుగు శ్రీశైలం**

శ్రీశైలం దేవస్థానంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించబడ్డాయి. దేవస్థాన ధర్మకర్తల మండలి అధ్యక్షులు శ్రీపోతుగుంట రమేష్‌నాయుడు, కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు, పలువురు ధర్మకర్తల మండలి సభ్యులు, ధర్మకర్తల మండలి ప్రత్యేక ఆహ్వానితులు, పలువిభాగాల అధికారులు ఈ కార్యక్రమాలలో పాల్గొన్నారు. ముందుగా ఈ ఉదయం గం. 10.00లకు ఆలయప్రాంగణంలోని శ్రీగోకులం ఆధునీకరణ పనులకు భూమిపూజ జరిపించబడింది. తరువాత గంగాధర మండపం వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన విరాళాల స్వీకరణ కేంద్రం ప్రారంభించబడింది. ఈ నూతన విరాళాల కేంద్రంలో మొదటి విరాళంగా శ్రీ ఎస్.ఆర్.ఆర్. వెంకట శివ సాకేత్ వర్మ, గవరవరం, కొయ్యలగూడెం మండలం, ఏలూరు జిల్లా వారు రూ. 1,01,116/-లను అన్నప్రసాద వితరణకు విరాళంగా అందజేశారు. ఆ తరువాత పరిపాలనా కార్యాలయంలో ధర్మకర్తల మండలి అధ్యక్షుల వారి చేంబరుకు ప్రారంభోత్సవం జరిపించబడింది. ఈ కార్యక్రమం తరువాత శ్రీస్వామివారి స్పర్శదర్శనం మరియు అతిశీఘ్ర దర్శన టిక్కెటుదారులకు ఉచిత లడ్డుప్రసాదాలు అందజేత కార్యక్రమాన్ని ప్రారంభించబడింది. చివరగా అమ్మవారి ఆలయ వెనుకభాగంలో నూతనంగా ఏర్పాటు చేసిన కైలాసకంకణాల విక్రయ కేంద్రం ప్రారంభించబడింది. ఈ సందర్భంగా ధర్మకర్తల మండలి అధ్యక్షులు శ్రీ పోతుగుంట రమేష్‌నాయుడు మాట్లాడుతూ ఆలయప్రాంగణంలోని శ్రీగోకులాన్ని దాత సహకారంతో ఆధునీకరించడం జరుగుతుందన్నారు. ఈ ఆధునీకరణ పనులకు శ్రీ నాగదుర్గాప్రసాద్, సాయిస్కిల్స్ కళామందిరం, హైదరాబాద్ వారు ముందుకు వచ్చారన్నారు. ఆలయ వైదికకమిటీ, ఇంజనీరింగ్ మరియు దేవస్థానం సహాయ స్థపతి వారి సూచనలను అనుసరించి శ్రీగోకులాన్ని ఆధునీకరిస్తామన్నారు. ఇంకా వారు మాట్లాడుతూ భక్తులు ఆయా విరాళాలు చెల్లించే వీలుగా నూతన విరాళాల కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. అదేవిధంగా స్పర్శదర్శనం మరియు అతిశీఘ్రదర్శన భక్తులకు ఉచిత లడ్డు ప్రసాదం అందజేయు కార్యక్రమం కూడా ప్రారంభించడం జరిగిందన్నారు. శ్రీస్వామివారి స్పర్శదర్శనం టిక్కెట్టుదారులకు రెండు లడ్డుప్రసాదాలు, అతిశీఘ్రదర్శన టిక్కెట్టుదారులకు ఒక లడ్డు ప్రసాదం ఉచితంగా అందజేస్తున్నామన్నారు. భక్తులందరికీ కూడా కైలాసకంకణాలను కొనుగోలు చేసేందుకు వీలుగా అమ్మవారి ఆలయం వెనుకభాగంలో కైలాక కంకణాల విక్రయ కేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. అనంతరం కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు మాట్లాడుతూ దేవస్థానం అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా దాత సహకారంతో ఆలయంలోని శ్రీగోకులాన్ని ఆధునీకరణ పనులను చేపట్టడం జరుగుతోందన్నారు. ఇంకా వారు మాట్లాడుతూ భక్తులందరు కూడా సులభంగా ఆయా విరాళాల పథకాలకు విరాళాలు సమర్పించేందుకు వీలుగా గంగాధర మండపం వద్ద విరాళాల సేకరణ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ విరాళాలసేకరణ కేంద్రంలో భక్తులు అన్నప్రసాద వితరణ, గోసంరక్షణ, ప్రాణదానట్రస్టు మొదలైన దేవస్థాన విరాళాల పథకాలకు ఆయా మొత్తాలను విరాళాల కేంద్రంలో సమర్పించవచ్చునన్నారు. భక్తులు తమ శక్తికొలది ఎంతమొత్తమైనా విరాళంగా చెల్లించవచ్చునని అన్నారు. ఆయా విరాళాల పథకాలకు రూ. 50,000 ఆ పై మొత్తాన్ని విరాళంగా చెల్లించే దాతలకు నిబంధనల మేరకు ఆయా సదుపాయాలు కల్పించబడుతాయన్నారు. శ్రీస్వామివారి స్పర్శదర్శనం మరియు అతిశీఘ్రదర్శనం టిక్కెట్టుదారులు లడ్డు ప్రసాదాల విక్రయకేంద్రంలోని కౌంటరు నెం. 9 మరియు 10 ద్వారా లడ్డు ప్రసాదాలను ఉచితంగా పొందవచ్చునన్నారు. భక్తులందరూ ఆలయం నుంచి వెలుపలకు వచ్చిన వెంటనే కైలాసకంకణాలను కొనుగోలు చేసేందుకు వీలుగా ఆలయ వెనుకభాగంలో ఈ విక్రయకేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమములో ధర్మకర్తల మండలి సభ్యులు భూమిపూజ కార్యక్రమములో దాత శ్రీ నాగదుర్గాప్రసాద్, సాయిస్కిల్స్ కళామందిరం, హైదరాబాద్ వారు కూడా పాల్గొన్నారు.

## పింఛన్‌ల ఘనత టీడీపీదే.

### మాజీ జడ్పీటీసీ యామ గురప్పలి



**శిరివెళ్ళ :(పల్లె వెలుగు)** పేదలకు పింఛన్ లను ప్రవేశపెట్టిన ఘనత టీడీపీ దేనని శిరివెళ్ళ మాజీ జడ్పీటీసీ యామ గురప్ప అన్నారు. శిరివెళ్ళ మండల కేంద్రంలోని స్థానిక తెలుగు పేటలో శిరివెళ్ళ మండల ఉపాధ్యక్షుడు కొండబోయిన బాల చంద్రుడు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథక కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా మాజీ జడ్పీటీసీ యామ గురప్ప పాల్గొని ఇంటింటికి తిరిగి వృద్ధులకు , వితంతువులకు మరియు వికలాంగులకు పెన్షన్ను పంపిణీ చేశారు. అనంతరం ప్రజలకు కూటమి సూపర్‌సిక్స్ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మీడియా తో మాట్లాడుతూ... టీడీపీ అధికారంలోకి రాగానే వృద్ధులకు రూ. 4వేలు , దివ్యాంగులకు రూ. 6వేల పింఛన్ ఇస్తామని చెప్పి చెప్పిన మాట ను నిలబెట్టుకుందని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరు కూటమి ప్రభుత్వానికి అండగా నిలబవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నేతలు , టీడీపీ కార్యకర్తలు , ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్‌పై అవగాహన అవసరం.




**సిరివెళ్ల (పల్లె వెలుగు)** సిరివెళ్ల స్థానిక ఆరోగ్య సిబ్బందితో డాక్టర్ ముకేశ్ మరియు డాక్టర్ ఆంజనేయులు ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ దినం సందర్భంగా ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ ముకేశ్ మాట్లాడుతూ ఎయిడ్స్ పై ప్రతి ఒక్కరికి అవగాహన మరియు వ్యాధి నిర్మూలన పై విస్తృత ప్రచారం అవసరమని తెలిపారు . ఎయిడ్స్ రోగులపై వివక్ష చూపరాదని , ఎయిడ్స్ రహిత సమాజం కొరకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపు నిచ్చారు. హెచ్ఐవి సోకిన వ్యక్తి యొక్క కొన్ని శరీర ద్రవాలతో, సంపర్కం ద్వారా హెచ్ఐవి వ్యాధి వ్యాపిస్తుందని రక్తము, వీర్యము, యోనిద్రవము ,ఆనల్ ద్రవము, తల్లిపాలు, అరక్షిత సిరంజీలు లాంటి ద్వారా వ్యాపిస్తుందని మరియు హెచ్ఐవి ఉన్న తల్లులు తల్లిపాలు ఇవ్వడం సమయములో వైరస్ సంక్రమింప వచ్చని కానీ సరైన చికిత్సతో ఈ ప్రమాదాన్ని తగ్గించవచ్చు అన్నారు

హెచ్ఐవి సంక్రమణల ప్రమాదాన్ని తగ్గించడానికి కండోమ్ లను ఉపయోగించ డము లైంగిక భాగస్వాముల సంఖ్యను పరిమితం చేయడము సురక్షిత ఇంజక్షన్ తీసు కోవడం చేయాలన్నారు.

హెచ్ఐవికి చికిత్స లేదు కానీ హెచ్ఐవి ఉన్నవారు సరైన చికిత్సతో (ఎఆర్టి) ఆరోగ్యంగా ఎక్కువ కాలం జీవించగలరని తెలిపారు. సరైన చికిత్స ఇతరులకు హెచ్ఐవి వ్యాప్తి చెందే ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది అన్నారు. హెచ్ఐవి అనేది రోగనిరోధక వ్యవస్థను దాడి చేసే తీవ్రమైన ఇన్ఫెక్షన్ అని అయితే సరైన చికిత్సతో హెచ్ఐవి సోకిన వ్యక్తులు తరచుగా ఇన్ఫెక్షన్ లేని వ్యక్తి జీవించేంతకాలం జీవించగలరని తెలిపారు . తదనంతరము సిహెచ్ఓ రామ్మోహన్ రెడ్డి ఆరోగ్య సిబ్బందిచే ఎయిడ్స్ మరియు ఇతర మహమ్మారులను అంతం చేయడానికి తమ వంతు కృషి చేస్తానని అందరి సమక్షంలో ఆత్మ సాక్షిగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో గంగుల తిమ్మారెడ్డి మెమోరియల్ కాలేజీ బయో కెమిస్ట్రీ లెక్చరర్ విక్టర్ మరియు జి టి ఆర్ కాలేజీ విద్యార్థులు పి హెచ్ ఎన్ సరస్వతి సూపర్వైజర్ రవి కిషోర్. ఎయిడ్స్ అండ్ హెచ్ఐవి ప్రాజెక్ట్ మేనేజర్ ఎన్ఎస్ వర్ధనాచారి మరియు ఏఎన్ఎం కౌన్సిలర్ హెచ్ఐవి ఎయిడ్స్ డిపార్ట్మెంట్ మేరీ ఆరోగ్య సిబ్బంది ఆశా కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా గీతా జయంతి వేడుకలు...



**కోసిగి, డిసెంబర్ – 01 (పల్లెవెలుగు):** మండల కేంద్రంలో సిద్ధప్ప కాలనీలో ఉన్న గీతా మందిరంలో సోమవారం గీతా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి మంగళి గోవింద్, వెంకట రెడ్డి, నరసింహులు, వారు మాట్లాడుతూ పురాణేతిహాసాలు ఎన్ని ఉన్న అవేమి చదవకపోయినా ఒక భగవంత్ గీతా చదివిన చాలు. అంతటి జ్ఞానాన్ని ప్రసాదించే పవిత్ర గ్రంథం ఆవిర్భావించింది ఈరోజే. అందుకే నేడు గీతా జయంతి జరుపుకుంటారు. జీవితంలో గీతా సారాంశం అచరిస్తే పరాజయం ఉండదనడానికి మహాభారతమే నిదర్శనం అన్నారు. ప్రతి ఇంట్లో భగవంత్ గీతా ఉండాలి అన్నారు. ప్రతి పాఠశాలలో విద్యార్థులకు భగవంత్ గీతా మొదటి దశ నుంచి అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టు నాగరాజు, ముంకుదా కిష్టప్ప, చిరుక తాయన్న, హరినాథ్, బాపురం అంజనేయులు, నర్సిరెడ్డి, ముకప్ప, తిమ్మయ్య తదితరులు పాల్గొన్నారు






## ఘనంగా రేపు ధరణి హ్యాపీ బర్త్డే

**ఆదోని అర్బన్ పల్లె వెలుగు డిసెంబర్ 1**

ఆదోని పట్నంలో రాయల్ నగర్ చెందిన ధరణి 11వ జన్మదిన వేడుకలు రేపు అంగరంగ వైభవంగా జరుగుతాయని ధరణితండ్రి. అశోక్ విలేకరులకు తెలిపారు ఆయన మాట్లాడుతూ రేపు జరగబోయే పుట్టినరోజు జన్మదిన వేడుకలకు ప్రతి ఒక్కరు హాజరుకావాలని తమ బిడ్డని ఆశీర్వదించాలని కోరారు

## అభాగ్యులకు ఆసరాగా నిలుస్తున్న ఎన్టీఆర్ భరోసా :- టిడిపి సీనియర్ యువ నేత సూర రామ



**శిరివెళ్ల :(పల్లె వెలుగు)** సమాజంలోని అభాగ్యులకు ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం ఆసరాగా నిలుస్తున్నదని టిడిపి సీనియర్ యువనేత నాగుల చెరువు చైర్మన్ సూరార్ రామా పేర్కొన్నారు. మండల కేంద్రంలోని కాపు రాయల్ పేట సలాదిపేట సాయిబాబా నగర్ తదితర కాలనీలలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారి ఆదేశాల మేరకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సుర రామ మాట్లాడుతూ వృద్ధులు వికలాంగులు, వితంతువులు అనారోగ్యం బారిన పడిన అభాగ్యులు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ సహాయం వల్ల నెలవారి ఆరోగ్య వైద్య ఖర్చులతో పాటు కొన్ని పేద కుటుంబాలు సైతం వృద్ధులపై విసుగు చెందకుండా ఆహారాన్ని అందిస్తున్నారని అన్నారు. అభాగ్యుల సంక్షేమం కోసం ఏకకాలంలోనే పెంచిన పెన్షన్ను పంపిణీ చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కిందని సూర రామ ఈ సందర్భంగా గుర్తు చేశారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu
RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com

# చీటింగ్ కేసులో జేసీబీ నీలయ్య అరెస్ట్...

**- ఫైనాన్సియర్స్ ను మోసం చేసి పొరుగు రాష్ట్రాలకు జేసీబీ లను అమ్మిన నిందితులు...**
**- అక్రమంగా 8జేసీబీ లను అమ్మిన ముగ్గురు నిందితులను చేదించిన పోలీసులు...**
**- జేసీబీ లను రికవరీ చేసిన పెద్దకడుబూరు ఎస్ఐ నిరంజన్ రెడ్డి, వారి సిబ్బంది...**
**- చీటింగ్ కేసులో ముగ్గురిని అరెస్ట్ చేసినట్లు ఎమ్మిగనూరు డిఎస్పి భార్గవి, కోసిగి సీఐ మంజునాథ్ వెల్లడి...**
**పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన జేసీబీ ఓనర్ నిర్మల బాయ్ ...**

( పల్లె వెలుగు న్యూస్ ) పెద్దకడుబూరు మండలం డిసెంబర్ 01 :-

2025 సెప్టెంబర్ నెల 14 వ తేదీన మద్యాహ్నము ఫిర్యాది నిర్మల బాయ్ కి చెందిన (ఏపి 04 బిఎఫ్ 3404) జేసీబీ ని నీలయ్య మరియు భార్గవ రాము కలిసి ఇరువురు కంటిన్యూ ఫైనాన్స్ కింద జేసీబీ ని తీసుకుని, ఆ జేసీబీ కి కంతులు చెల్లించకుండా, అలాగే జేసీబీ ని తిరిగి ఇవ్వకుండా, జేసీబీ గురించి అడిగితే వేరే వాళ్ళకు అమ్ముకున్నామని చెప్తున్నారని, జేసీబీ ని తిరిగి ఇవ్వకుండా మోసం చేసినారని పెద్దకడుబూరు పోలీస్ స్టేషన్ లో ఇచ్చిన రిపోర్ట్ మేరకు సిఆర్. నం. 151/2025 యు/సెక్షన్ 318(4) ఆర్/డబ్ల్యూ 3(5) బిఎన్ఎస్ గా కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించడం జరుగింది.

## - నిందితులను చెదించేందుకు పోలీస్ ప్రత్యేక బృందాలు...

కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపిఎస్ ఆదేశాల మేరకు, ఎమ్మిగనూరు డిఎస్పి భార్గవి మత్రివాడ పర్యవేక్షణలో కోసిగి సర్కిల్ ఇన్స్పెక్టర్ మంజునాథ్ మరియు పెద్దకడుబూరు ఎస్ఐ నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో ఎఎస్ఐ లు ఆనంద్, శివరాములు, హెడ్ కానిస్టేబుల్ లక్ష్మన్న, కానిస్టేబుల్స్ మల్లిఖార్జున, హనుమంతు, భాస్కర్ లు ప్రత్యేక బృందాలుగా ఏర్పడ్డారు... సదరు కేసులో ముద్దాయిలు మరికొంతమంది తో కలిసి సుమారు 8 జేసీబీ లను కూడా ఇలాగే మోసము చేసి అమ్మినట్లు తెలుసుకొని, ఈ కేసును తీవ్రంగా పరిగణించి, దర్యాప్తులో భాగంగా రెండు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, దర్యాప్తు చేయించడము జరిగినదని ఎమ్మిగనూరు డిఎస్పి భార్గవి సోమవారం మీడియా ప్రతినిధులకు తెలిపారు.

## - నింధితుల వివరాలు ...

2025 డిసెంబర్ 1వ తేదీన పోలీసులకు రాబడిన సమాచారము మేరకు ఎస్ఐ నిరంజన్ రెడ్డి వారి సిబ్బందితో కలిసి పెద్దకడుబూరు గ్రామము సమీపంలోని ఎల్ఎల్సి కెనాల్ వద్ద %ూ1, ూ2, ూ%3 గా నిందితులను అదుపులోనికి తీసుకొని విచారించి అరెస్టు చేయడము జరిగిందని తెలిపారు.

1. చింతకుంట నీలయ్య తండ్రి పేరు తిమ్మప్ప, వయస్సు 42 సంవత్సరాలు, లక్ష్మీపేట, పెద్దకడుబూరు గ్రామము మరియు మండలము.
2. చాకలి భార్గవ రాముడు తండ్రి పేరు హిమవంతుడు, వయస్సు 33 సంవత్సరాలు, రాతన గ్రామము, తుగ్గలి మండలము.
3. జింక నాగరాజు తండ్రి పేరు జింక అంజినయ్య, వయస్సు 33 సంవత్సరాలు, లక్ష్మీపేట, పెద్దకడుబూరు గ్రామము మరియు మండలము.



## - విచారణలో తెలిన పూర్తి వివరములు...

ఎ1. చింతకుంట నీలయ్య మొదట ట్రాక్టర్ నడుపుకుంటూ జీవించేవాడు. తరువాత జేసీబీ లు కొనుక్కొని కొంత లాభమునకు అమ్ముతూ ఉండేవాడు. ఈ క్రమంలో కొన్ని జేసీబీ లు తక్కువ రేటుకు పోవడంతో నష్టాలు వచ్చి అప్పులు ఎక్కువయ్యాయి. ఈ జేసీబీ లు కొనే సమయములో ఎ1 కు ఆదోని టౌన్ నందు నివసిస్తున్న చాకలి భార్గవ రాముడు పరిచయం కావడం జరిగింది. ఇతను జేసీబీ డీలర్స్ గ్రూపులో సభ్యుడుగా ఉన్నాడు. భార్గవ రాముడు ఈ గ్రూపు నందు ఎవరైనా జేసీబీ లు అమ్ముతున్నామని పోస్ట్ చేస్తే, దానిని ఎ1 చింతకుంట నీలయ్యకు తెలిపేవాడు. తరువాత నీలయ్య ఆ జేసీబీ ని కంటిన్యూ ఫైనాన్స్ కింద తీసుకుని, కంతులు కట్టే విధంగా మాట్లాడుకొని, ఆ జేసీబీ కి రెండు మూడు కంతులు కట్టేవాడు, తర్వాత ఆ జేసీబీ ని వేరే వారికి తక్కువ ధరకు అమ్ముతూ, వారికి బండి కంతులు అన్ని కట్టి ఫైనాన్స్ క్లియర్ చేసి వారి పేరు మీదుగా చేపిస్తానని మాయమాటలు చెప్పి, బండిని వారికి అప్పగిస్తూ ఉండేవాడు. ఈ క్రమంలో కొన్ని జేసీబీ లను నీలయ్య, భార్గవ రాముడులకు అందచేయడానికి కోటిపల్లి గ్రామానికి చెందిన అమల్తూరు రాజు (అలియాస్) బాపట్ల రాజు ఏజెంట్ గా ఉన్నారని, ఇలా తీసుకొన్నకొన్ని జేసిబి లను బళ్ళారి కి చెందిన షపి సాబ్ హల్గి ఏజెంట్ కు అమ్మి, ఇలా వచ్చిన డబ్బులను అందరు పంచుకునేవారు. మిగిలిన డబ్బులతో వారు తీసుకున్న మిగతా జేసీబీ లకు కొన్ని కంతులు చెల్లించేవారు. అలాగే వీరు డోన్ కు చెందిన లత అనే వ్యక్తి దగ్గర కంటిన్యూ ఫైనాన్స్ కింద తీసుకున్న బండిని, పెద్దకడుబూరు గ్రామానికి చెందిన ఎ3. జింక నాగరాజుతో కలిసి, ఆదోనికి చెందిన గుమట మహబూబ్ బాషతో %జీజదీ% చాసిస్ నెంబర్ మీద, జింక నాగరాజు %జీజదీ% ఛాసిస్ నెంబరు ని ప్రింట్ వేయించి, వీరందరూ కలిసి, లత బండిని మాన్వి తాలూకా, కుర్ది గ్రామానికి చెందిన మహమ్మద్ నేహాల్ గౌస్ కు అమ్మడం జరిగింది. దీని యజమాని లత యొక్క జేసీబీ కు ఉన్న జిపిఎస్ ఆధారంగా, వారి యొక్క వాహనంను గుర్తించడం జరిగింది. నీలయ్య, భార్గవ రాముడు, జింక నాగరాజు లు కలిసి జేసీబీ లను అమ్మడం మరియు తాకట్టు పెట్టడం ద్వారా సుమారు రూ.63 లక్షల 10వేల రూపాయలు లబ్ధిపోందారు. నీలయ్య మరియు భార్గవ రాముడు, జింక నాగరాజుల ద్వారా జేసీబీ లను కొన్న వారి వద్ద నుండి 8 జేసీబీ లు స్వాధీనములోకి తీసుకోవడమైనది. స్వాధీనము చేసుకొన్న 8 జేసీబీ లను సంబంధిత యజమానులకు కోర్ట్ ద్వారా పంపించడం జరుతుందన్నారు. అలాగే వీరు ఇలా ఎవరినైనా మరికొందరిని మోసం చేశారా? అనే కోణాల్లో విచారిస్తున్నట్లు ఎమ్మిగనూరు డీఎస్పి తో పాటు కోసిగి సీఐ బి.ఎ.మంజునాథ్, పెద్దకడుబూరు ఎస్ఐ పి.నిరంజన్ రెడ్డి వెల్లడించారు...
ఇలాంటి అక్రమ చీటింగ్ నిందితులను చేదించి, వారిని అరెస్ట్ చేయడంలో పెద్దకడుబూరు పోలీసులు ఎంతగానో కృషి చేయడం జరిగింది...

# శబరిమల యాత్రకు బయలుదేరిన అయ్యప్ప స్వాములు



సిరివెళ్ల (పల్లె వెలుగు)
సిరివెళ్ల మండలం పరిధిలోని ఇసుకపల్లి గ్రామానికి చెందిన సుమారు 40 మంది అయ్యప్ప స్వాములు సోమవారం శబరిమల యాత్రకు బయలు దేరారు. శబరిమల కొండ కోనల్లో పంబా నది తీరాన కొలువుదీరిన అయ్యప్ప స్వామి దర్శనానికి స్వాములు బయలుదేరగా గ్రామ ప్రజలు అయ్యప్ప స్వామి పాటలు భజనలు సంకీర్తనలతో పూలవర్షం కురిపిస్తూ దైవదర్శనానికి వెళుతున్న అయ్యప్ప స్వాములకు శుభాకాంక్షలు తెలియజేశారు. అయ్యప్ప మాల ధరించి 41 రోజులు భక్తిశ్రద్ధలతో కఠిన నియమ నిష్ఠలతో ఆధ్యాత్మిక ధ్యానంతో మణికంఠుని అనునిత్యం మనసున తలుచుకుంటూ పూజిస్తూ ఆరాధిస్తూ నిత్యం దైవారాధనతో గడిపిన అయ్యప్ప స్వాములు ఆ మణికంఠుని స్వయంగా సందర్శించి వీక్షించి మనసారా పూజించి తరించాలన్న గొప్ప సంకల్పంతో శబరిమల యాత్రకు బయలుదేరారు.
గురుస్వాములు చెప్పిన విధంగా నియమాలను పాటిస్తూ పూజలు చేస్తూ చన్నీటి స్నానం చేసి కటిక నేలపై పరుండి ఒంటి పూట భోజనంతో నియమ నిష్ఠలు కలిగి పూజలు చేసి అయ్యప్ప స్వామి సన్నిధికి బయలుదేరి వెళుతున్నట్లు గురుస్వాములు ..... సిరిగిరి హరిచంద్ర రెడ్డి , స్వాములు తెలిపారు. శబరిమల యాత్రకు వెళుతున్న సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక వైభవం పండుగ వాతావరణం నెలకొన్నది.

# జాతీయ స్థాయి క్రీడల్లో సత్తా చాటిన సల్లేపల్లె లావణ్య రెడ్డి.



శిరివెళ్ల : (పల్లె వెలుగు)
సిరివెళ్లమండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యా నిలయంలో చదువుతున్నటువంటి సల్లేపల్లె లావణ్య రెడ్డి. ఎన్ నజియా షేక్ సోనియా తదితర లు ఉత్తరప్రదేశ్ లోని లక్నో జరిగిన జాతీయ క్రీడా పోటీల్లో సత్తా చాటుకుని ఆణిముత్యాల్లా వెలిగారు. లక్నో లో వారం రోజులపాటు భారతదేశ వ్యాప్తంగా జరిగిన నేషనల్ ఛాంపియన్ పోటీలలో తిరుగులేని ప్రతిభా పాటవాళ్లను కనపరిచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తరపున ప్రథమ స్థానంలో నిలిచారు. శిరివెళ్ల ప్రజాశక్తి విలేకరి సల్లేపల్లె మల్లికార్జున రెడ్డి కూతురు లావణ్య రెడ్డి ఈ పోటీలలో పాల్గొని జాతీయస్థాయిలో క్రీడల్లో రాణించి సత్తా చాటుకోవడం హర్షించదగ్గ విషయమని పలువురు అభినందించారు. సల్లె పల్లి లావణ్య రెడ్డి చదువుతోపాటు క్రీడల్లో సైతం విజయ బావుటా ఎగురవేస్తూ వస్తున్నారని మొదటినుండి మండల స్థాయి జిల్లా స్థాయి స్టేట్ స్థాయి నుండి జాతీయ స్థాయిలో సైతం క్రీడల్లో రాణిస్తున్నారని ప్రతిభ నైపుణ్యానికి మరింత పదును పెడితే జాతీయస్థాయిలో తన సత్తా చాటేందుకు సల్లేపల్లి లావణ్య రెడ్డి ఒక ఆశా కిరణంలో క్రీడాజ్యోతిల మంచి పేరు తెస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు, ఈ కార్యక్రమంలో గైడ్ కెప్టెన్ ఎం సేహనాజ్,బి, డిఇఓ జనార్దన్ రెడ్డి జిల్లా అసోసియేషన్ లీవో ఆందోని పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం శ్రీ శక్తి పథకం, కళ్యాణ లక్ష్మి పథకం పై కసరత్తు

**త్వరలో పథకాలను అమలు చేసేందుకు ప్రభుత్వం సన్నాహాలు.**
**ఎల్ ఎల్ సి డబ్ల్యూ ఏ సెవెన్ ఛైర్మన్ కమ్మ రామస్వామి.**





ఆదోని పల్లె వెలుగు డిసెంబర్ 1
ఈరోజు104బసాపురం గ్రామంలో సచివాలయంలో పొదుపు సంఘాల మహిళలతో మీటింగు ఏర్పాటు చేయడం జరిగింది ఇందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం శ్రీ శక్తి పథకం కళ్యాణ లక్ష్మి పథకం ఇలాంటి పథకాలు ఖరారు చేసేందుకు ప్రభుత్వం సన్నాహాలు మొదలుపెట్టింది,వీటన్నిటినీ అందరూ సద్వినియోగం చేసుకోవాలని గ్రామ పొదుపు సంఘాల మహిళలకు తెలియజేయడం జరిగింది. పొదుపు సంఘాలకు ఇప్పుడు శ్రీనిధి పథకం కింద ప్రతి ఒక్క గ్రూపుకి ఐదు లక్షల రూపాయలు అందజేస్తుంది వాటిని మీరు వృధా చేయకుండా పొదుపు చేసుకోవడానికి ఆవులు కానీ గొర్రెలు మేకలు గేదెలు కానీ పెంచుకోవచ్చు వీటిని ప్రభుత్వమే మీకు అందజేస్తుంది అని ఎల్ ఎల్ సి డబ్ల్యూ ఏ సెవెన్ ఛైర్మన్ కమ్మ రామస్వామి వెలుగు ఆఫీస్ సీసీ రవికుమార్ బుక్ కీపర్ మహేశ్వరి తెలిపారు. ఇందులో పాల్గొన్న ఫీల్డ్అసిస్టెంట్,హాజరి రామకృష్ణ 52బూత్ కన్వీనర్ కాటే లింగప్ప టిడిపి కార్యకర్త య బటం కేశవ విట్టల్ రంగ 52 బూత్ కన్వీనర్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ గురుకుల పాఠశాలల గెస్ట్ ఫ్యాకల్టీ కి జీతాలు విడుదల చేయాలి....

**గత నాలుగు నెలల నుంచి జీతాలు రాక ఉపాధ్యాయులు అవస్థలు...**
**తక్షణమే పార్ట్ టైం ఉపాధ్యాయులకు జీతాలు జమ అయ్యే విధంగా జిల్లా కోఆర్డినేటర్ DCO చర్యలు తీసుకోవాలి....**
**రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ ఆర్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షులు జగన్ డిమాండ్...**



కడప జిల్లా బ్యూరో డిసెంబర్ 1 పల్లె వెలుగు
అంబేద్కర్ గురుకుల పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న పార్ట్ టైం ఉపాధ్యాయులకు గత నాలుగు నెలల నుంచి జీతాలు రాక ఇబ్బందులు పడుతున్నారని రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు జగన్ ఒక ప్రకటనలో తెలిపారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి కడప జిల్లా వ్యాప్తంగా అంబేద్కర్ గురుకుల పాఠశాలలో పార్ట్ టైం ఉపాధ్యాయులుగా జూనియర్ లెక్చరర్ గా చేరి విద్యార్థులకు విద్యనభ్యసిస్తున్నారనీ అయితే నాలుగు నెలల నుంచి జీతాలు రాకపోవడంతో ఉపాధ్యాయులు వారి కుటుంబ అవసరాలు తీర్చుకోవడంలో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వారి కుటుంబ అవసరాల కోసం అప్పులు తెచ్చుకొని జీవనం సాగిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు,ఈ విషయంపై తక్షణమే అంబేద్కర్ గురుకుల పాఠశాలల డిసిఓ గారు చర్యలు తీసుకుని జీతం మీద ఆధారపడి విధులు నిర్వహిస్తున్న పార్ట్ టైం ఉపాధ్యాయులకు తక్షణమే జీతాలు జమ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం...

# మద్యం త్రాగి వాహనం నడిపితే 10వేలు జరిమానా...

**- మద్యం త్రాగి వాహనం డ్రైవ్ చేసిన 5గురిపై కేసు నమోదు...**
**- ఒక్కొక్కరికి 10వేల రూపాయలు జరిమానా...**
**- పెద్దకడుబూరు ఎస్ఐ నిరంజన్ రెడ్డి వెల్లడి...**



( పల్లె వెలుగు న్యూస్ )
పెద్దకడుబూరు మండలం డిసెంబర్ 01 :- మండల పరిధిలో మద్యం తాగి వాహనం నడిపిన ఐదు మంది వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నిరంజన్ రెడ్డి సోమవారం ఏర్పాటు చేసిన పత్రిక ప్రకటనలో తెలిపారు. కేసు నమోదు కాబడిన వ్యక్తులను సోమవారం ఎమ్మిగనూరు జెఎఫ్సిఎం ఎదుట హాజరుపరచగా ఒక్కొక్కరికి 10 వేల రూపాయలు జరిమానా విధించడం జరిగిందని ఆయన తెలిపారు. కావున వాహనాలు నడిపేవారు ఎవ్వరు కూడా మద్యం తాగి వాహనాలను నడపరాదని, ఇందుకు విరుద్ధంగా మద్యం త్రాగి వాహనాలు నడిపితే వారిపై కఠిన చర్యలు తప్పవని పెద్దకడబూరు ఎస్ఐ తెలియజేశారు...

# బాధితులకు అండగా నిలవాలి.. చట్టపరంగా న్యాయం చేయాలి

**- ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో 102 వినతుల స్వీకరణ**
**- అధికారులకు కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశం**



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో
ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించి, బాధితులకు త్వరితగతిన న్యాయం చేయాలని కర్నూలు జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం కర్నూలులోని ఎస్పీ క్యాంపు కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లాలోని నలుమూలల నుంచి వచ్చిన బాధితుల నుంచి ఎస్పీ స్వయంగా వినతులు స్వీకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమానికి మొత్తం 102 ఫిర్యాదులు వచ్చాయి.
ప్రధాన ఫిర్యాదులు ఇవే:
ఉద్యోగాల పేరిట టోకరా: డిజిటల్ అసిస్టెంట్, స్కౌట్స్ అండ్ గైడ్స్‌లో ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మించి తన వద్ద రూ. 2.75 లక్షలు వసూలు చేసి మోసం చేశారని ఆలూరుకు చెందిన అంజలి ఫిర్యాదు చేశారు.
పొలం ఆక్రమణ: తనకు తెలియకుండా, కుటుంబ సభ్యుల సంతకాలు లేకుండానే తన తమ్ముడు 2.80 ఎకరాల పొలాన్ని ఆన్‌లైన్‌లో మార్చుకున్నాడని వెల్దుర్తికి చెందిన చిన్న పుల్లయ్య ఆవేదన వ్యక్తం చేశారు.
పామాయిల్ మొక్కల పేరుతో మోసం: పామాయిల్ మొక్కలు నాటుతామని చెప్పి ఎకరాకు రూ. 200 చొప్పున లక్ష రూపాయలు వసూలు చేసి, మొక్కలు నాటకుండా ఏజెంట్ మోసం చేశాడని గూడూరు మండలానికి చెందిన రైతు గుడిసె గుంటప్ప వాపోయారు.
దివ్యాంగుడికి వల: లోన్ ఇప్పిస్తానని నమ్మించి, తన ఐడీ ప్రూఫ్స్‌తో రూ. 80 వేల విలువైన ఫోన్ తీసుకొని మోసం చేశారని, ఇప్పుడు లోన్ రికవరీ ఏజెంట్లు తన పింఛన్ డబ్బులు పట్టుకుంటున్నారని కర్నూలుకు చెందిన దివ్యాంగుడు రజాక్ బాషా ఎస్పీకి మొరపెట్టుకున్నారు.
స్టాక్ మార్కెట్ మోసం: లాభాల ఆశ చూపి స్టాక్ మార్కెట్ పేరుతో రూ. 50 వేలు తీసుకొని మోసం చేశారని కర్నూలుకు చెందిన నాయుడు ఫిర్యాదు చేశారు.
వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని ఎస్పీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా, సిఐలు శివశంకర్, రామకృష్ణ, రమేష్, విజయలక్ష్మి పాల్గొన్నారు.